

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నిఖార్సయిన వార్తల నిలయం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి


మంగళవారం 10-02-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 268 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888











# కేసీఆర్ పాలనను ప్రశంసించిన 2025-2026 ఆర్థిక సర్వే

## పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ అద్భుత ప్రగతి

- కాళేశ్వరం ప్రాజెక్టు తప్పిదాలను పట్టించుకోని సర్వే
- సాగు విస్తీర్ణం 1.31 కోట్ల ఎకరాలనుంచి 2.2 కోట్ల ఎకరాలకు వృద్ధి
- కాళేశ్వరం ప్రాజెక్టుతో రెట్టింపయిన ధాన్యం దిగుబడులు











- తాగునీటిని అందించే మిషన్ భగీరథకు ప్రశంసలు
- మిషన్ కాకతీయ కింద చెరువుల పునరుద్ధరణ
- నీటిఎద్దడితో కటకట పడిన రాష్ట్రం...అన్నపూర్ణగా వెలిగిన వైనం
- రాష్ట్రంలో తలసరి ఎన్ఎస్‌డీపీ 212% వృది
- జీఎస్‌డీపీ 224.38% వృద్ధి నమోదు
- రైతుబంధు ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రం






హైదరాబాద్, నేటిధాత్రి:

కాళేశ్వరం ప్రాజెక్టును "కూలేశ్వరం" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శల దాడి చేస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం జనవరి 29న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2025-26 ఆర్థిక సర్వే, 2014- 2023 మధ్యకాలంలో కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పదవీకాలంలో తెలంగాణ అద్భుతమైన ప్రగతి సాధించిందంటూ ప్రశంసలు కురిపించడం రేవంత్ ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించే అంశం! విచిత్ర మేమంటే కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్ తన నివేదికను 2025, జులై 31న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి సమర్పించింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథ కం నిర్మాణం, నిర్వహణ విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపుతూ 665 పేజీల సుదీర్ఘ నివేదికను ఈ కమిషన్ రూపొందించింది. కాళేశ్వరం తప్పిదాలకు కర్త, కర్మ,క్రియ కేసీఆరేనని నివేదికలో కమిషన్ కుండబద్దలు కొట్టింది. మేడిగడ్డ బ్యారేజ్‌లో ఒక పిల్లర్ కుంగిన నేపథ్యంలో సమర్పించిన ఈ నివేదిక ఆధారంగా రేవంత్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు విషయం లో కేసీఆర్ వైఫల్యాలను ఎండగట్టడమే కాకుండా, ప్రాజెక్టులో పెద్దఎత్తున అవినీతి జరిగిందని ప్రచారం చేస్తూ వస్తోంది. గత స్థానిక ఎన్నికల్లో, ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో రేవంత్ ప్రభు త్వం కేసీఆర్ పై విమర్శల దాడిలో ప్రధానంగా ఈ కాళేశ్వరం ప్రాజెక్టునే ప్రస్తావిస్తుండటం గ మనార్హం.

విచిత్రమేమంటే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతగా కేసీఆర్‌పై ఆరోపణల దాడులు చేస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం సమర్పించిన ఆర్థిక సర్వే కేసీఆర్ పదేళ్ల పాలనా కాలంలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధించిందని ప్రశంసించడం విశేషం. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్‌భగీరథ పథకం కారణంగా 2014లో రాష్ట్రంలో 1.31కోట్ల ఎకరాలుగా వున్న సాగు విస్తీర్ణం, 2023 నాటికి 2.2కోట్ల ఎకరాలకు పెరిగిందని పేర్కొంది. ఇక ఆర్థికంగా రాష్ట్రం పనితీరు ఈ పదేళ్ల కాలంలో అద్భుతంగా వున్నదని స్పష్టం చేసింది. జీఎస్‌డీపీ 224.38% వృద్ధి నమోదు చేయగా, తలసరి ఎన్ఎస్‌డీపీ 212% వృద్ధి చెందడం నిజంగా రాష్ట్రం సాధించిన అద్భుత విజయానికి చిహ్నమని పేర్కొంది. ఇదే సమయంలో విద్యుత్ వినియోగం, ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం విశేషమని వివరించింది. దేశ జనాభాలో మూడుశాతం జనాభా కలిగిన ఈ రాష్ట్రం జాతీయస్థాయి ఉద్యోగాల్లో 5% వాటాతో, 1.7లక్షల ప్రభుత్వ, 7లక్షల ప్రైవేటు ఉద్యోగాల కల్పన సాధించిందని పేర్కొంది. నీటిసరఫరా, నిధులు, ఉపాధి కల్పన రంగాల్లో ఈ దశాబ్దకాలంలో అ ద్భుతమైన పనితీరు ప్రదర్శించిందని స్పష్టం చేసింది.

ఐటీ, ఫార్మా, తయారీ, ఎంఎస్‌ఎంఈల రంగంలో కూడా రాష్ట్రం గణనీయ పురోగతి సాధించిందని వెల్లడించింది. మిషన్ కాకతీయ కింద రాష్ట్రవ్యాప్తంగా 27,625 చెరువుల పునరుద్ధరణతో పాటు, మహిళాసాధికారత, గ్రామీణ ప్రాంతాల ఆర్థిక పురోగతి విషయంలో మంచి ఫలితాలు రాబట్టిందన్నది. మొత్తంమీద చెప్పాలంటే ఈ కాలం రాష్ట్ర చరిత్రలో ఒక "స్వర్ణయుగం"గా మిగిలిపోతుందని ముఖ్యంగా అభివృద్ధి దిశగా అద్భుతమైన పరిణామ క్రమాన్ని నమోదు చేసిన కాలమిదని ప్రశంసించింది. ఈ సందర్భంగా కాళేశ్వరం ఎత్తిపోతల పథకం, మిషన్ భగీరథ పథకం రాష్ట్ర రూపురేఖలనే మార్చి వేసాయని స్పష్టం చేసింది.

కేసీఆర్ పదవీకాలంలో ఎనిమిదేళ్ల పాటు దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)కి రూ. 6.7లక్షల కోట్లు రాష్ట్రం జతచేసిందంటూ ప్రశంసించింది. 2014కు ముందు ఇది కేవలం రూ. 2.67లక్షల కోట్లు మాత్రమేనని గుర్తుచేసింది. మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేసే ప్రక్రియలో భాగంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టి టీ-ఐపాస్ విధానం సత్వర అనుమతులకు దోహదం చేసి అద్భుతమైన ఫలితాలనిచ్చిందని, ఐటీ రంగంలో ఉద్యోగాలవకాశాలు మూడురెట్లు పెరగడమే ఇందుకు ఉదాహరణ అని స్పష్టం చేసింది. అంతేకాదు అభివృద్ధిలో మహిళలను కలుపుకుపో యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన "డబ్ల్యుఈ-హబ్", మహిళా పారిశ్రామిక వేత్తలను అద్భుతమైన రీతిలో ప్రోత్సహించిందని పేర్కొంది. నిజానికి దేశంలోనే ఈ హబ్‌ను ప్రా రంభించిన రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. ఇదే సమయంలో కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న చర్యలవల్ల ద్రవ్యోల్బణం గణనీయంగా తగ్గిపోయిందని ఆర్థిక సర్వే ప్రశంసించింది. 2014కు ముందు రాష్ట్రంలో ద్రవ్యోల్బణం 8.5% వుండగా బీఆర్ఎస్ అధికారంలో వున్న పదేళ్ల కాలంలో దీన్ని 2.6%కు కట్టడి చేయగలిగిందని ఉదహరించింది. నిజంగా ప్రభుత్వం అద్భుత పనితీ రుకు ఇది నిదర్శనంగా చెప్పవచ్చు. ఎందుకంటే ద్రవ్యోల్బణం ప్రభావాన్ని ప్రత్యక్షంగా అనుభవించేది సామాన్యులు, మధ్యతరగతి ప్రజలే. ద్రవ్యోల్బణం పెరిగితే ధరలు పెరిగి సామాన్యులు ఇక్కట్ల పాలవడం తథ్యం. ఏ ప్రభుత్వమైతే ధరలను అదుపులో వుంచగలుగుతుందో అది ప్రజలకు మేలుచేసే ప్రభుత్వంగా భావించాలి.

2014-23 మధ్యకాలంలో తమ పరిపాలనా కాలాన్ని బీఆర్ఎస్ నేతలు "బంగారు తెలంగాణ" గా చెబుతుంటారు. తమ ప్రభుత్వం సంక్షేమం, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, మహిళాభివృద్ధి, సాగు, తాగునీటి సదుపాయాలపై ప్రత్యేక దృష్టిపెట్టి అభివృద్ధి చేసిందని ఈ నాయకులు చెబుతున్న అంశాల్లోని సత్యాన్ని 2025-26 ఆర్థిక సర్వే వెల్లడించింది. మిషన్ భగీరథ ప్రధానంగారా ష్ట్రంలోని ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటి సదుపాయ కల్పనకోసం ఉద్దేశించింది. నీటి ఎద్దడి ప్రాంతాలకు కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ఎంతో మేలుచేసింది. ముఖ్యంగా నీటి సదుపాయం అందుబాటులోకి రావడంతో, ఒకప్పుడు బీడు భూములుగా వున్న ప్రాంతాలు మంచి ఫల సాయాన్నిచ్చే సుక్షేత్రాలుగా మారిపోయాయి. ఈ సత్యాన్ని ఏ ప్రభుత్వం అధికారంలో వున్నా అంగీకరించాల్సిందే. ఇక ఫ్లైఓవర్ల నిర్మాణం, మెట్రో విస్తరణ, రోడ్డు సదుపాయాల కల్పన వంటి అభివృద్ధి పనుల ద్వారా, హైదరాబాద్ ఇతర నగరాలు, పట్టణాల్లో మౌలిక సదుపాయాల విస్తరణ బాగా పెరిగింది. ఇక వ్యవసాయరంగంలో కేసీఆర్ ప్రభుత్వం సాధించిన మరో గొప్ప విజయం, రైతులకు 24/7 విద్యుత్ సదుపాయాన్ని కల్పించడం. అంతేకాదు అంతకుముందు కరంటు కోతతో సతమతమ య్యే రాష్ట్రాన్ని, మిగులు విద్యుత్ రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లిన ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వానిదే. దేశంలో దీన్ని సాధించిన మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ కావడం విశేషం. మిషన్ కాకతీయ కింద చెరువుల పునరుద్ధరణ, "రైతుబంధు" పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయం అందించడం వంటివి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ముఖ్యమైన పథకాలు. నిజం చెప్పాలంటే రై తుబంధు అమలును చూసిన తర్వాతనే కేంద్ర ప్రభుత్వం కూడా ఇదేమాదిరి పథకాన్ని ప్రవేశపెట్టి, రైతుల ఖాతాల్లో పెట్టుబడి సహాయం కింద కొంత మొత్తాన్ని జమచేయడం మొదలుపెట్టింది. రైతుబంధు స్ఫూర్తితో దేశంలోని కొన్ని రాష్ట్రాలు ఇటువంటి పథకాలనే అమలు చేస్తుండటం వర్తమాన చరిత్ర. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు "ఆసరా"పేరుతో పింఛను పథకాన్ని అమలు చేసింది. ఇక ఔత్సాహికులైన దళి తులు ఎవరైనా సొంతంగా ఔత్సా హిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలనుకుంటే, నూటికి నూరు శాతం సబ్సిడీతో ఆర్థిక సహాయంఅందించే "దళిత బంధు" పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్ర వేశపెట్టి అమలు చేసింది. ఇదిలా వుండగా, బీఆర్ఎస్ హయాంలో పెద్దఎత్తున గురుకుల విద్యా సంస్థలను ఏర్పాటు చేయడం విశేషం.

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పుడు మొత్తం 10 జిల్లాలుండేవి. జనాభా, విస్తీర్ణం దృష్ట్యా పాలనా పరమైన ఇబ్బందులను అధిగమించేందుకు జిల్లాల పునర్వ్యవస్థీకరణను బీఆర్ఎస్ ప్రభుత్వంచేపట్టింది. దీంతో రాష్ట్రంలో మొత్తం 33 జిల్లాలు ఏర్పాటయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం లో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ సంస్కృతికి వైభవాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేసింది. ఇందులో భాగంగా బతుకమ్మ పండుగకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి తెలంగాణ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను అందరికీ తెలిసేవిధంగా కృషిచేసింది. అంతేకాదు వినోదరంగం ముఖ్యంగా సినిమాల్లో తెలంగాణ యాసను హాస్యానికి లేదా విలన్ పాత్రలకు మాత్రమే వుపయోగించేవారు. కేసీఆర్ పుణ్యమాని ఆ పరిస్థితి పూర్తిగా మారింది. ఇప్పుడు ఏకంగా తెలంగాణ యాసలో సినిమాల చిత్రీకరణ జరగడమే కాదు అవి బాక్సాఫీసు వద్ద మంచి కలెక్షన్లు రాబడుతుండ టం వర్తమాన విశేషం. మహిళల భద్రతకోసం "షీటీమ్స్"ను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలుతీసుకోవడం విశేషం. సమర్థవంతంగా అమలు చేసిన సంక్షేమ, పాలనాపరమైన సంస్కరణలకు గుర్తింపుగా రాష్ట్రం అనేక "స్కాచ్ అవార్డులను" అందుకుంది.

తెలంగాణ అస్తిత్వానికి గుర్తింపు తెచ్చిన కేసీఆర్ ఇందుకు ఒక ఐకాన్‌గా నిలిచారు. తెలంగాణ సాధించిన నాయకుడిగా, రాష్ట్ర చరిత్రలో తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు. పాలనలో లోపా లుండవచ్చు, అమలులో పొరపాట్లు జరిగుండవచ్చు. ఏ ప్రభుత్వం అధికారంలో వున్నా ఇవి త ప్పవు. రాష్ట్రం సాధించిన అభివృద్ధే ప్రభుత్వ పనితీరుకు కొలమానంగా నిలుస్తుంది. దీన్ని 2025-26 కేంద్ర ఆర్థిక సర్వే నివేదిక స్పష్టంగా వివరించింది. ప్రత్యర్థుల విమర్శలు సహజం. వారు లోపాలను ఎత్తిచూపుతుంటారు. అది చేయకపోతే వారికి మనుగడ వుండదు. చేయని పనులకు విపరీత ప్రచారం చేసుకుంటున్న ఈ రోజుల్లో, చేసిన పనిని సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్ల డం కూడా అధికారంలో వున్నవారికి అత్యంత అవసరం. ఇది ప్రజల్లో వ్యతిరేక అభిప్రాయం ఏర్పడకుండా కాపాడుతుంది!



నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి ®
తెలుగు వార్త పత్రిక



మంగళవారం 10-02-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 268 రూ॥ 6.00








# మూడు కార్పొరేషన్లుగా జీహెచ్ఎంసీ?

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

- పరిపాలనా సౌలభ్యం కోసమంటున్న ప్రభుత్వం
- విపక్షాలను దెబ్బతీసే వ్యూహమంటున్న బీఆర్ఎస్







చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- హైదరాబాద్ మేయర్ చేజిక్కించుకోవడానికే ఈ వ్యూహం: విపక్షాలు
- కాంగ్రెస్, ఎంఐఎంలకు ప్రయోజనం
- విలీనం చేసే కొత్త ప్రాంతాల్లో రెట్టింపు కానున్న ఇంటి పన్నులు
- వార్డుల సరిహద్దుల విభజన అశాస్త్రీయం: బీజేపీ
- కాంగ్రెస్‌కు అనుకూలంగా వార్డుల విభజన?
- విభజనపై కాంగ్రెస్‌లోనే ఏకాభిప్రాయం లేదు
- విభజనతో ఆర్థిక భారం: విమర్శకులు
- ఢిల్లీని విడగొట్టి మళ్లీ విలీనం చేశారు కదా: గుర్తుచేస్తున్న విమర్శకులు
- ఇప్పటికైతే విభజన ఉద్దేశం లేదు: మంత్రి శ్రీధర్‌బాబు
- కార్పొరేషన్లతో సహా, రాష్ట్రంపై పట్టుకు రేవంత్ దూకుడు

హైదరాబాద్, నేటిధాత్రి:

పస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే జీహెచ్ఎంసీని మొత్తం మూడు కార్పొరేషన్లుగా విడగొట్టాలని రేవంత్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ప్రస్తుత మున్సిపల్ కార్పొరేషన్ పదవీకాలం ఈనెల 10వ తేదీతో ముగుస్తోంది. మీడియాలో వస్తున్న వార్తలను బట్టి, జీహెచ్ఎంసీని హైదరాబాద్ కార్పొరేషన్ (కోర్ సిటీ), సైబరాబాద్ కార్పొరేషన్ (వెస్ట్), మల్కాజ్‌గిరి కార్పొరేషన్ (తూర్పు) విభాగాలుగా విడగొట్టాలన్నది ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోంది. ఈ ప్రణాలిక ప్రకారం హైదరాబాద్ కార్పొరేషన్ పరిధి లో సికింద్రాబాద్, ఖైరతాబాద్, గోల్కొండ, చార్మినార్, రాజేంద్రనగర్, షంషాబాద్‌లు వుంటాయి. ప్రస్తుతం లోయర్ ట్యాంక్‌బండ్ వద్ద వున్న జీహెచ్ఎంసీకార్యాలయమే దీని ప్రధాన కార్యాలయంగా కొనసాగనుంది. ఇక సైబరాబాద్ కార్పొరేషన్‌లో కూకట్‌పల్లి, ఖుద్బుల్లాపూర్, శేరిలింగంపల్లి ప్రాంతాలు వుండనున్నాయి. ఈ కార్పొరేషన్‌ను అధికారికంగా శేరిలింగంపల్లి కార్పొరేషన్‌గా వ్యవహరించే అవకాశముంది. మాదాపూర్‌లోని నేషనల్‌అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్(ఎన్ఏసీ)లో దీని కేంద్ర కార్యాలయం పనిచేయనుంది. ఇక మల్కాజ్‌గిరికార్పొరేషనల్ పరిధిలోకి తూర్పు జోన్ లయిన మల్కాజ్‌గిరి, ఎల్.బి.నగర్, ఉప్పల్ ప్రాంతాలు వుండనున్నాయి. తార్నాకలోని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) భవనంలో ఈ కార్పొరేష న్ ప్రధాన కార్యాలయం వుండే అవకాశముంది. కౌన్సిల్ రద్దయిన తర్వాత స్పెషల్ కమిషనర్ మొత్తం కార్పొరేషన్ బాధ్యతలను నిర్వహించనున్నారు. ప్రస్తుతం 2053 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యాపించి వున్న జీహెచ్ఎంసీలో మొత్తం 300 వార్డు లుండగా, దీన్ని మూడు కార్పొరేషన్లుగా విభచించిన తర్వాత, హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలో 150, సైబరాబాద్ కార్పొరేషన్ పరిధిలో 76, మల్కాజ్‌గిరి కార్పొరేషన్ పరిధిలో 74 వార్డులు వుండనున్నాయి.

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ని మొత్తం మూడు యూనిట్లుగా విభజించాలన్న ప్రభుత్వ యోచన వెనుక రాజకీయ దురుద్దేశాలున్నాయన్న ఆరోపణలున్నాయి. అయితే పాలనాపరమైన సౌలభ్యతకోసం, ప్రజలకు మంచి సుపరిపాలన అందించాలన్న లక్ష్యమే ఇం దుకు కారణమని ప్రభుత్వం చెబుతున్నా, విపక్షాలు ముఖ్యంగా బీఆర్ఎస్ మాత్రం ఈ ఆలోచన ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ప్రభుత్వం ప్రస్తుతం వున్న జీహెచ్ఎంసీని మూడు భాగాలుగా అంటే హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్లు విడగొట్టాలని యోచిస్తున్నది. ఈవిధంగాచిన్న యూనిట్లుగా విడగొట్టడం వెనుక విపక్షాల ఆధిపత్యాన్ని దెబ్బకొట్టాలన్న రాజకీయ లక్ష్యం వున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆవిధంగా విడగొట్టిన మూడు కార్పొరేషన్లపై తన పట్టును మరింత బలంగా విస్తరించవచ్చునన్నది రేవంత్ ప్రభుత్వ వ్యూహంగా తెలుస్తోంది. 2023ఎన్నికల్లో బీఆర్ఎస్ మంచి ఆధిపత్యం ప్రదర్శించిన హైదరాబాద్ నగరంలోని నియోజకవర్గాలను ముక్కలు చేయడం ద్వారా పార్టీ నడ్డి విరవడమే కాకుండా కాంగ్రెస్‌ను బలోపేతం చేసి తిరుగులేని శక్తిగా రూపొందించే వ్యూహం దీని వెనుక వున్నదని తెలుస్తోంది. ఈ పునర్విభజన కాంగ్రెస్‌కు అనుకూలమైన రీతిలో వుండే విధంగా జాగ్రత్తలు తీసుకోనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్ట బోయే ఈ ప్రక్రియలో ఆల్ ఇండియా ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) ఒక జోన్‌లో అ త్యంత శక్తివంతమైనదిగా రూపొందడమే కాదు, కింగ్‌మేకర్ పాత్రను పోషించనుంది. అయితే ప్రభుత్వం స్వార్థంతో కొన్ని వనరులు, భూమిపై ఆధిపత్యం సంపాదించేందుకే ఇటువంటి నిర్ణ యం తీసుకుంటోందని, బీఆర్ఎస్ సహా విపక్షాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి. ఇది ప్రభుత్వ ని యంతృత్వ వైఖరికి నిదర్శనం తప్ప మరోటి కాదని విమర్శిస్తున్నారు. ఇది తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు దోహదం చేస్తుందన్నది వీరి వాదన. ఇందుకు ఉదాహరణగా ఢిల్లీని చూపుతున్నారు. గతంలో మెరుగైన పాలన పేరుతో దేశరాజధాని నగరాన్ని ఇదే విధంగా విభజించిన తర్వాత తీవ్రస్థాయిలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. ఫలితంగా విభజన నిర్ణయం సముచితం కాదని అర్థమై ఎట్టకేలకు నగరాన్ని మొత్తం ఏకం చేశారు. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని వీరు గట్టిగా చెబుతున్నారు.

కేవలం కాంగ్రెస్, ఎంఐఎంలకు ప్రయోజనం చేకూర్చే రీతిలో జీహెచ్ఎంసీని మూడు విభాగాలుగా విడగొడుతున్నారని బీఆర్ఎస్, బీజేపీలు ఆరోపిస్తున్నాయి. ఇది పూర్తి అశాస్త్రీయమైన విభజనఅంటూ ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. అంతేకాదు రియల్ ఎస్టేట్ వ్యాపార ప్రయోజనాలకోసం కూడా ప్రభుత్వం ఈ విభజన ప్రక్రియకు తెరతీసిందని ఆరోపిస్తున్నాయి. కొత్తగా వీలీనమయ్యే ప్రాంతాల విషయంలో పారదర్శకత లేకపోవడం, పెరిగిన పన్నుల భారాలు, మౌలిక సదుపాయాల అంశాన్ని పట్టించుకోకపోవడం వంటి అంశాలపైఈ పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ విభజనవల్ల మేయర్ పదవి కాంగ్రెస్, ఎంఐఎంలచేతుల్లోకి వెళుతుందని, అధిక విలువలున్న భూములను నియంత్రించే దురుద్దేశంతోనే ప్రభుత్వంఈ అనైతిక విభజన ప్రక్రియకు శ్రీకారం చుట్టిందంటూ బీజేపీ విమర్శిస్తోంది. దీన్ని అభివృద్ధి ప్రాజెక్టు అనేదానికంటే "రెడ్ ఎస్టేట్" ప్రాజెక్టు అని పిలవొచ్చని విపక్షాలు ఎద్దేవా చేస్తున్నాయి. అంతేకాదు కొత్త వార్డుల సరిహద్దులను సరైన సంప్రదింపులు లేకుండా ఏకపక్షంగా గీసారని, ఫలితంగా ప్రస్తుతమున్న పరిపాలనా వ్యవస్థ కుప్పకూలిపోవడమే కాదు, తమకు గట్టి బలం వున్న ప్రాంతాలు విభజన చెందడంవల్ల పట్టు కోల్పోతామన్న ఆందోళనను బీఆర్ఎస్, బీజేపీలు వ్యక్తం చేస్తున్నాయి. దీనికి తోడు కార్పొరేషన్లలో కొత్తగా చేర్చే ప్రాంతాలకు చెందిన ప్రజలు, ఇప్పటికీ ఎటువంటి మౌలిక వసతులు ఏర్పడనప్పటికీ, రెట్టింపు ఇంటి పన్నులు కట్టాల్సి వస్తుందన్న ఆం దోళన వ్యక్తమవుతోంది. ఏవిధమైన విస్తరణలేని ప్రస్తుత జీహెచ్ఎంసీలోనే మౌలిక సదుపాయా లు అరకొరగా వున్న పరిస్థితి నెలకొంది. ఇప్పుడు విస్తరణ పేరుతో కొత్త ప్రాంతాలను కూడా కలిపేయడం వల్ల మౌలిక వసతుల పరంగా కార్పొరేషన్‌పై తీవ్ర ఒత్తిడి ఏర్పడుతుందన్న విమర్శ లున్నాయి. ముఖ్యంగా రోడ్లు, పారిశుద్ధ్యం, నీటి వసతుల కల్పన పరంగా ఇబ్బందులు తప్పవన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అదీకాకుండా ఇంతపెద్ద ప్రక్రియ చేపడుతున్నప్పుడు ప్రభుత్వం విపక్షాలను, ఆయా ప్రాంతాల ప్రజలను సమావేశపరచి నిర్ణయం తీసుకోవాలి తప్ప, ఏకపక్షంగావిభజన చేయడం ఎంతవరకు సమంజసమన్నది అసలు ప్రశ్న.

జీహెచ్ఎంసీపై తాను తీసుకోబోయే నిర్ణయం విషయంపై వస్తున్న విమర్శలను ప్రభుత్వం ఖాత చేయడంలేదు. మెరుగైన పాలనతో పాటు ప్రజలకు మంచి పాలన అందించే ఉద్దేశంతోనే ఈ ప్రక్రియ చేపడుతున్నామని స్పష్టం చేస్తోంది. విచిత్రమేమంటే కాంగ్రెస్‌లోనే ఈ నిర్ణయంపై విభేదా లున్నట్టు తెలుస్తోంది. అంతేకాదు, ఇటువంటి కీలక నిర్ణయం తీసుకునేముందు తమ అభిప్రా యాలను పరిగణలోకి తీసుకోలేదని కొందరు నాయకులు మదనపడుతున్నట్టు చెబుతున్నారు. అయితే కాంగ్రెస్ నాయకుల్లో చాలామంది రేవంత్ తీసుకోబోయే ఈ నిర్ణయాన్ని కేవలం ఏకపక్షమని, రాజకీయ ప్రయోజనాలమాట అట్లావుంచి దీర్ఘకాలంలో ఇప్పుడు మనం అంచనా వేయలేని కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ఈనిర్ణయం బూమరాంగ్ అయితే సరిదిద్దుకోలేని తప్పుగా మారుతుందని కూడా వారు భయపడు తున్నారు. ఒకవేళ ఈ నిర్ణయం తప్పని భావించి మళ్లీ జీహెచ్ఎంసీని ఏకం చేయాలనుకున్నా ఢిల్లీలో మాదిరిగా ముక్కలు చేసిన వాటిని తిరిగి ఏకం చేయడం దుస్సాధ్యమన్నది కూడా వారి అభి ప్రాయంగా కనిపిస్తున్నది. ఇదిలావుండగా జీహెచ్ఎంసీని మూడు ప్రాంతాలుగా విడగొట్టట్టే అంశంపై ఈ ఏడాది ప్రారం భంలో సీరియస్‌గా చర్చించినప్పటికీ, విభజన ప్రక్రియకు సంబంధించిఒక నిర్ణయానికి రానట్టు తెలుస్తోంది. అయితే దీనిపై పరస్పర విరుద్ధ వాదనలు వినిపిస్తు న్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్‌లో నే కొందరు ఈ ప్రతిపాదనను తిరస్కరిస్తే, మరికొందరు సమ ర్థించినట్టు చెబుతున్నారు. ప్రస్తుత జీహెచ్ఎంసీ పదవీ కాలం పూర్తయిన తర్వాత ప్రభుత్వం ఒకనిర్ణయానికి వచ్చే అవకాశముంది. ఈనెల 10వ తేదీతో జీహెచ్ఎంసీ టర్మ్ ముగిసిపోతున్న నేపథ్యంలో, ఐ.టి.శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఇప్పటికైతే జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విడ గొట్టే ఆలో చన ప్రభుత్వానికి లేదని స్పష్టం చేయడం కొసమెరుపు!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి






# నేటిధాత్రి ®
తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025



## న్యాయవాదులకు ఆహ్వానం
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో 21 సంవత్సరాల అనుభవం కలిగిన "నేటిధాత్రి" పత్రికలో "లీగల్ టీం" లో చేరడానికి జిల్లాల వారీగా ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన ఆశావాహులైన న్యాయవాదులకు ఆహ్వానం.

ఆసక్తి కలిగిన న్యాయవాదులు బయోడేటాను కింది నెంబర్లకు వాట్సప్ ద్వారా పంపించగలరు.

"నేటిధాత్రి" కార్యాలయము. రోడ్ నెం. 3, బంజరహిల్స్,హైదరాబాద్
9908658888, 9989138678, 6281849354



మంగళవారం 10-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 268 రూ॥ 6.00


# ప్రజలే తీర్పు చెప్పాలి

కళ్ళముందున్న గతాన్ని, రాబోయే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఓటర్లు నిర్ణయం తీసుకోవాలి: సీఎం రేవంత్ రెడ్డి



- రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి
- పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం
- 12 ఏళ్ల బిజెపి పాలన, పదేళ్ల బిఆర్ఎస్ పాలన చూడండి
- రాష్ట్రంలో అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం
- మోడీకి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏమిటో
- తెలంగాణ రూపాయి ఇస్తే..42 పైసలే వాపస్ వస్తున్నాయి
- ఉత్తరాది బీహార్, యూపిలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి
- దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధాని మోడీ
- దక్షిణాది సొమ్ముతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు
- ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఏం చేస్తున్నట్లు
- మీడియా సమావేశంలో గణాంకాలతో వెల్లడించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో ఉన్న పట్టణ ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో త్వరలోనే తమ తీర్పు ఇవ్వబోతున్నారని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కళ్ళముందున్న గతాన్ని, రాబోయే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఓటర్లు నిర్ణయం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

**త్రిముఖ పోటీ – వాస్తవాలే ప్రమాణం**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీ కొనసాగుతోందని సీఎం తెలిపారు. భావోద్వేగాలు కాదు, వాస్తవాలే ప్రమాణంగా ప్రజలు ఓటు వేయాలని సూచించారు.

**కేంద్ర పాలనపై ప్రశ్నలు**

గత 12 ఏళ్లుగా కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ తెలంగాణకు చేసిందేమిటని సీఎం ప్రశ్నించారు. 2014లో పాలమూరు సభలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని చెప్పారని గుర్తు చేశారు. తాజాగా బీజేపీ నేతలు వచ్చినా జాతీయ హోదాపై స్పష్టత లేదని విమర్శించారు.

**ఆదిలాబాద్ – ప్రాణహిత చేవెళ్ల అంశం**

మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ ఆదిలాబాద్‌కు వచ్చినప్పుడు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పూర్తికి సహకరిస్తారని ఆశించామని, కానీ ప్రజలను అవమానించేలా మాట్లాడారని సీఎం ఆరోపించారు.

**జీహెచ్ఎంసీ హామీలు – అమలు ఎక్కడ?**

హైదరాబాద్ వరదల సమయంలో కారుకు కారు, బైకుకు బైకు ఇస్తామని బీజేపీ నేతలు హామీలు ఇచ్చారని, ఆ మాటలు నమ్మి ప్రజలు ఓట్లు వేశారని సీఎం గుర్తు చేశారు. ఇప్పటివరకు ఆ హామీల అమలు ఎక్కడని ప్రశ్నించారు.

**కేంద్ర నిధులపై నిజాలు**

రాష్ట్రం కేంద్రానికి రూ. 1 చెల్లిస్తే తెలంగాణకు 42 పైసలే వస్తున్నాయని, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందని గణాంకాలతో వివరించారు. ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువగా నిధులు కేటాయిస్తున్నారని పేర్కొన్నారు.

**జాతీయ హోదాలు – అభివృద్ధి ఆగిపోయింది**

తెలంగాణకు ఒక్క ప్రాజెక్టుకైనా జాతీయ హోదా తీసుకురా లేదని, మూసీ, మెట్రో, సమ్మక్క–సారక్క జాతర వంటి అంశాలకు ప్రత్యేక నిధులు తేలేదని సీఎం విమర్శిం చారు. ఐటీఐఆర్,సెమీకండక్టర్ ప్రాజెక్టులు కూడా రాకుండా చేశారని అన్నారు.

**బీఆర్ఎస్ పాలనపై విమర్శలు**

గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సమస్యలకు కారణమైందని, ఇప్పుడు మళ్లీ ఓట్లు అడగడం సరికాదని సీఎం అన్నారు. టెలిఫోన్ ట్యాపింగ్, అవినీతి ఆరోపణలను ప్రస్తావిస్తూ ప్రజలను మోసం చేయొద్దని హెచ్చరించారు.

**కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు**

అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు మొదటి తారీఖునే అందేలా చేశామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిమితి రూ. 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, రేషన్ కార్డులతో సన్నబియ్యం, రైతు రుణమాఫీ వంటి కార్యక్రమాలను వివరించారు.

**అభివృద్ధి – సంక్షేమమే లక్ష్యం**

ఇందిరమ్మ ఇళ్లు, యువత కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణకు శాశ్వత పరిష్కారం వంటి చర్యలను సీఎం వివరించారు.

**తుది పిలుపు**

పన్నెండేళ్ల మోదీ పాలన, పదేళ్ల బీఆర్ఎస్ , రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని ప్రజలు ఓటు వేయాలని సీఎం పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రయోజనాల కోసం అవసరమైతే కేంద్రంతో పోరాడతామని, అభివృద్ధి బాధ్యత తమదేనని స్పష్టం చేశారు.

---



## ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

- 116 మున్సిపాలిటీలు ,7 మున్సిపల్ కార్పొరేషన్లలో హోరెత్తిన ప్రచారం
- 11న పోలింగ్‌కు ఎన్నికల సంఘం సర్వం ఏర్పాట్లు

హైదరాబాద్, నేటిధాత్రి :
తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచార పర్వం ముగిసింది. చివరిరోజు ఉధృతంగా ప్రచారం సాగింది. కాంగ్రెస్

04 లో

---



## ఎన్నికల్లో సమన్వయంతో ముందుకు సాగాలి

- ప్రతి ఒక్కరూ ఓటేసేలా చూసుకోవాలి
- పార్టీ నేతలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

హైదరాబాద్, నేటిధాత్రి:
మున్సిపల్ ఎన్నికల్లో నేతలు సమన్వయంతో ముందుకెళ్లాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచారం, ఇతర అంశాలపై కాంగ్రెస్ ముఖ్యనేతలు, మంత్రులతో సీఎం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ

04 లో

---



## అక్రిడిటేషన్ కోసం దరఖాస్తులు ఆహ్వానం..

సిద్దిపేట, నేటిధాత్రి:
2026-28 కి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్ లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ హైమావతి తెలిపారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని, జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను డీపీఆర్వో ఆఫీస్ లో సమర్పించాల న్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఈనెల 9 నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

---

## మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా



- రాజకీయాలు కాదు.. అభివృద్ధి ముఖ్యం
- ఎన్నికల ప్రచార సభలో డిప్యూటి సిఎం భట్టి

ఖమ్మం, నేటిధాత్రి:
మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశానవాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నా మని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్–టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

---



## రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు ,హత్యలు

- మున్సిపల్ ఎన్నికల తరవాత పన్నుపోటు
- సీఎం రేవంత్‌పై ఎంపీ డీకే ఆరుణ ఆరోపణలు

మహబూబ్‌నగర్, నేటిదాత్రి:
రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దారుణాలు పెరిగిపోయాయని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ట్యాక్స్‌లు పెంచేందుకు రేవంత్

---



## స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు సాధించాలి

- అట్టడుగు వర్గాలకు ప్రభుత్వ పథకాలు
- క్వాంటమ్ కంప్యూటర్లు ఎగుమతి చేసే స్థాయికి ఎపి
- జిల్లాస్థాయిలో కలెక్టర్లు, మంత్రులు సమన్వయంతో సాగాలి
- అధికారులు, కార్యదర్శులు, మంత్రులతో సీఎం చంద్రబాబు

అమరావతి, నేటిధాత్రి:
ప్రభుత్వ పథకాలను అట్టడుగు వర్గాలకు కూడా చేరవేయాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయంలో మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో

04 లో

## 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్

- మాతాశిశు ఆరోగ్యానికి పెద్దపీట
- సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు సూచన

అమరావతి, నేటిధాత్రి:
'సంజీవని' ద్వారా జులై నాటికి 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్ చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు

04 లో



## క్షేత్రస్థాయిలో ఉదాసీనత పనికిరాదు

- ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలి
- అప్పుడే ఆశించిన ఫలితాలను సాధిస్తాం
- అధికారులకు డిప్యూటి సీఎం పవన్ కీలక సూచనలు

అమరావతి, నేటిధాత్రి:
క్షేత్రస్థాయిలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించవద్దని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అధికారులకు సూచించారు.

04 లో

## రాష్ట్ర ప్రాజెక్టులపై దృష్టి పెట్టండి

- కేంద్ర నిధులపై ఒత్తిడి పెంచాలి
- బలవంతపు భూ సేకరణలు సరికాదు
- సిపిఎం నేతల డిమాండ్



విజయవాడ, నేటిధాత్రి:
రాష్ట్రంలో కీలకమైన పోలవరం, రాజధాని నిర్మాణం, విశాఖ ఉక్కు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన నిధులను కేంద్రం నుండి ఎంత వరకు సాధించారో చెప్పాలని సిపిఎం నేతలు డిమాండ్ చేస్తున్నారు. కొత్త నిధుల మాట పక్కనబెట్టి రాష్ట్రానికి హక్కుగా రావలసిన నిధులే రావడం లేదని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని అంటున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం నుండి పన్నుల వాటా రూపంలో రూ. 40,807.28 కోట్లు రావలసి వుండగా, డిసెంబరు వరకు వచ్చింది రూ. 28,846.67

04 లో

---



## సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు

ఖమ్మం, నేటిధాత్రి:
జిల్లాలో సాగునీటి కోసం రైతన్నలు రోడ్డెక్కారు. కొణిజర్ల మండలం గుబ్బగుర్తి వద్ద రహదారిపై రాస్తారోకోకు దిగారు. సాగు నీరు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని.. వెంటనే సాగునీటిని అందించిన పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. నాగార్జున సాగర్ నుంచి అధికారులు నీళ్లు విడుదల చేయకపోవడంతో తమ మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయని ఈ సందర్భంగా రైతన్నలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక నాయకులను కలిసినా పట్టించుకోవడం లేదన్నారు. దీనికి నిరసనగానే ఏస్కూరు ? పల్లిపాడు రహదారిపై రైతన్నలు ఆందోళనకు దిగారు. రైతుల ఆందోళనతో రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

---

## మళ్లీ అధికారం మాదే



- పాలన చేతకాక...హామీలను అటకెక్కించారు
- హామీల అమలుకు నిలదీస్తూనే ఉంటాం
- భూపాలపల్లి ప్రచారంలో బీఆర్ఎస్ నేత కేటీఆర్

జయశంకర్ భూపాలపల్లి, నేటిధాత్రి:
రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.రెండేళ్ల తర్వాత ఎగిరేది గులాబీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను తిట్టినోళ్లు ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని హెచ్చరించారు. మా కార్యకర్తల జోలికొస్తే ఊరుకోమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారానికి చివరి రోజు భూపాలపల్లిలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్

12 లో

---



## రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది శూన్యం

- 420 హామీలు ఇచ్చి ఒక్క హామీనీ అమలు చేయలేదు
- మెదక్ పర్యటన అంటూనే వణుకుతున్న రేవంత్
- దుబ్బాక ప్రచారంలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట, నేటిఓటధాత్రి:
రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే విమర్శించారు. 420 హామీలు ఇచ్చి ఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేశారని మండిపడ్డారు. మెదక్ రావాలంటే రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందని హరీశ్‌రావు అన్నారు. అన్ని జిల్లాలు తిరుగుతున్న రేవంత్ రెడ్డి ఉమ్మడి మెదక్‌కు వచ్చేందుకు ముఖం లేదని విమర్శించారు.ఇక్కడ హరీశ్‌రావు ఉన్నాడని

04 లో

---

## మున్సిపల్ ప్రచారంలో చెమటోడ్చిన నేతలు



- సీఎం సహా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల ప్రచారం
- బీజేపీ నుంచి రంగంలోకి దిగిన ఇద్దరు కేంద్రమంత్రులు
- బీఆర్ఎస్‌లో అంతా తామే అయిన కేటీఆర్, హరీష్ రావు

హైదరాబాద్, నేటిధాత్రి:
మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వంలో అన్ని పార్టీల నేతలు చెమటోర్చారు. చివరి రోజుల ఆయా ప్రాంతాల్లో మంత్రులు,

04 లో

# రాష్ట్ర ప్రాజెక్టులపై దృష్టి పెట్టండి

విజయవాడ, నేటిధాత్రి:
రాష్ట్రంలో కీలకమైన పోలవరం, రాజధాని నిర్మాణం, విశాఖ ఉక్కు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన నిధులను కేంద్రం నుండి ఎంత వరకు సాధించారో చెప్పాలని సిపిఎం నేతలు డిమాండ్ చేస్తున్నారు. కొత్త నిధుల మాట పక్కనబెట్టి రాష్ట్రానికి హక్కుగా రావలసిన నిధులే రావడంలేదని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని అంటున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం నుండి పన్నుల వాటా రూపంలో రూ. 40,807.28 కోట్లు రావలసి వుండగా, డిసెంబరు వరకు వచ్చింది రూ. 28,846.67 కోట్లు అని, ఇందులో రావలసిన నిధుల్లో 30 శాతం రాలేదని ఆ ఆర్టీ నేతల వి. రాంభూపాల్ అభిప్రాయపడ్డారు. అలాగే గ్రాంట్ల రూపంలో రావలసిన రూ. 32,284.40 కోట్లలో కేవలం రూ. 8,771.67 కోట్లు అంటే 27.17 శాతం మాత్రమే వచ్చాయన్నారు. కేంద్రం నుండి రావలసిన నిధులు పూర్తిగా రాకపోవడం, రాష్ట్ర పారిశ్రామిక, వ్యవసాయ, సేవారంగాల్లో ఆశించిన అభివృద్ధి సాధించలేకపోవడంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి రోజురోజుకు అప్పుల్లో కూరుకుపోతోంది. 2025-26 సంవత్సరానికి రూ. 33,185.97 కోట్ల లోటు వుంటుందని బడ్జెట్‌లో అంచనా వేయగా, 2025 డిసెంబర్ నాటికే రూ. 60,480.55 కోట్ల లోటుకు చేరింది. ఈ సంవత్సరం మూడున్నర లక్షల కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడంతో రాష్ట్రానికి సుమారు నాలుగున్నర వేల కోట్లు తగ్గిపోతాయి. ఈ సంవత్సరం కేంద్ర బడ్జెట్ రాష్ట్రాలకు ఇస్తున్న గ్రాంట్లను రద్దు చేసింది. దీనివల్ల రాష్ట్రానికి మరో రూ. 15 వేల కోట్లు తగ్గిపోతాయని అంచనా ఉందన్నారు. అదనపు నిధులు రాబట్టలేకపోగా, వస్తున్న వాటికే కోతలు పెడుతున్న కేంద్ర
బిజెపిని నిలదీయకుండా ఏం చేస్తున్నారని అన్నారు. పారిశ్రామికవేత్తల కోసం కూటమి ప్రభుత్వం లక్షల ఎకరాల భూమిని కేటాయిస్తుంది. లక్షల కోట్ల పెట్టుబడులతో వేల పరిశ్రమలు కోట్ల ఉద్యోగాలు అంటూ పాలకులు ప్రచార హోరెత్తిస్తున్నారు. ఇదే తరహా ప్రచారాన్ని గత ప్రభుత్వం కూడా చేసింది. కంపెనీలకు అతి చౌకగా భూములు అప్పగించడానికి ప్రభుత్వం తహతహ లాడుతున్నది. తొంభై తొమ్మిది పైసలకే ఎకరం ఇవ్వడంపై మంత్రి లోకేష్‌ను విలేకరి ప్రశ్నిస్తే ఉచితంగా కూడా ఇస్తాం, తప్పేంటని గద్దించడం ఈ ప్రభుత్వ స్వభావాన్ని స్పష్టం చేసిందన్నారు. బలవంతపు భూ సేకరణను అనేక ప్రాంతాల్లో ప్రజలు ప్రతిఘటిస్తున్నారు. ప్రభుత్వం పోలీసుల ద్వారా అణచిపెట్టాలని చూస్తున్నది. ఉద్యమకారుల మీద పి.డి యాక్ట్‌ను కూడా ప్రయోగిస్తున్నది. ఇంత చేసినా పరిశ్రమలు వస్తాయో లేదో అనే సందిగ్ధం పాలకులను వెంటాడుతోందన్నారు. గతంలో చేసుకున్న ఒప్పందాల్లో పది శాతం కూడా అమలులోకి రాలేదు. ప్రజల కొనుగోలుశక్తి పెరగకుండా పెట్టుబడులు రావు, అలాంటి దిశగా ప్రభుత్వ విధానాలు అమలు చేయకుండా దానికి విరుద్ధంగా శాంతిభద్రతలకు విఘాతం చర్యలు అభివృద్ధికి ఎలా తోడ్పడుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం గడువులు మారుతున్నాయే తప్ప పూర్తి చేసే పరిస్థితి కనిపించడంలేదు. మొదట్లో పునరావాసం సమస్యను పెద్దగా పట్టించుకోని ప్రభుత్వాలు ప్రజాఉద్యమ ఒత్తిడి మేరకు కొన్ని చర్యలు చేపట్టాల్సి వచ్చింది. ఈ సంవత్సరం కేంద్ర బ్జడెట్‌లో కేటాయించిన నిధులను బట్టి మరో పది సంవత్సరాలు గడిచినా పోలవరం పూర్తి అయ్యే అవకాశం లేదు. కూటమి అధికారంలోకి వచ్చిన మొదట్లో బనకచర్ల ప్రాజెక్టు గురించి చాలా హడావుడి చేశారు. ఇప్పుడు దాని ప్రస్తావనే లేకుండా పోయింది. సుమారు వెయ్యి కోట్లు ఖర్చు చేసిన రాయలసీమ ఎత్తిపోతల పథకం కొనసాగుతుందో లేదో చెప్పలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. వెలిగొండతో పాటు అనేక ప్రాజెక్టులు ఏళ్లు గడిచినా పూర్తి కావడంలేదు. వీటి కోసం ఉమ్మడిగా కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి నిధులు సాధించడానికి కృషి చేయాల్సిన అవసరాన్ని గుర్తించాలని ఆయన అన్నారు.

# ఎన్నికల్లో సమన్వయంతో ముందుకు సాగాలి



హైదరాబాద్, నేటిధాత్రి:
మున్సిపల్ ఎన్నికల్లో నేతలు సమన్వయంతో ముందుకెళ్లాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచారం, ఇతర అంశాలపై కాంగ్రెస్ ముఖ్యనేతలు, మంత్రులతో సీఎం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పార్టీ స్థితిగతులపై సీఎం రేవంత్ ఆరా తీశారు. బలహీనంగా ఉన్న మున్సిపాలిటీల్లో పోలింగ్ వ్యూహంపై చర్చించారు. స్థానిక నేతల నేతృత్వంలో పోల్ మేనేజ్‌మెంట్ జరిగేలా చూడాలని మంత్రులకు సూచించారు. ప్రతి ఓటరూ పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. ఇవాళ, రేపు ఓటర్లకు నేతలు అందుబాటులో ఉండాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ప్రతి ఓటరు బూత్ దగ్గరకు చేరుకునేలా చూడాలన్నారు. ఏమరుపాటు పనికిరాదన్నారు. ప్రతి ఒక్కరూ ఓటేసేలా చూడాలన్నారు.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

- 116 మున్సిపాలిటీలు ,7 మున్సిపల్ కార్పొరేషన్లలో హోరెత్తిన ప్రచారం
- 11న పోలింగ్‌కు ఎన్నికలసంఘం సర్వం ఏర్పాట్లు



హైదరాబాద్, నేటిధాత్రి :
తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచార పర్వం ముగిసింది. చివరిరోజు ఉధృతంగా ప్రచారం సాగింది. కాంగ్రెస్ నుంచి మంత్రులు తమ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు కూడా ప్రచారంలో దూసుకుపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు , 7 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. అధికార , ప్రతిపక్ష పార్టీలు తమ సత్తా నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలను సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్నాయి. అగ్రనేతల పర్యటనలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారంతో ఇన్నాళ్లు మార్మోగిన వీధులన్నీ ఇప్పుడు నిశ్శబ్దంగా మారాయి. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి పట్టం కడతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ఎన్నికల్లో ఓటర్ల బలం గణనీయంగా ఉంది. మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి మొత్తం 52,43,023 మంది ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. ఇందులో పురుష ఓటర్ల సంఖ్య 25,62,639 కాగా, 26,80,014 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం ఈ ఎన్నికల్లో కీలక పరిణామంగా కనిపిస్తోంది. వీరితో పాటు మరో 640 మంది ఇతర ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,195 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల కోసం 16,031 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేశారు. పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు 1,379 మంది రిటర్నింగ్ ఆఫీసర్లు (ఫీక్ష), 1,547 మంది సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించారు. క్షేత్రస్థాయిలో 9,560 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఖక్ష), 31,428 మంది ఇతర సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రపరచడానికి 137 స్ట్రాంగ్ రూమ్‌లు, ఫలితాల లెక్కింపు కోసం 136 కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం భారీ భద్రతను ఏర్పాటు చేసింది. సుమారు 25,000 మంది పోలీసు సిబ్బందితో రాష్ట్రవ్యాప్తంగా నిఘా పెంచారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించారు. ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకతను పాటించేందుకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్ సదుపాయాన్ని కల్పించారు. దీని ద్వారా ఎన్నికల సంఘం అధికారులు నేరుగా పోలింగ్ సరళిని పర్యవేక్షించవచ్చు. మొత్తం 12,993 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందో చూడాలి. ఫిబ్రవరి 11న పోలింగ్ ముగిసిన తర్వాత, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. ఆ తర్వాత ఫిబ్రవరి 14న మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్లతో పాటు మున్సిపల్ ఛైర్మన్ , డిప్యూటీ చైర్మన్ల ఎన్నిక ప్రక్రియ జరుగుతుంది. చివరగా ఫిబ్రవరి 16న కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం, ప్రత్యేక సమావేశంతో ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

# రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు ,హత్యలు

- మున్సిపల్ ఎన్నికల తరవాత పన్నుపోటు
- సీఎం రేవంత్‌పై ఎంపీ డీకే అరుణ ఆరోపణలు



మహబూబ్‌నగర్, నేటిదాత్రి:
రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దారుణాలు పెరిగిపోయాయని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ట్యాక్సులు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వ లేదని చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతోందని విమర్శించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని అరుణ తెలిపారు. అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించానని చెప్పుకొచ్చారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్, భూత్‌పూర్, జడ్చర్ల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అవసరముందని ఎంపీ అన్నారు. మహబూబ్‌నగర్ చుట్టుపక్కల గ్రామాలు విలీన గ్రామాలుగా కలిశాయని ఎంపీ అరుణ వివరించారు. కార్పొరేషన్ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ కూడా అవసరం ఉందని చెప్పుకొచ్చారు. పట్టణాల్లో స్లమ్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు ఎన్నికల్లో గెలవగానే సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. అవినీతి రహిత, పారదర్శకమైన పాలన అందించడమే బీజేపీ లక్ష్యమని ఉద్ఘాటించారు. ప్రతి వార్డులో డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర అంశాలపై దృష్టి సారించి.. కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ మేనిఫెస్టోను ప్రజలకు అనుకూలంగా తయారుచేసి, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని డీకే అరుణ పేర్కొన్నారు.

# స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు సాధించాలి



అమరావతి, నేటిధాత్రి:
ప్రభుత్వ పథకాలను అట్టడుగు వర్గాలకు కూడా చేరవేయాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయంలో మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్‌గా పాల్గొన్నారు. జీఎస్‌డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలు, రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పీపీపీ ప్రాజెక్టుల పురోగతిపై సీఎం సమీక్షించారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో భాగంగా సాంకేతికతతో పాటు అవేర్, డేటా లేక్, పాలనలో ఏఐ టూల్స్ వినియోగం, కేంద్ర ప్రాయోజిత పథకాల యాక్షన్ ప్లాన్, యువతకు నైపుణ్యాభివృద్ధి, వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానం అమలుపై చర్చించారు. విశాఖలో గూగుల్ తో పాటు ఇతర సంస్థలు కూడా డేటా సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నాయి.. మొత్తం 5 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్లు రాబోతున్నాయి.. కాకినాడలో గ్రీన్ అమ్మోనియా తయారీకి కూడా కార్యాచరణ మొదలైందిఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ వివిధ
అంశాలపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. గతంలో జిల్లా కలెక్టర్ల సదస్సులు నిర్వహించేవారు కాదు.. ఇప్పుడు మూడునెలల కోసారి నిర్వహిస్తున్నాం. ప్రతినెలా రెండుసార్లు మంత్రివర్గ భేటీ జరుగుతోంది. నెలవారీగా అధికారులు సమీక్ష చేసుకోవాలి. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఇన్‌ఛార్జ్ మంత్రులు సమర్థంగా పనిచేయాలి. ప్రపంచం గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ వైపు వెళ్తోంది. అమరావతి కేంద్రంగా క్వాంటం కంప్యూటింగ్‌కు శంకుస్థాపన చేశాం. రెండేళ్లలో ఇక్కడి నుంచి క్వాంటం కంప్యూటర్లు తయారవుతాయి. మనమే ప్రపంచానికి క్వాంటం కంప్యూటర్లు అందిస్తాం. ఏఐ, క్వాంటం కంప్యూటర్లు, డేటా సెంటర్లతో పెనుమార్పులు వస్తాయని సీఎం అన్నారు. వివిధ శాఖల వారీగా పురోగతిని అధికారులు సీఎంకు వివరించారు. సమావేశంలో స్త్రీ శక్తి పథకం విజయవంతమైన అమలుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో ఏపీఎస్ఆర్టీసీ పనితీరుపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. ఈ ప్రశంసలపై సంతోషం వ్యక్తం చేసిన మంత్రి మండిపల్లి.. తమకు బాధ్యత మరింత పెరిగిందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటివరకు 4 కోట్ల మంది మహిళా ప్రయాణికులకు ఉచిత బస్సు ప్రయాణ సేవలను ఏపీఎస్ఆర్టీసీ విజయవంతంగా అందించిందని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. స్త్రీ శక్తి పథకాన్ని కేవలం బరువుగా కాకుండా బాధ్యతగా స్వీకరించి సేవలు అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవలను మహిళలకు అందిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. వైఎస్ జగన్ ఇంటి దగ్గర ఉన్న హెలిప్యాడ్ భూమిపై ఆరా తీశారు. జగన్ ఇంటి పక్కన ఉన్న హెలిప్యాడ్ కోసం భూమిని బలవంతంగా లాక్కున్నారు.. ప్రైవేట్ వ్యక్తికి దగ్గర కొనుక్కున్న భూమిని హెలిప్యాడ్ కోసం ఇవ్వనంటే.. బెదిరించారు.. అయినా ఇవ్వకపోతే.. 22-ఎలో పెట్టారు.. ప్రైవేట్ ల్యాండ్ ను దుర్మార్గంగా లాక్కున్నారు.. చట్టాలు చేయాల్సిన ముఖ్యమంత్రి, చట్టాలను అమలు చేయాల్సిన వ్యక్తి ప్రైవేట్ వ్యక్తి భూమిని ఇల్లీగల్ గా 22-ఎలో పెట్టాడు.. ఇది పరాకాష్ట కాదా? అని ప్రశ్నించారు. ఐదేళ్లు అవుతున్న అతనికి విముక్తి కలగలేదని తెలిపారు. మొన్న కలిసి అన్ని వివరాలు ఇచ్చారు.. భూములపై అప్పటి పాలకులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారు అనే దానిపై అందరూ ఆలోచించాలని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, రెవెన్యూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్రవ్యాప్తంగా ఇస్తున్నాం.. భూ వివాదాలు లేకుండా.. పకడ్బందీగా సర్వే ప్రక్రియ చేపడుతున్నాం.. క్యూఆర్ కోడ్ సహా ఇతర భద్రతా ఫీచర్లతో పాస్ పుస్తకాలను అందజేస్తున్నాం.. సాగునీటి కోసం ఇప్పటి వరకూ రూ. 24 వేల కోట్లు ఖర్చు చేశాం.. అని చంద్రబాబు వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో కీలక సమీక్షా సమావేశం సోమవారం ప్రారంభమైంది. సీఎస్ కె.విజయానంద్ స్వాగతోపన్యాసం చేశారు.

# 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్



అమరావతి, నేటిధాత్రి:
'సంజీవని' ద్వారా జులై నాటికి 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్ చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కేర్ అండ్ గ్రో ద్వారా మాతాశిశు ఆరోగ్యం, పెరుగుదల వివరాలు నమోదు చేయాలని చెప్పారు. జనాభా నిర్వహణ, సంజీవని ప్రాజెక్టు, పౌష్టికాహారంపై సోమవారం సీఎం చంద్రబాబు సంబంధిత శాఖల మంత్రులు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. మాతాశిశువులకు పౌష్టికాహారంతోపాటు సప్లిమెంట్స్ అందించేలా చర్యలు తీసుకోవాలి. మధ్యాహ్న భోజనం, అంగన్వాడీల్లో పౌష్టికాహారం అందేలా చూడాలి. సాధారణ ప్రసవాలు పెరిగేలా, సిజేరియన్లు తగ్గేలా చూడాలి. 60 ఏళ్లు దాటితే ఏ పనీ చేయలేమన్న సైకాలజీని ప్రజల్లో మార్చాలి. వివిధ వర్గాలతో అధికారులు మాట్లాడితే సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ఫ్యామిలీ కార్డు బెనిఫిట్ సిస్టం ద్వారా జూన్ నాటికి సమగ్ర కార్డులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలి. వచ్చే ఏడాది ఎయిడ్స్ ఫ్రీ ఏపీగా డిక్లేర్ చేస్తాం. జనాభా విషయంలో చాలా దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరిగింది. యూరప్‌లోని 20 దేశాల్లో ఏజింగ్ సమస్యతో సామాజిక వేడుకలు లేవు. ఏపీలో మార్చి నాటికి పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకొస్తాం. పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేయాలి. పరీక్షలంటే విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడి లేకుండా చూడాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

# క్షేత్రస్థాయిలో ఉదాసీనత పనికిరాదు



అమరావతి, నేటిధాత్రి:
క్షేత్రస్థాయిలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించవద్దని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకు ఎవరికి వారు సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని చెప్పారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన వివిధ శాఖల కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పవన్ పాల్గొని మాట్లాడారు.
తాము నాలుగు గోడల మధ్య కూర్చునే వ్యక్తులం కాదని పవన్ అన్నారు. అంతా అద్భుతంగా ఉందని చెబుతున్నా.. కొన్నిచోట్ల గ్యాప్స్ ఉన్నాయని వ్యాఖ్యానించారు. అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచేయాలని తేల్చిచెప్పారు. పాలసీలను అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నా మన్నారు. పల్లెపండుగకు రూ. 2,500 కోట్లు, అడవితల్లి బాటకు రూ. 1,005 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. వివిధ పథకాలకు రూ. 11,328 కోట్లు మంజూరు అయ్యాయని వివరించారు. జల్‌జీవన్ మిషన్‌కు రూ. 25వేల కోట్ల మొబిలైజేషన్ చేశామన్నారు. ఇప్పటికే దాదాపు రూ. 10వేల కోట్ల పనులు ప్రారంభ మయ్యాయని పవన్ తెలిపారు. ఉన్న తక్కువ వనరులను ఉపయోగించుకొని ఎక్కువ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాని సహాయ సహకారాలు, ముఖ్యమంత్రి అనుభవం ఎంతో ఉపయోగ పడుతుందని వెల్లడించారు. ప్రతి రూపాయి క్షేత్రస్థాయిలో కనిపించాలని... ప్రాజెక్టులు పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఉదాసీనత ఉంటుందన్నారు డిప్యూటీ సీఎం. ముఖ్యమంత్రి ఇచ్చిన టార్గెట్‌లు రీచ్ కావలంటే చాలా వరకూ ఎక్స్యూజెస్ కనిపిస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి, తాను అకౌంటబిలిటీ ఫిక్స్ చేసుకుంటున్నామని.. అందుకే క్షేత్ర స్థాయిలో ఫలితాలు రావాలని కోరుతున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో జీఎస్డీపీ వృద్ధి రేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల సాధన కోసం పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖల పురోగతిపై సమీక్షించారు. 2026-27లో కేంద్ర ప్రాయోజిత పథకాల కార్యాచరణపై దిశానిర్దేశర చేసారు.

# మున్సిపల్ ప్రచారంలో చెమటోడ్చిన నేతలు

- సీఎం సహా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల ప్రచారం
- బీజేపీ నుంచి రంగంలోకి దిగిన ఇద్దరు కేంద్రమంత్రులు
- బీఆర్ఎస్‌లో అంతా తామే అయిన కేటీఆర్, హరీష్ రావు

హైదరాబాద్, నేటిధాత్రి:
మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వంలో అన్ని పార్టీల నేతలు చెమటోర్చారు. చివరి రోజుల ఆయా ప్రాంతాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, విపక్ష నేతలు సుడిగాలి పర్యటనలు చేపట్టి ప్రచారంలో పైచేయి సాధించాలని చూశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ప్రజాప్రతినిధులు సైతం ప్రచారంలో బిజీగా గడిపారు. సోమవారం సాయంత్రం ప్రచారం ముగియనుండడంతో ప్రరచారాన్ని ఉరుకులు పెట్టించారు. ఆయాచోట్ల కాంగ్రెస్ , బిజెపి, బిఆర్ఎస్ నేతలు తమ నియోజకవర్గాల పరిధిలోని మున్సపల్ కేంద్రాల్లో ప్రతిష్ఠాత్మక ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అభ్యర్థులు పట్టణ ఓటర్లను ప్రసన్నం చేసుకొనేందుకు తమదైన శైలిలో ప్రచారం చేపట్టారు. మరోవైపు అమలుకాని కాంగ్రెస్ హామీలను ఎండగడుతూ బిఆర్ఎస్ నేతలు ముందుకు సాగారు. అన్ని పార్టీల వాళ్లు ర్యాలీలతో హోరెత్తించారు..గడపగడపకూ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ముఖ్యంగా మహిళలకు బొట్టుపెట్టి తమ పార్టీ విధానాలను వివరిస్తూ ఓట్లు అడగడం విశేషం. బిఆర్ఎస్ అగ్రనేతలైన కేటీఆర్, హరీశ్‌రావు ప్రచారపర్వాన్ని తమ భుజాన వేసుకున్నారు. కారుకు ఓటేసి మోసపూరిత కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని పిలుపునిస్తూ ముందుకుసాగారు. సిఎం రేవంత్ సహా మంత్రులు పలు చోట్ల ప్రచారంలో కనిపించారు. బిజెపిలో ఇద్దరు కేంద్రమంత్రులు బండి సంజయ్, కిష్ రెడ్డి, అధ్యక్షుడు రాంచంద్రరావు సహా ఎంపిలు, ఎమ్మెల్యేలు ప్రచారం చేపట్టారు. గతంలో ఎప్పుడూ లేనంతగా బిజెపి కూడా ప్రచారంలో దూకుడు ప్రదర్శించింది. బల్దియాల్లో జరిగిన ప్రచార సభల్లో పాల్గొన్నారు. కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి ఓటర్లతో మమేకమయ్యారు. మహిళలు, యువతతో ముచ్చటించి సమస్యలను తెలుసుకున్నారు. ప్రచార
ర్యాలీల్లో పాల్గొని క్యాడర్‌లో జోష్ నింపారు. అన్ని పార్టీలు మున్సిపాలిటీల వారీగా ఇచ్‌చార్జిలను నియమించి పక్కా ప్రణాళికతో క్యాంపెయిన్‌ను హోరెత్తించారు. ఈరాష్ట్రవ్యాప్తంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సభలకు జనం నుంచి మంచి స్పందన కనిపించింది. ఇప్పటికే అన్ని ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ సహా బీజేపీ, కాంగ్రెస్ అగ్రనేతలు తమ అభ్యర్థుల తరపున జోరుగా ప్రచారం చేపట్టారు. సోమవారం పలు జిల్లాల్లోని బల్దియాల్లో సుడిగాలి పర్యటనలు చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి పలు జిల్లాల్లోని మున్సిపాలిటీలను చుట్టేశారు. అలాగే మెజార్టీ మంత్రులు తమ నియోజకవర్గాల పరిధిలోని బల్దియాల్లోనే మకాంవేసి ఓట్లు అభ్యర్థించారు. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ సైతం పలు మున్సిపాలిటీల్లో ప్రచారం సాగించారు. మున్సిపల్ ప్రచారపర్వంలో బీజేపీ కూడా ముందంజలో ఉంది. ఆ పార్టీ అభ్యర్థుల తరపున కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి విస్తృతంగా ప్రచారం చేశారు. ఆ పార్టీ ఎంపీలు అర్వింద్, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, డీకే అరుణ తమ నియోజకవర్గాల పరిధిలోని మున్సిపాలిటీలను చుట్టేశారు. సంకల్ప యాత్రల పేరిట ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పార్టీ మహామహులు ప్రచారం సాగించారు.

# మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

ఖమ్మం, నేటిధాత్రి:
మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశానవాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నా మని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్-టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది శూన్యం




సిద్దిపేట, నేటిఓటధాత్రి:
రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే విమర్శించారు. 420 హామీలు ఇచ్చి ఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేశారని మండిపడ్డారు. మెదక్ రావాలంటే రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందని హరీశ్‌రావు అన్నారు. అన్ని జిల్లాలు తిరుగుతున్న రేవంత్ రెడ్డి ఉమ్మడి మెదక్‌కు వచ్చేందుకు ముఖం లేదని విమర్శించారు. ఇక్కడ హరీశ్‌రావు ఉన్నాడని భయపడుతున్నాడని తెలిపారు. మహిళలకు ఫ్రీ బస్సు ఇచ్చారు.. కానీ రేవంత్ పాలన అంత తుస్సే అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీలో హరీశ్‌రావు పర్యటించారు. చెల్లాపూర్ వార్డులో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణను తెచ్చిన కేసీఆర్‌ను రేవంత్ తిడుతున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చి అభివృద్ధి పథకాలు అమలు చేయడం కేసీఆర్ తప్పా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్‌ను తిడితే ఓట్లు రావని.. పథకాలు అమలు చేస్తే వస్తాయని హితవుపలికారు. బూతులు మాట్లాడే రేవంత్‌కు పోలింగ్ బూత్‌లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పంద్రాగస్టుకల్లా రుణమాఫీ పూర్తి చేస్తానని దేవుళ్లపై రేవంత్ రెడ్డి ఒట్లు పెట్టిండని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, గ్యారంటీలు, గారడీలపై మెదక్ ప్రజలు నిలదీస్తారని ఇటువైపు చూడటం లేదని పేర్కొన్నారు. మెదక్‌లో రేవంత్ రెడ్డి ఒక్క వార్డులో కూడా గెలవడని తెలిపారు. రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ లేదు కానీ.. స్కామ్ క్యాలెండర్ అయితే ఇచ్చిండని విమర్శించారు. ప్రతి నెల ఏదో ఒక కుంభకోణం తెరపైకి తీసుకొచ్చాడని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి సురుకుపెట్టాలని అన్నారు. దుబ్బాక ఓటర్ల
దెబ్బకు రేవంత్ రెడ్డికి దిమ్మ తిరగాలని అన్నారు. అలా కాకుండా కాంగ్రెస్‌కే ఓటేస్తే.. పథకాలు ఎగబెట్టినా నాకే ఓట్లు వేశారని రేవంత్ రెడ్డి అంటారని తెలిపారు. దుబ్బాకలో కాంగ్రెస్ ఏదైనా అభివృద్ధి చేస్తే చూపించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో డబ్బులు పంచి గెలవాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడని తెలిపారు. కేసీఆర్ ఇచ్చిన పథకాలు, అభివృద్ధితో పోలిస్తే ఈ డబ్బులు ఎంత అని ప్రశ్నించారు. దుబ్బాకలో బడి కట్టింది.. గుడి కట్టింది.. ఆస్పత్రి కట్టింది కేసీఆర్ అని గుర్తుచేశారు. రెండేళ్లలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. దుబ్బాకను ఇంకా అభివృద్ధి చేసే బాధ్యత తమదేనని హామీ ఇచ్చారు. ఆరు గ్యారంటీలు అమలు కావాలంటే రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి నోరు విప్పితే బూతులు తప్ప మంచిమాట రాదని అన్నారు. కేసీఆర్ హయాంలో భూముల విలువ పెరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక భూముల ధరలు తగ్గడమే కాదు.. తెలంగాణ ప్రతిష్ట కూడా దిగజారిందని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి చేతిలో మోసపోని మనిషే లేడని పేర్కొన్నారు. హామీలు, గ్యారంటీల పేరుతో మోసం చేసి కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చారని విమర్శించారు. తెలంగాణ భవిష్యత్ గురించి ఆలోచించి ఓటేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డికి చురుకు తగిలితేనే పథకాలు అమలవుతాయని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

# ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి చేస్తా 22వ వార్డు అభ్యర్థి మొహమ్మద్ అబ్దుల్ ముర్తజ




**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ పట్టణంలో, మీ విలువైన ఓటును 22వ వార్డు అభ్యర్థి మొహమ్మద్ అబ్దుల్ ముర్తజ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి, చోటు కల్పించాలని. అభివృద్ధికి బాటలు వేసి వార్డు ప్రజల రుణం తీర్చుకుంటానని పట్టణంలోని, 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి, మొహమ్మద్ అబ్దుల్ ముర్తజ కోసం ఆదివారం సాయంత్రం జహీరాబాద్ సీనియర్ నాయకులు షేక్ ఫరీద్ బీఆర్ఎస్ నాయకులు. ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మున్సిపాలిటీని గతంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేసిందని, కాలువ నిర్మాణాలు, రహదారుల ద్వారా సమస్యలు తీర్చిందని గుర్తు చేశారు. భవిష్యత్తులోను, కోట్లాది రూపాయలు వార్డుల వారిగా వెచ్చించి అభివృద్ధి పనులు చేసేందుకు, మొహమ్మద్ అబ్దుల్ ముర్తజ సిద్ధంగా ఉన్నారని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఇంటింటి ప్రచారానికి మంచి ఆదరణ వస్తుంది. ఎక్కడికి వెళ్లినా మహిళా ఓటర్లు సానుకూలంగా స్పందిస్తున్నారని వెల్లడించారు.

# జహీరాబాద్ అభివృద్ధి ఎంఐఎం పార్టీతో సాధ్యం




▶▶ప్రచారంలో దూసుకుపోతున్న ఎంఐఎం పార్టీ

▶▶బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ నియోజకవర్గం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం భాగంగా సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ కార్వాన్ ఎమ్మెల్యే పల్సర్ మోహియోద్దీన్ అధ్యక్షులు అత్తర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభలో బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలుపరచడంలో కాంగ్రెస్ పార్టీ . పూర్తిగా విఫలమైందని బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఈద్గా మైదానంలో వద్ద, మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన సమావేశాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో లో బీజేపీ కేవలం కుల మతాల డి మధ్య చిచ్చులు పెట్టి ఓట్లను దండుకొని దేశంలో శాంతి పద్ధతులకు భంగం వాటిల్లో విధంగా పనిచేస్తుందని అన్నారు. ఎవరైనా తప్పుడు ఆలోచనతో బీజేపీకి మరియు కాంగ్రెస్ టిఆర్ఎస్ ఓటు వేస్తే ఆ ఓటు మురుగునీటి కాలువలు వేసినట్టేనని అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి ఏఐఎంఐఎం పార్టీ కృషి చేస్తుందన్నారు జహీరాబాద్ ప్రాంత అభివృద్ధికి మోకాళ్ళ అడ్డు వేసిందన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం హజ్ హౌస్, స్మశాన వాటిక స్థలం,షాది ఖానాలకు కోట్ల రూపాయలు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అనంతరం వాటన్నిటిని రద్దు చేసిందని విమర్శించారు. హిందూ ముస్లింలు రెండు కండ్ల లాంటి వాళ్లు తమరి పూర్తిగా లౌకిక పార్టీ అన్నారు.తమ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించక పోతే అభివృద్ధి కోసం నిధులివ్వమని, ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు ఇవ్వమని కాంగ్రెస్ నాయకులు బెదిరిస్తున్నారని, నిధుల కోసం, ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల కోసం తాము కొట్లాడి నిధులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. బి ఆర్ ఎస్ అభ్యర్థుల ను గెలిపించి కాంగ్రెస్ పార్టీ కి, రేవంత్ రెడ్డి కి బుద్ధి చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతుంటే ఆయన బాష విని పిల్లలు పాడవుతారని, ఇళ్లలో పెద్దలు ఛానల్ మార్చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇటీ ప్రచార భాగంలో గౌరీ సహబ్ జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ రఫీ ఝరాసంగం మండల అధ్యక్షులు షైక్ రబ్బానీ కృష్ణాపుర్ అధ్యక్షులు యునుస్ దిగ్వాల్ అధ్యక్షులు వాజీత్ షాకపూర్ అధ్యక్షులు పటేల్ మరియు నాయకులు కార్యకర్తలు కౌన్సిలర్లు పాల్గొన్నారు,

# జహీరాబాద్‌లో ఇంటింటికి ప్రచారం ఒవైసీ సందర్శిస్తూ,

▶▶మజ్లిస్ అభ్యర్థులను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

**జహీరాబాద్, నేటిధాత్రి:**



జహీరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు మరియు హైదరాబాద్ పార్లమెంటు సభ్యుడు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ, మజ్లిస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేశారు. బారిస్టర్ ఒవైసీ ఇంటింటికీ వెళ్లి మజ్లిస్‌కు అనుకూలంగా తమ ఓట్లను ఉపయోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా, మజ్లిస్ జహీరాబాద్ అధ్యక్షుడు కార్వాన్, అసెంబ్లీ సభ్యుడు శ్రీ కౌసర్ మొహియుద్దీన్, మజ్లిస్ అభ్యర్థులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. మజ్లిస్ అధ్యక్షుడు బారిస్టర్ ఒవైసీకి ప్రజలు ఘన స్వాగతం పలికారు. యువకులు బారిస్టర్ ఒవైసీని చూసేందుకు పరుగులు తీస్తున్నారు. "చూడు, చూడు, ఎవరు వచ్చారు, సింహం, సింహం, సింహం" అనే నినాదాలు కూడా ప్రజలు వినిపించారు. ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు మరియు హైదరాబాద్ పార్లమెంటు సభ్యుడు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ, మార్పు, అభివృద్ధి, న్యాయం మరియు శాంతిభద్రతల నిర్వహణ కోసం మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అభ్యర్థులందరినీ గాలిపటం గుర్తుకు ఓటు వేయడం ద్వారా విజయవంతం చేయాలని జహీరాబాద్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. దేశంలో ఉన్నత వర్గాలు నష్టపోయే వాతావరణం ఏర్పడిందని, జాతీయ మీడియా కూడా దీనిపై నిరంతరం విశ్లేషణ ద్వారా వ్యాఖ్యానిస్తోందని ఆయన అన్నారు. యూజీసీ రెగ్యులరైజేషన్ కు వ్యతిరేకంగా ఆయన ప్రచారం కొనసాగించారు, దీని ఫలితంగా సుప్రీంకోర్టు ఆ ఉత్తర్వును నిలిపివేయాలని నిర్ణయించింది. తెలంగాణలో 7 మంది బీజేపీ ఎంపీలు ఎన్నికైనప్పుడు యూజీసీ రెగ్యులరైజేషన్ ఎలా ఆగిపోయిందని ఆయన బీసీ విభాగాలైన మునావర్ కా పోస్సేను అడిగారు. బీజేపీ వెనుకబడిన వర్గాలను కాదు, ఉన్నత వర్గాలను ప్రేమిస్తుందని దళితులు, వెనుకబడిన వర్గాలు పరిగణించాలి. ఇదే పరిస్థితి కొనసాగితే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కూడా నిలిపివేయబడుతుందని ఆయన అన్నారు. బీజేపీ పాలిత 6 రాష్ట్రాలు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్, ఒడిశా, మహారాష్ట్రలలో 80% ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని ఆయన అన్నారు. మియాన్ ఆటో రిక్షా డ్రైవర్ ఐదు రూపాయలు ఉంటే నాలుగు రూపాయలు మాత్రమే చెల్లించాలని ముస్లింలకు వ్యతిరేకంగా అస్సాం ముఖ్యమంత్రి హేమంతు బిశ్వ శర్మ చేసిన ప్రకటన అత్యంత ద్వేషపూరితమైనది, ఖండించదగినది మరియు ప్రజలను అవమానించడం అని ఆయన అన్నారు. ఫిబ్రవరి 11వ తేదీ తెల్లవారుజామున మజ్లిస్ ఎన్నికల గుర్తు అయిన కైట్ పై తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని, మజ్లిస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి శాంతి కళ్యాణం వైభవంగా నిర్వహణ

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ నియోజకవర్గంలోని మహేంద్ర కాలనీలో ఉన్న శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో 24వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీవారి శాంతి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన పూజారులచే జరిగిన ఈ కళ్యాణానికి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ కమిటీ పటిష్టమైన ఏర్పాట్లు చేయగా, మహిళా భక్తుల కోలాటం, శ్రీవారి ఊరేగింపు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.




# ప్రజలు ఆశీర్వదిస్తే సుభాష్ కాలనీ అభివృద్ధి చేస్తా



▶▶బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఆపిల్ బాల్

**భూపాలపల్లి, నేటిధాత్రి:** ప్రజలు నన్ను ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే సుభాష్ కాలనీ 29 వార్డు అభివృద్ధి చేస్తానని ఆపిల్ బాలు అన్నారు. మున్సిపాలిటీ సాధారణ ఎన్నికల్లో భాగంగా 29వార్డు బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి యాపిల్ బాల్ కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుభాష్ కాలనీ 29వ వార్డు ప్రజలు ఒక్కసారి నేను గతంలో ఓడిపోయాను రెండోసారి బిజెపి పార్టీ నుండి కమలం పువ్వు గుర్తుపై పోటీ చేస్తున్నాను కావున ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి మున్సిపాలిటీ కౌన్సిలర్ గా కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించగలరని మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను నేను గెలిచిన వెంటనే సుభాష్ కాలనీ సైడ్ డ్రైనేజీలు సిసి రోడ్లు వాటర్ సమస్య లేకుండా చేస్తాను అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కేటీఆర్ సభకు ర్యాలీగా బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా నేడు ప్రచారం చివరి రోజు కావడంతో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో భూపాలపల్లి అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ మీటింగ్ కు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హాజరైన నేపథ్యంలో 18వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి తిరుపతి ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీ ర్యాలీతో కార్నర్ మీటింగ్ కు కార్యకర్తలతో వెళ్లడం జరిగింది

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్




**భూపాలపల్లి, నేటిధాత్రి:** రేగొండ మండలం పొనగండ్ల గ్రామానికి చెందిన చిన్నారిపై జరిగిన అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురి చేసిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని మరియు వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అభం శుభం తెలియని చిన్నారిపై ఈ ఘటన జరగడం అత్యంత హేయమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే అన్నారు. నిందితులకు త్వరలోనే చట్టపరంగా కఠిన శిక్షపడేలా చూడాలని జిల్లా ఎస్పీకి సూచించారు.

# రాంపూర్ లో ఉపాధి హామీ పనులు ప్రారంభం



**నిజాంపేట, నేటిధాత్రి:** జాతీయ ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల పనులను నిజాంపేట మండలం రాంపూర్ గ్రామ సర్పంచ్ పొన్నబోయిన ప్రవీణ్, కార్యదర్శి చంద్ర హాస్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వందరోజుల కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ఈ పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. నిరుపేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సతీష్ గౌడ్, దుర్గారావు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షాక్ తో రైతుకు గాయాలు



గ్రామస్తుల ధర్నా

**నిజాంపేట, నేటిధాత్రి:** ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుల విషయంలో అధికారుల నిర్లక్ష్యం ఒక రైతు ప్రాణాల మీదకు తెచ్చింది. రజాక్ పల్లి గ్రామానికి చెందిన వోజ్జ పరశు రాములు విద్యుత్ షాక్ కు గురవడంతో రెండు చేతులు కాలిపోయాయి. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు కదిలేది లేదని తెగేసి చెప్పారు.

# న్యాయం ప్రకారమే నష్టపరిహారం అందుకున్నాం.

▶▶మా భూముల పై ఉన్నతాధికారులు పూర్తి విచారణ చేసిన తర్వాతే పరిహారం అందించారు. ▶▶మాపై ఇతరులు చేస్తున్న ఆరోపణలు నిర్ధారమైనవి కావు.

▶▶చిలేపల్లి తండా మహిళా రైతు గేనీ బాయ్..

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని జరా సంఘం, న్యాల్కల్ మండలాల పరిధిలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ పెట్టుబడుల ఉత్పాదక మండలి (నిమ్జ్ ) ఏర్పాటుకు 2012లో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. కాలుష్య రైతు పరిశ్రమలు ఏర్పాటు చేసి ఇక్కడ యువతకు ఉద్యోగాలు కల్పించడం లక్ష్యం. అందులో భాగంగా కేంద్రం ఆదేశాల ప్రకారం 12635 ఎకరాల ప్రభుత్వ, అసైన్ పట్టా భూములు సేకరించడానికి అధికారులు నిర్ణయించారు. ఇప్పటివరకు 7,500 ఎకరాల పైచిలుకు భూములను రైతుల నుంచి సేకరించి నష్టపరిహారం అందజేశారు. నిమ్జ్ భూ సేకరణలో భాగంగా చీలపల్లి తాండ పరిధిలోని సర్వే నంబర్ 151 లో ఆరుగురు రైతుల పైన 20.33 ఎకరాల భూమి ఉంది. ఇట్టి భూమి రికార్డులలో ప్రభుత్వ భూమిగా నమోదు చేసుకుంటూ వచ్చారు అధికారులు. 2012 నుంచి 20.33 గుంటల భూమి ఆన్లైన్లో ప్రభుత్వ భూమిగా నమోదయింది. ఇట్టి భూమిలో ఆరుగురు రైతులు గత 30 సంవత్సరాల నుండి కబ్జాలో ఉండి పంటలు పండించుకుంటూ తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు.



నిమ్జ్ భూసేకరణ లో భాగంగా ఇట్టి భూమి నష్టపరిహారం అధికారులు మాకు ఇవ్వలేదు. ఇట్టి విషయంపై మేము తెలంగాణ హైకోర్టుకు అప్పీలు చేసినాము.. నిమ్జ్ డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ గారు మా యొక్క కేసును వాపు తీసుకున్నచో నష్టపరిహారం ఇస్తామని తెలిపినారు. తెలంగాణ హైకోర్టులో ఇట్టి కేసును 119/ 2012 కేసును మేము విత్ డ్రా చేసుకున్నాము. ఇటి కేసు విత్ డ్రా చేసుకున్నట్లు జూన్/ 7 /2024లో కేసును రాజీ కుదుర్చుకున్నట్లు నిమ్జ్ ప్రత్యేక అధికారులకు సమర్పించిన తదుపరి వారు విచారణ వారు పూర్తి దర్యాప్తు చేసిన అనంతరం మాకు నష్టపరిహారం అందజేశారని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా కోర్టుల చుట్టూ తిరిగి కేసుల నుండి రాజీ కుదుర్చుకున్న తర్వాత నిమ్జ్ అధికారులు ఇట్టి సర్వే నంబర్ భూములపై పూర్తి విచారణ చేసిన తర్వాత మాకు నష్టపరిహారం అందించారు. మా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు మా కుటుంబ సభ్యులపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారు. అసత్యపు ఆరోపణలపై మా కుటుంబ సభ్యులం ముక్తకంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నాం. మాకు ప్రభుత్వ అధికారులు పూర్తి విచారణ అనంతరం మాకు నష్టపరిహారం అందజేశారు. ఈ విషయంలో కొందరు కావాలని మాపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారు. ప్రస్తుతం డబ్బులకు ఆశపడి ఇతరులు చెప్పుడు మాటలు విని మమ్మల్ని వ్యక్తిగతంగా ఇబ్బందులకు గురి చేయడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. వీరి ఆరోపణలు నిరాధారణమైనవి కావు. ఈ సమావేశంలో జాదవ్ ధర్మీబాయి, సుమిత్ర బాయ్, మోతి బాయ్ , రేఖ భాయ్, సావిత్రిబాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం మీదనే ఆశలు

▶▶గతంలో వ్యాపారాలతో కలకలలాడిన పరకాల నేడు కలతప్పింది

▶▶బేరాలకోసం చిరు వ్యాపారుల ఎదురుచూపులు

**పరకాల, నేటిధాత్రి:**




ఒకప్పుడు వ్యాపార సందడితో కలకలలాడిన పరకాల పట్టణం నేడు నిశ్శబ్దంగా కనిపిస్తోంది. రద్దీగా ఉండే చిరు వ్యాపారాల స్థలాలు, ప్రాంతాలు ఇప్పుడు కస్టమర్ల లేమితో వెలవెలబోతున్నాయి. గతంలో ఉదయం నుంచి రాత్రి వరకు కొనుగోళ్లతో కళకళలాడిన దుకాణాలు, చిరు వ్యాపారాలు ప్రస్తుతం గిరాకీ కోసం ఎదురుచూసే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా కూరగాయలు, పండ్లు, దుస్తులు విక్రయాలు గణనీయంగా



పడిపోయాయి. చిరు వ్యాపారులు ఆదివారం మీదనే తమ ఆశలను నిలిపారు. వారంతా గిరాకీ లేక ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఆదివారం వచ్చే బేరాలే తమకు కొంత ఊరటనిస్తాయనే నమ్మకంతో ఎదురుచూస్తున్నారు. పరకాల మార్కెట్, బస్టాండ్ ప్రాంతాలు, ప్రధాన రహదారుల వెంట ఉన్న దుకాణాల్లో కస్టమర్లు తగ్గిపోవడం వ్యాపారుల ఆందోళనను పెంచుతోందని చెప్పవచ్చు ఆదివారం సెలవు కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పట్టణానికి రావడం, కుటుంబాలతో కొనుగోళ్లకు రావడం వల్ల కొంతమేర వ్యాపారం మెరుగుపడుతుందనే కాస్త ఆశ వ్యాపారుల్లో కనిపిస్తోంది. ఈ ఒక్క రోజైనా లాభం వస్తే వచ్చే వారం గడవడానికి తోడ్పడుతుందనే భావనతో వారు ఎదురు చూస్తున్నారు. పరిస్థితి మారి పాత రోజుల సందడి మళ్లీ తిరిగి రావాలని వ్యాపార వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. ఆదివారం వంటి సెలవు రోజులలో మాత్రమే కొంతమేర ఊరట లభిస్తోందని చిరు వ్యాపారులు అంటున్నారు.

# 10వ వార్డులో పిట్ట స్వప్న దేవేందర్ గెలుపు ప్రచారం

ఆపదలో ముందుండే వ్యక్తి స్వప్న దేవేందర్

**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలోని మాదారం కాలనిలో నిరుపేద కుటుంబానికి చెందిన గూడెల్లి మల్లమ్మ కాన్సర్ వ్యాధితో బాధపడుతుంది. పేద కుటుంబం కావడంతో ఆసుపత్రి ఖర్చులకు కూడా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న 10వార్డ్ బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి పిట్ట స్వప్న-దేవేందర్ భాధిత కుటుంబాన్ని ఆదుకున్నారు. ఎన్నికల వేల ఓటర్లను వల వేసుకోవడానికి మధ్యం మాంసం పంపిణి చేస్తున్న నాయకులను చూసాం కానీ గెలుపోటములు లెక్క చేయకుండా పేద కుటుంబాలను ఆదుకునే మహోత్తర కార్యక్రమాలు చేస్తున్న స్వప్న -దేవేందర్



లాంటి నాయకులను చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాయకుడంటే ప్రజలకు సేవ చేసే వాడై ఉండాలని కాలనీ వాసులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజలు మాకు అవకాశం ఇస్తే 10వార్డ్ అభివృద్ధితో పాటు, ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని నిత్యం ప్రజల మధ్యే ఉంటామని హామీ ఇచ్చారు. భేశాజ్వలాలకు పోకుండా కుల మతాలకు అతీతంగా ప్రజా సేవకు అంకితం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు శ్యామ్, చెరుకు సుధాకర్, బుస్స చిన్న భద్రయ్య, మంద సదానందం, గూడెల్లి దశరధం, గూడెల్లి రాజా రమేష్, మంద నాగరాజు, కోగిల శ్యామ్, కాలనీ వాసులు గూడెల్లి శివకుమార్, కొమురయ్య, సరోజన తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి

**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి నియోజకవర్గంలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి 33 వ వార్డులో 12 సంవత్సరాల పాటు ఉన్నారని వనపర్తి లోనే చదువుకున్నారని ఆయన పేర్కొన్నారు 33 వ వార్డు కౌన్సిలర్ గా ఎస్ ఎల్ ఎన్ మాధవి రమేష్ ను అత్యధిక మెజార్టీతో వార్డు ప్రజలు ఆర్యవైశ్యులు ఎస్ ఎల్ ఎన్ రమేష్ మాధవిని గెలిపించసాలని కోరారు వనపర్తి పెబ్బేరు లో అన్ని వార్డు లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే మెగా రెడ్డి విజ్ఞప్తి చేశారు 33 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్ ఎల్ ఎన్ మాధవి రమేష్ ను గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో మాధవికి సుమిచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే చెప్పారు వనపర్తి ఆర్యవైశ్యులు ఏదైనా సమస్య వస్తే తనకు నేరుగా సంప్రదించాలని కోరారు 33 వ వార్డులో సీసీ రోడ్స్ నూతన డ్రైన్స్




శ్రీ వెంకటేశ్వర దేవాలయానికి నిధులు ఇచ్చామని ఆయన పేర్కొన్నారు వనపర్తి ఆర్యవైశ్యులు ఎమ్మెల్యే ఎన్నికల్లో తనను ఆశీర్వదించా రని అన్నారు అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఆర్యవైశ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎస్ ఎల్ ఎన్ రమేష్ మాధవి మాట్లాడుతూ 33 వ వార్డులో ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇల్లు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ రేషన్ కార్డ్స్ ప్రభుత్వం ద్వారా రుణాలు ఇప్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారములో ఉన్నదని పూర్తిగా వారి సహకారం తో అభివృద్ధి చేస్తామని చేస్తానని ఎస్ ఎల్ ఎన్ రమేష్ మాధవి ప్రజలకు హామీ ఇచ్చారు

# అవని ఎలైట్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి...

**తిరుపతి, నేటిధాత్రి:** నగరంలోని ప్రముఖ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన "అవని ఎలైట్" రెస్టారెంట్ ను తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి సోమవారం ఘనంగా ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం తుడా చైర్మన్ రెస్టారెంట్ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతికి వచ్చే భక్తులకు, స్థానిక ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించేలా ఇలాంటి ఆధునిక రెస్టారెంట్లు అందుబాటులోకి రావడం శుభపరిణామమన్నారు. కస్టమర్ల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రమైన వాతావరణంలో, నాణ్యమైన వంటకాలను అందించాలని రెస్టారెంట్ నిర్వాహకులకు ఆయన సూచించారు. తిరుపతి నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, పర్యాటక రంగం విస్తరిస్తున్న తరుణంలో ఇలాంటి స్టార్



హోటల్ స్థాయి సౌకర్యాలు కలిగిన రెస్టారెంట్లు నగరానికి అదనపు ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఇంటీరియర్ డిజైన్, ఆహ్లాదకరమైన వాతావరణంతో రెస్టారెంట్‌ను తీర్చిదిద్దినందుకు యాజమాన్యాన్ని అభినందిస్తూ, వ్యాపార పరంగా వారు మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. అంతకముందు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కి సాదర స్వాగతం పలికిన యాజమాన్యం, తమ రెస్టారెంట్‌లో అన్ని రకాల సౌత్ ఇండియన్, నార్త్ ఇండియన్ మరియు చైనీస్ వంటకాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ హ్యాండీక్రాఫ్ట్స్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తెదేపా తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు యశ్వంత్ రెడ్డి, తెదేపా సీనియర్ నాయకుడు పాతగుంట విజయబాబు, ఆర్ సి మునికృష్ణ, రెస్టారెంట్ నిర్వాహకులు, స్థానిక కూటమి నాయకులు, మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు...

# ఆగిఉన్న కారు దూసుకొచ్చి పలువురికి గాయాలు

▶▶ప్రమాదంలో ముగ్గురికి కాళ్ళు విరిగి, ▶▶మరో ఇద్దరికీ వెన్నెముకకు గాయాలయ్యాయి ▶▶క్షతగాత్రులను పరామర్శించిన దేవర సమతారెడ్డి ▶▶ఆగిరెడ్డి, మంగలి బాల్ రాజ్



**చేవెళ్ల, నేటిధాత్రి:** ఆగి ఉన్న కారు బ్రేక్ ఫెయిల్ అయ్యి వ్యక్తులపైకి దూసుకొచ్చి పలువురికి తీవ్ర గాయాలయిన సంఘటన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ పట్టణకేంద్రంలో చోటుచేసుకుంది. చేవెళ్ల మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 17వ వార్డులోని రంగారెడ్డి కాలనీలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న వార్డు ప్రజలు , ప్రచారం ముగించుకుని సీపీఐ కాలనీలో ఏర్పాటుచేసిన టెంటు వద్ద భోజనాలు చేసేందుకు వచ్చి, ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముందు సేద తీరుతున్నారు. అదే సమయంలో హైద్రాబాద్ కు చెందిన టా 09ఖీజె0024 (మహీంద్రా థార్) కారు వ్యక్తి రెవెన్యూ కార్యాలయానికి భూమి రిజిస్ట్రేషన్ కు వచ్చి జనాలకు దగ్గరగా హడావుడిగా కారును నిలిపి వెళ్లిపోయారు. కంగారులో హ్యాండ్ బ్రేక్ వేయటం మర్చిపోవటంతో కారు నెమ్మదిగా కదులుతూ పక్కనే భగత్ సింగ్ కాలనీకి చెందిన ఒడ్డె జంగమ్మ, మంగలి సరస్వతి, గుండాల మంగమ్మ, సన్నాయిల జయమ్మ, ఒడ్డె రాములమ్మ (70)లపైకి దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో ఒడ్డె జంగమ్మ (60) మంగలి సరస్వతి (26)గుండాల మంగమ్మ (60) కు కాలు విరిగాయి. రాములమ్మ, జయమ్మ (62) లకు నడుముకు,వెన్నుకకు గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి త్వరలించారు.

▶▶**క్షతగాత్రులను పరామర్శించిన దేవర సమతారెడ్డి...** చేవెళ్లలో జరిగిన కారు ప్రమాదం ఘటన తెలుసుకున్న చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ కాంగ్రెస్ అభ్యర్థి దేవర సమతా వెంకట్ రెడ్డి, చేవెళ్ల పిసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, బండారి ఆగిరెడ్డి, మాజీ ఎంపిపి మంగలి బాల్ రాజ్, విషయం తెలియగానే హుటా హుటిన ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించి గాయపడిన వారిని పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రులను పరామర్శించిన వారిలో మంగలి యాదగిరి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, 17 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మూడవత్ క్రిష్ణ నాయక్, నాయకులు అతెల్లి రవీందర్ రెడ్డి, బేగరి శ్రీనివాస్,పలువురు ఉన్నారు.

# ప్రజా సేవకే నా జీవితం అంకితం.. మామయ్య గారి బాటలోనే నా ప్రయాణం

▶▶రంజోల్ మాజీ సర్పంచ్ ఆశయ సాధనలో 'అమ్ముల మధులత'.. 'ఎయిర్ కండిషనర్' గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

▶▶ పేదల కష్టాలు తెలిసిన కుటుంబం మాది.. 5వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా!




**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల సమరంలో 5వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన అమ్ముల మధులత తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. తన అజెండాను, వార్డు అభివృద్ధిపై తనకున్న దూరదృష్టిని ప్రజలకు వివరించారు. సేవాయే పునాది – మామయ్య ఆశయమే నా మార్గం గతంలో రంజోల్ గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు, తన మామయ్య గారు కొన్ని దశాబ్దాల పాటు సర్పంచ్‌గా సేవలందించారని అమ్ముల మధులత గుర్తు చేశారు. ఆ సమయంలో ఆయన అనేక మంది పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడమే కాకుండా, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలిచారని ఆమె పేర్కొన్నారు. "మా మామయ్య గారి హయాంలో జరిగిన అభివృద్ధి, ఆయన చూపిన సేవా మార్గమే నాకు స్ఫూర్తి. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని, నేడు నేను మీ ముందుకు స్వతంత్ర అభ్యర్థిగా వచ్చాను," అని మధులత తెలిపారు. ఇంటి వద్దకే పాలన – అర్హులకే పథకాలు ప్రజలు గెలిపిస్తే వార్డులో ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను అందుబాటులో ఉంటానని ఆమె హామీ ఇచ్చారు. కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా, నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటానని చెప్పారు. "ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకం నిజమైన అర్హులకే అందేలా చూడటమే నా ప్రథమ లక్ష్యం. వార్డులోని ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా, అవసరం ఉన్నవారి ఇంటి వద్దకే వెళ్లి సాయం చేసేలా నా పాలన ఉంటుంది," అని ఆమె స్పష్టం చేశారు. ఎయిర్ కండిషనర్ (గుర్తు) గుర్తుకే మీ ఓటు(ఫిబ్రవరి 11న) జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లందరూ విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని ఆమె కోరారు. బ్యాలెట్ పేపర్‌లో సీరియల్ నెంబర్ 4 వద్ద ఉన్న తన ఎన్నికల గుర్తు 'ఎయిర్ కండిషనర్' (గుర్తు జశీఅఅశీఅవతీ) పై ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. రాజకీయాలకు అతీతంగా, కేవలం సేవ చేయాలనే దృక్పథంతో వస్తున్న తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని వార్డు ప్రజలను ఆమె కోరారు.

# స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



▶▶21 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి, మాజీ చైర్ పర్సన్ జంగం కళ

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** స్థానిక 21వ వార్డ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని 21 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి, మాజీ చైర్ పర్సన్ జంగం కళ స్పష్టం చేశారు. 21 వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించగా ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. భగత్ సింగ్ నగర్ హట్స్ ఏరియాలో లో సింగరేణి ఖాళీ స్థలాల్లో పట్టాలు ,76 జీవో ద్వారా ఇళ్లపట్టాలు రానివారికి ఇళ్ల పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అన్ని వీధుల్లో రోడ్లు, డ్రైన్లు, సరైన మౌలిక వసతులు కల్పిస్తానని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి పూర్తిగా సహకారమందిస్తాం

▶▶అమ్మవారిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్..



**తిరుపతి, నేటిధాత్రి:** శ్రీ తాతయ్య గుంట ఆలయ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తెలిపారు. ఆదివారం శ్రీ తాతయ్య గుంట గంగమ్మ అమ్మవారిని మాధవ్ దర్శించుకున్నారు. మాధవ్ తో పాటు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, దయాకర్ రెడ్డి, వరప్రసాద్ ఆ పార్టీ నాయకులతో కలిసి గంగమ్మ ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయం వద్ద చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, శాప్ చైర్మన్ రవి నాయుడు ఆలయ పాలకవర్గ సభ్యులు ఘన స్వాగతం పలికారు. మాధవ్ తో పాటు ఆ పార్టీ నాయకులకు అమ్మవారి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లను చైర్మన్ దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం వారికి అమ్మవారి శాలువాతో సత్కరించి పసుపు, కుంకుమ తీర్థ ప్రసాదాలను ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్, శాప్ చైర్మన్ రవి నాయుడు లు అందజేశారు.

# ప్రజల తీర్పు స్పష్టం, కోహిర్ మునిసిపాలిటీ కైవసమే లక్ష్యం


▶▶మునిసిపల్ ఎన్నికల ప్రచార భారీ ర్యాలీలో మరియు కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నా...... ▶▶మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్

**జహీరాబాద్, నేటిధాత్రి:** కోహిర్ పట్టణంలోని మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ బైక్ ర్యాలీతో ప్రారంభమై 16 వార్డుల అభ్యర్థులకు మద్ధతుగా బీదర్ బేస్ వద్ద నిర్వహించిన రోడ్ షోలో పాల్గొనడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు డా॥ఏ.చంద్రశేఖర్ మాట్లాడుతూ 10 ఏండ్ల బి.ఆర్.స్ పాలనలో కోహిర్ పట్టణం ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదు, ఎ బస్తీకి కి వెళ్లినా ఆ ప్రాంత ప్రజల బాధలు వర్ణనాతీతం,ఒక్కరు కూడా వారి పాలనలో వారిని పట్టించుకున్నా పాపాన పోలేదు. అందుకని మీకు మాట ఇస్తున్నాం మన పార్టీ ప్రకటించిన 16 వార్డు సభ్యులను మీరు ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధిని మీ ముందుకు



తీసుకువచ్చి గెలిచిన సభ్యులతో పని చెప్పించే బాధ్యత నాది. అందుకని రాష్ట్రంలో ప్రజా పాలన రేవంత్ రెడ్డి గారి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు అనేక సంక్షేమా పథకాలు అమలుఅవుతున్నాయి.. ఈ అభివృద్ధి పరంపర ఇలాగే కొనసాగలంటే అధికార పార్టీకి ఓటు వేసి కోహిర్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఓటర్లను కోరడం జరిగింది. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శంషీర్ , ఆత్మ కమిటీ చైర్మన్ రామ లింగారెడ్డి, హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫాసియోద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్షద్ అలీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్,16 వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కోహిర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# వివాహా వలిమా వేడుకల్లో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం..



**జహీరాబాద్, నేటిధాత్రి:** న్యాల్ కల్ మండలం ముంగి చౌరస్తా యస్.ఆర్.కె. ఫంక్షన్ హాల్ లో జరిగన ఝరాసంఘం మండలం గంగాపూర్ గ్రామం మహ్మద్ బాబు మియా కుమారుని వివాహా వలిమా వేడుకల్లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వై.తరుణ్, మాజీ సర్పంచ్ శివరాజ్ పాటిల్,శేఖర్,యస్.గోపాల్,శ్రీకాంత్,నబిసాబ్,మల్ శెట్టి,చెంగల్ జైపాల్,ఉమేష్, శ్రీనివాస్ రెడ్డి,సంగన్న, మోహిజ్,సంగోబా తదితరులు పాల్గొన్నారు

# నాగబంది యాదగిరి ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తూడి



**వనపర్తి, నేటిధాత్రి:** ఆర్యవైశ్య సంఘము గౌరవ అధ్యక్షుడు నాగబంది యాదగిరి ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి పరామర్శించారు ఈమేరకు త్వరగా కోలుకుని ఆర్యవైశ్య ల కు ప్రజలకు సేవలు అందించాలని ఎమ్మెల్యే కోరారు 33 వార్డుల లో కాంగ్రెస్ అభ్యర్థలను గెలిపించాలని యాదగిరి ని ఎమ్మెల్యే కోరారు నాగబంది కుటుంబ సభ్యులు కమలమ్మ గీత శ్రీను కు ఎమ్మెల్యే మేగారెడ్డి ధైర్యం కల్పించారు

# నాగుర్ల కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**నడికూడ, నేటిధాత్రి:** ఫర్టిలైజర్ రాష్ట్ర అధ్యక్షుడి గా ఇటీవలె నూతనంగా ఏకగ్రీవం గా ఎన్నికైన నాగుర్ల వెంకటేశ్వర్ల కు పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపిన నడికూడ ఆరె సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు లోకటి నాగేష్,వాంకె రాజు, నారగాని రాజేష్ తదితరులు ఉన్నారు.

# కొత్తకోట లో బీ ఆర్ ఎస్ ప్రచారంలో మాజీ ఎంపీ రావుల



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థుల తరుపున మాజీ ఎంపీ రావు ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు చేసినమాజీ ఎమ్మెల్యే, మాజీ రావుల చంద్రశేఖర్ రె డ్డి వెంట మాజీ ఎంపీపీ గుంతమౌనిక మల్లేష్ బీ ఆర్ ఎస్ నేతలు ఉన్నారు

# తాళ్లూరి సుందర్ రావు కుటుంబాన్ని పరామర్శించిన సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి టోనీ.

**కారేపల్లి, నేటిధాత్రి:** ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రం లోని అంబేద్కర్ నగర్ కాలనీలో నివసిస్తున్న తాళ్ళూరి సుందర్ రావు ఇటీవల అనారోగ్యతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి సర్పంచ్ మెదరి టోని సుందర్ రావు కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని నేను మికు ఎల్లవెళల అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది. వారి దశాదిన కార్యక్రమానికి వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు 50 కేజీల బియ్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ




కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ కాలనీ యూత్ దామెర్ల నాగి వడ్ల కొండ సాంబా చికుర్తి రమేష్ చికుర్తి లవన్ ఆదెర్ల రాములు చిలుముల కమలాకర్ తాళ్ళూరి రాజా తాళ్ళూరి రాజు కాకాటి సాయి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మిత్రపక్షాల కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించండి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**భూపాలపల్లి, నేటిధాత్రి:** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులల్లో సీపీఐ సీపీఐ(యం) పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సోతుకు ప్రవీణ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించండి అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ సిపిఐ సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిపించండి పట్టణాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి పట్టణ అభివృద్ధి కోసం అనేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తాను మీ అందరికీ ఒకటే విజ్ఞప్తి కాంగ్రెస్ సిపిఐ సిపిఎం పార్టీలు బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించండి మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ ఎర్రబెల్లి వరదరాజేశ్వర్ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజుకుమార్, సీపీఐ(యం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, ముఖ్య నాయకులు ఆయా వార్డుల ఎన్నికల ఇంచార్జీ లతో కలిసి ఎన్నికల ప్రచారంను నిర్వహించారు.

# డీఎస్పీ అభ్యర్థి బొట్ల సంధ్య భాస్కర్ ఇంటింటా ప్రచారం

**పరకాల, నేటిధాత్రి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి బొట్ల సంధ్య భాస్కర్ 18వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ వార్డులో అభివృద్ధి శూన్యమని వార్డులో సరైన డ్రైనేజీ లేదు ప్రభుత్వ పతాకాలు ప్రజలకి అందటం లేదని ఎన్నికలు అంటే పార్టీలకి పార్టీల కి మధ్య పోటీ కాదు పేదలకి ధనవంతుల కి మధ్య పోటీ జరుగుతుందన్నారు.

ఈరోజు కాంగ్రెస్,బిఆర్ఎస్,బీజేపీ అగ్రకులపార్టీలు పేదప్రజలపై విచ్చలవిడిగా డబ్బులు పంచి అభివృద్ధికి అడ్డుకట్ట వేసి మోసం చేయడమే అజెండా గ ఎన్నికల్లో పోటీచేస్తున్నారని అన్నారు. ఇలాంటి దొంగ రాజకీయ పార్టీలని ఓడించడానికి వార్డు అభివృద్దే లక్ష్యంగా మీబిడ్డగా మీ ముందుకు వస్తున్నానని మీ ఇంటి బిడ్డగా భావించి



సీరియల్ 4వ నంబర్ టార్చ్ లైట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ మైదం రవి,రాష్ట్ర నాయకులు రత్నాకర్,మండల అధ్యక్షులు బొచ్చు నాగరాజు నాయకులు ప్రవీణ్,రాజు,సూర్యం,తిరుపతి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేదురుమల్లి వ్యాఖ్యలపై కూటమి నేతలు ఫైర్'మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం'

▶▶తప్పుడు కేసులు పెట్టే సంస్కృతి మాదికాదు... ▶▶క్రాస్ రోడ్డులో నిరసన తెలిపితే మా ఎమ్మెల్యే పై 307 అటెంటుమర్డర్ కేసుపెట్టిస్తారా.. ▶▶అందుకే ప్రజలు మిమ్మల్ని 11 సీట్లుకే పరిమితం చేశారు. ఇంకా బుద్ధి తెచ్చుకోకపోతే ఏలా.. ▶▶మీ నాయకుడు నేదురుమల్లి నిలువెత్తు దనం కుమ్మరించినా స్థానికుడు కాలేడు... ▶▶వెంకటగిరి అభివృద్ధి గురించి స్థానికేతురులకు ఏం తెలుసు.. ▶▶రాంకుమార్ రెడ్డి మీరు పదేపదే చెప్పిందే చెబితే అబద్ధం నిజమైపోదని గ్రహిస్తే మంచిది... ▶▶కౌన్సిలర్లను మా ఎమ్మెల్యే అవమానపరచలేదు. ▶▶అక్కడ పోటోకాల్ వ్యవహారం చూసుకోవాల్సింది మీ చైర్ పర్సన్ చైర్ పర్సన్ అలాగే మీకు దూరంగా ఉన్నారు కాబట్టి ఆ అక్కసు టీడీపీ రుద్దితే ఏలా... ▶▶ఎమ్మెల్యే చైర్ పర్సన్ రూములోకెల్లి కూర్చోకుడధ. ఇదెక్కడి రూలండి బాబు... ▶▶మున్సిపల్ కార్యాలయం అంటే పబ్లిక్ పర్పస్ అక్కడకు ఎవరైనా వెళ్లవచ్చు. ఏదో మీ ఇంటికి వచ్చినట్లు మాట్లాడం సరికాదు...



**వెంకటగిరి, నేటిధాత్రి:**వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణపై, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లపై వైసీపీ వెంకటగిరి ఇన్‌చార్జి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కూటమి నేతలు సోమవారం ఘాటుగా స్పందించారు.వెంకటగిరిలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూమాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం. తప్పుడు కేసులు పెట్టే సంస్కృతి టీడీపీది కాదు' అని కూటమి నేతలు స్పష్టం చేశారు. గత వైసీపీ పాలనలో కేవలం నిరసన తెలిపినందుకే తమ ఎమ్మెల్యేపై 307 అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేసిన విషయం ప్రజలు మరచిపోలేదన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్నా తాము ఎలాంటి కక్షసాధింపు చర్యలకు దిగలేదని గుర్తు చేశారు.ప్రజలే వైసీపీకి తగిన గుణపాఠం చెప్పి 11 సీట్లకే పరిమితం చేశారని, అయినా ఇంకా బుద్ధి తెచ్చుకోకపోతే ఎలా? అని ప్రశ్నించారు. ఇసుక అంశంపై వైసీపీ నేతలు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. గతంలో ఇసుక దోపిడీతో భవన నిర్మాణ కార్మికులను పస్తుల పాలు చేసింది వైసీపీ ప్రభుత్వమే కాదా? అని నిలదీశారు. ఇప్పుడు ప్రభుత్వ అనుమతితో ప్రజలకు అందుబాటులో ఇసుక డంపింగ్ యార్డులు ఏర్పాటు చేస్తే ఎందుకు మొలకన్నీళ్లు కారుస్తున్నారని మండిపడ్డారు.బఫర్ జోన్‌లో అక్రమ కట్టడాలపై వైసీపీ నేతలు మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. రుషికొండనే బోడిగుండు చేసిన వారు బఫర్ జోన్ నిబంధనలపై మాట్లాడడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. వెంకటగిరిలో బఫర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు ఉన్నాయని నిరూపిస్తే తాము బాధ్యత తీసుకుంటామని సవాల్ విసిరారు. నిరాధార ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.ఆల్తూరుపాడు రిజర్వాయర్ విషయమై మాట్లాడే అర్హత వైసీపీ నేతలకు లేదని కూటమి నేతలు తేల్చిచెప్పారు. 2018లో రూ.420 కోట్లతో ప్రారంభిస్తే రిజర్వాయర్ పూర్తిఅయితే ఆ క్రెడిట్ టీడీపీ ఖాతాలో పడుతుందనే భయంతో వైసీపీ ప్రభుత్వం 'రివర్ టెండర్లు' అనే కుంటిసాకుతో పనులు నిలిపివేసి రైతుల గొంతు కోసిందని ఆరోపించారు.వెంకటగిరి ప్రజల ఓట్లతో ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన నేదురుమల్లి జనార్దన్ రెడ్డి ఆ స్థాయికి తగిన అభివృద్ధిని వెంకటగిరికి చేయలేకపోయారని విమర్శించారు. స్థానికేతరుడిగా ఉండటమే ఇందుకు కారణమని, ఆయన వెంకటగిరి పై చవతితల్లి ప్రేమను చూపారే తప్ప నిజమైన తల్లిప్రేమను అందివ్వలేక పోయారని అందుకే వెంకటగిరి అప్పట్లో సీఎం స్థాయి అభివృద్ధి చూపలేకపోయారని వ్యాఖ్యానించారు. నిజంగా ప్రేమ చూపించి ఉంటే వెంకటగిరి అభివృద్ధి ఈ స్థాయిలో ఉండేదే కాదని కూటమి నేతలు స్పష్టం చేశారు,ఈ మీడియా సమావేశంలో కూటమినేతలు మాజీ ఏ యం సి చైర్మన్, పట్టణ, రూరల్ అధ్యక్షులు, రాష్ట్ర చేనేత డైరెక్టర్, తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు, రాష్ట్ర, నియోజకవర్గ అనుబంధం కమిటీ సభ్యులు, జనసేన పట్టణ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, పట్టణ కమిటీ సభ్యులు, మహిళా నాయకురాళు ,,నియోజకవర్గ రాజ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# అధికార కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధి సాధ్యం

▶▶కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి ▶▶ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, నేటిధాత్రి:** మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలు,అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ చేతి గుర్తుకే ఓటు వేయాలని తెలిపారు.ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మవద్దని,గత ప్రభుత్వ పాలకుల వలనే పరకాల పట్టణం వెనుకబడిందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని,ప్రజల కష్టసుఖాల్లో తోడు ఉండే అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు.పట్టణంలో సిసి రోడ్,డ్రైనేజీ వ్యవస్థ త్రాగునీరు మరిన్ని వసతులతో మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 వంట గ్యాస్,నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ,రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ చీరలు తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు.

## ▶▶కాంగ్రెస్ పార్టీలో చేరిన డిఎస్పీ 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి



మున్సిపాలిటీ ధర్మసమాజ్ పార్టీ 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గడ్డం ఝాన్సీ సుమన్ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.పరకాల పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని,మున్సిపాలిటీ ఎన్నికల్లో పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గడ్డం సుమన్,గడ్డం శివకుమార్, గడ్డం విశ్వనాథం, మధుసూదన్,గజవెల్లి రాజు, గడ్డం సతీష్,గడ్డం వెంకటయ్య,గడ్డం ఆంజనేయస్వామి,గడ్డం రాజమ్మ,దాదాపు 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# 7వ వార్డ్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను



కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పొలం సత్యం

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో తనకు చేయూతనిచ్చి అత్యధిక మెజారిటీతో కౌన్సిలర్ గా గెలిపించాలని 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొలం సత్యం ఓటర్లను కోరారు.పుర ఎన్నికల్లో 7వ వార్డు నుంచి బరిలో దిగుతున్న ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా సాయికుటీర్ , దుబ్బపల్లి, క్యాతన్ పల్లి ఏరియాల లో ప్రచారం నిర్వహించారు.ఏడవ వార్డు ప్రజలు ఆదరించి గెలిపిస్తే రుణపడి ఉంటానని, మరొక అవకాశం ఇచ్చి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని మౌలిక వసతులు కల్పిస్తూ వార్డు అభివృద్దే ధ్యేయంగా ముందుకెళ్తానని కౌన్సిలర్ అభ్యర్థి పొలం సత్యం ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళకు ఉచిత బస్సు, ఇంటింటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, అందిస్తుందని,చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాల ప్రజలకు వివరించారు. చేయూతనిచ్చిన చేతి గుర్తుకు ఓటేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# శ్రద్ధాంజలి ఘటించిన సిపిఎం పార్టీ జిల్లా నాయకులు



**కరకగూడెం, నేటిధాత్రి:**మండలంలోని కరకగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని అశ్వాపురం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కామ్రేడ్ పొడియం అడమయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు నిమ్మల వెంకన్న,సత్రపల్లి సాంబశివరావు,మండల కన్వీనర్ కొమరం కాంతారావు,ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మడివి రమేష్ లు శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం వారు మాట్లాడారు అశ్వాపురం గ్రామం ఏర్పడిన నాటినుండి గ్రామ అభివృద్ధి కొరకు సిపిఎం పార్టీ అండతో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారని వారన్నారు పార్టీకి అందించిన సేవలు ఎనలేనివని అడమయ్య పోడు భూముల పోరాటం మండలం లోని అనేక గ్రామాల్లో పోడు భూముల పోరాటం వలస ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలని మంచినీరు, రేషన్ కార్డులు ఇతర సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటంలో పాల్గొన్నాడని వారన్నారు గ్రామం ఏర్పడిన ముందు తరం గ్రామస్తులలో ఒకడని ఊరుని నిలబెట్టిన వ్యక్తిగా అడమయ్య చరిత్రలో నిలిచారన్నారు ఈరోజు అడమయ్య లేకపోవడం పార్టీకి తీరని లోటని వారు అన్నారు ఆశయాలు కొనసాగించాలని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు అడబాయ కుటుంబానికి ప్రధాన సానుభూతి తెలియజేస్తూ కుటుంబానికి సిపిఎం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారన్నారు ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మడివి రమేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు మాదాసు అఖిల్ సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు చర్ప సత్యం, బిలపాటి శంకరయ్య, కోవ్వాసి వెంకటేశ్వర్లు, పద్దం బాబురావు, పదం సత్యం తదితరులు పాల్గొన్నారు

# జమ్మికుంటలో కాంగ్రెస్ శక్తిప్రదర్శన శ్రీధర్ బాబు కార్నర్ మీటింగ్‌కు భారీ స్పందన



**జమ్మికుంట, నేటిధాత్రి:** జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్న కార్నర్ మీటింగ్ రాజకీయంగా భారీ ప్రాధాన్యత సంతరించుకుంది. జమ్మికుంట గాంధీ చౌరస్తాలో నిర్వహించిన ఈ కార్నర్ మీటింగ్‌కు ముందు అంబేద్కర్ చౌరస్తా నుంచి గాంధీ చౌరస్తా వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి.కాంగ్రెస్ జెండాలు, నినాదాలతో పట్టణం మొత్తం కాంగ్రెస్ మయంగా మారింది. ఈ ర్యాలీలో 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మోలుగురి సదయ్య, వార్డు ఇంచార్జ్ ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఎగ్గని శ్రీనివాస్, భాస్కర్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ర్యాలీ అనంతరం గాంధీ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తోందని, జమ్మికుంట అభివృద్ధికి అవసరమైన అన్ని నిధులు అందిస్తామని హామీ ఇచ్చారు. గత పాలకుల నిర్లక్ష్య పాలన వల్ల పట్టణం వెనుకబడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ పరిస్థితి మారుతుందని స్పష్టం చేశారు.ముఖ్యంగా పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాలు, వ్యాపారులు, యువతకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి జమ్మికుంట పట్టణ అభివృద్ధికి బాట వేయాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు, సీనియర్ నాయకులు ఉత్సాహంగా పాల్గొనడంతో కాంగ్రెస్ పార్టీ బలం పట్టణంలో స్పష్టంగా కనిపించిందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

# గణితంలో ఆర్.సుహాసినికి పీహెచ్.డీ.



**పటన్‌చెరువు, నేటిధాత్రి:** గణితంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్.డీ)ని విజయవంతంగా పూర్తిచేసిన డాక్టర్ ఆర్. సుహాసినిని హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అభినందించింది. 'నానోపార్టికల్స్ తో కూడిన సాగే షీటుపై మాగ్నెటోహైడ్రోడైనమిక్ (ఎంహెచ్ డీ) మైక్రోపోలార్ ద్రవ ప్రవాహంపై ఒక సంఖ్యా అధ్యయనం' అనే శీర్షికతో ఆమె పరిశోధన చేసినట్టు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఇది న్యూటోనియన్ కాని ద్రవ గతిశాస్త్రం, వేడి, ద్రవ్యరాశి బదిలీ దృగ్విషయాల అధ్యయనానికిగణనీయమైన తోడ్పాటును అందిస్తుందన్నారు.ఈ పరిశోధన గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, పరిశోధన పర్యవేక్షకుడు డాక్టర్ ఆర్. శ్రీనివాస రాజు మార్గదర్శనంలో నిర్వహించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం మాగ్నెటో–మైక్రోపోలార్ నానోఫ్లూయిడ్ ప్రవాహంపై వివిధ భౌతిక పారామితుల ప్రభావాలను విశ్లేషించడానికి అధునాతన సంఖ్యా పద్ధతులను ఉపయోగించిందని, ధృవీకరించిన ఫలితాలు ఇప్పటికే అందుబాటులో ఉన్న సాహిత్యంతో దగ్గరగా ఉన్నాయన్నారు.డాక్టర్ సుహాసిని విజయవంతంగా డాక్టరేట్ డిగ్రీకి అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, ఇతర అధ్యాపకులు తదితరులు ఆమెనుహృదయపూర్వకంగా అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సీఎం కప్ జిల్లాస్థాయి సాఫ్ట్ బాల్ బేస్ బాల్ పోటీలు.



**చిట్యాల, నేటిధాత్రి:** జూకల్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ బేస్ బాల్ పోటీలు ఘనంగా నిర్వహించామని హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ తెలిపారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివైఎస్ఓ చిర్రా రఘు హాజరై సాఫ్ట్ బాల్ బేస్ బాల్ క్రీడల గురించి మాట్లాడారు ఈ పోటీలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనరల్ సెక్రటరీ మంచిక అభినవ్ వినయ్ కుమార్ సారథ్యంలో జిల్లాలోని 12 మండలాల నుంచి 200 మంది క్రీడాకారులు హాజరై వారి ప్రతిభను చాటారని మాట్లాడడం జరిగింది . ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా హాజరైన విద్యాశాఖ ఏఎమ్ఓ పింగిలి విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కప్ క్రీడల వలన జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో పేరు రావడం శుభ పరిణామమని మాట్లాడడం జరిగింది ఈ పోటీలలో గెలుపొందిన వారిని తెలంగాణ రాష్ట్ర స్థాయి సీఎం కప్ సాఫ్ట్ బాల్ బేస్ పోటీలకు పంపిస్తామని నిర్వాహకులు బండి ప్రసాద్ గాజర్ల శ్రీనివాస్ తెలియజేశారు ఈ క్రీడా పోటీలలో ఫిజికల్ డైరెక్టర్లు సూదం సాంబమూర్తి బండి ప్రసాద్ నూకల లింగయ్య గాజర్ల శ్రీనివాస్ పూర్ణిమ సమ్మయ్య హేమలత కళ్యాణి సులోచన దొడ్డ శ్రీలత రాధికా రాణి స్వరూప సంఘ రఘుపతి హై స్కూల్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి మాజీ ఎమ్మెల్యే మలి పెద్ద సుధీర్ రెడ్డి

▶▶అలియాబాద్ లో ఎన్నికల ప్రచారం



**మేడ్చల్, నేటిధాత్రి:** అభివృద్ధిని చూసి ఓటు వేయాలని మాజీ ఎమ్మెల్యే మల పెద్ద సుధీర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా అలియాబాద్ లోని 7, 8వ వార్డులో సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లతోపాటు ప్రజా సంక్షేమ ధ్యేయంగా ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు అందించారని అన్నారు. ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అలియాబాద్ లోని 7వ అభ్యర్థి తంటం యాదగిరి, 8వ అభ్యర్థి కంఠం శ్వేత కృష్ణారెడ్డి లను భారీ మెజార్టీతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, రమేష్, మాధవరెడ్డి, బాలేష్, యువకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సంపేట పట్టణంలో 144 సెక్షన్ అమలు.



▶▶ఓటర్లను ప్రలోభ పెడితే చట్టరీత్యా చర్యలు

▶▶నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణంలో ఎన్నికల ప్రచారం ముగిసిన సందర్భంగా పట్టణంలో 144 సెక్షన్ అమల్లోకి వచ్చిందని నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి తెలిపారు.సోమవారం సాయంత్రం నుండి ఎన్నికల ప్రచారం పూర్తిస్థాయిలో ముగిసిందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు,వివిధ నాయకులు, ఇతర వ్యక్తులు ఓటర్లను, ప్రజలను మద్యం,డబ్బు ఇతర వస్తువులకు ప్రలోభపెట్టకూడదని.. భయాందోళనలకు గురి చేయకూడదని ఈ సందర్భంగా ఏసీపీ హెచ్చరించారు. ప్రలోభాలకు గురిచేస్తే, ఓటర్లకు అడ్డుకుంటే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సమస్యాత్మక, అతిసమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పూర్తిస్థాయిలో బందోబస్తు కోసం 200 మంది పోలీస్ సిబ్బందితో పాటు మరికొన్ని అదనపు బలగాలను రంగంలోకి దింపామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా 144 సెక్షన్ అమల్లో ఉన్న నేపథ్యంలో నర్సంపేట పట్టణ స్థానికులు మినహాయించి ఇతరులు ఉండకూడదని లేని పక్షంలో చెట్టరీత్య నేరమని పేర్కొన్నారు. మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రభుత్వంతో సహకరించి ప్రజల ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి తెలిపారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దుగ్గొండి సీఐ సాయి రమణ, నర్సంపేట ఎస్సైలు రవికుమార్, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# కోటగుళ్లలో సౌత్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ పూజలు



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో సౌత్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్ లిమిటెడ్ బిలాస్పూర్ చతిస్గడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అశుతోష్ పాండే స్వామివారికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటగుళ్ళ ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకటలక్ష్మి నరసింహారావు తో కలిసి కోటగుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం గణపతి, నందీశ్వరుడు గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ విశిష్టతను సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్ అశుతోష్ పాండే కు వివరించారు. ఆలయ శిల్ప సంపదను ఆయన తన కెమెరాల్లో చిత్రీకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# వనపర్తి లో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాల దగ్గర ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి వనపర్తి మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ఎస్ చంద్రశేఖర్ ఎమ్మెల్యే మెగా రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పెబ్బేరు సంత స్థలం వనపర్తి కొత్త బస్టాండ్ దగ్గర ఎండోమెంట్ స్థలం ఇంకా అనేక అవినీతి అక్రమాలు చేశారని ఎమ్మెల్యే ఎన్నికల్లో వనపర్తి ప్రజలు 27 వేల మెజార్టీతో మెగా రెడ్డిని గెలిపించారని వనపర్తి ప్రజలు తెలివైన వారిని అన్నారు . వనపర్తి లో రేషన్ అవినీతి వ్యాపారం దాదాపు 3 వేల కోట్లు బకాయి ఉన్నాదని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని ఉద్దేశించి విమర్శించారు . 10 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేశారని అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ కడుతున్నదని మంత్రి అన్నారు వనపర్తి లో అవినీతితో సంపాదించిన బీఆర్ఎస్ వారు డబ్బులు ఇస్తే ప్రజలు తీసుకొని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని మంత్రి జూపల్లి కోరారు ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 33 వ వార్డు నా సొంత ఇంటి ఎదురుగా మశన్న నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాదాపు 12 సంవత్సరాల పాటు ఉండి వనపర్తి లో చదువుకున్నారని అన్నారు వనపర్తి పట్టణాన్ని అభివృద్ధి చేయుటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని నిధులైన ఇచ్చుటకు సిద్ధంగా ఉన్నారని పాలిటెక్నిక్ కళాశాల భవనం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సీసీ రోడ్ల నిధులు ఇచ్చారని అన్నారు అవినీతి అక్రమాలు చేసిన టిఆర్ఎస్ నేతలను నమ్మవద్దని అన్నారు వనపర్తి లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న 33 వార్డ్ ల కౌన్సిలర్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు 33 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్ ఎల్ ఎన్ మాధవి రమేష్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు వేదికపై ఉన్నారు

# మీ ఇంటి బిడ్డగా మీ అభివృద్ధి నా బాధ్యత

**ఆదరించి ఆశీర్వదించండి..**
**మీ అభిమానం చూస్తే కాంగ్రెస్ గెలుపు ఖాయమైనట్లే...**
**కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం : నీలం మధు ముదిరాజ్..**
**చిట్కుల్ లో అభ్యర్థులతో కలిసి భారీ ర్యాలీ...**
**ప్రజల నుంచి అపూర్వ స్పందన...**
**పెద్దఎత్తున పాల్గొన్న మహిళలు..**
**జై కాంగ్రెస్ నినాదాలతో హోరెత్తిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం..**





**పాటన్‌చెరువు,నేటిధాత్రి:** మీ ఇంటి బిడ్డగా నన్ను నమ్మి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ ఓటర్లను అభ్యర్థించారు.సోమవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ పలు కాలనీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నీలం కవిత, సంగస్వగారి జ్యోతి, సుంకరి రవీందర్ గార్ల పక్షాన పెద్ద ఎత్తున్న నిర్వహించిన ప్రచార ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లో తనకు అండగా నిలబడుతున్న చిట్కుల్ వాసుల ప్రేమను అభిమానాన్ని మరిచిపోలేనన్నారు. మీ ఇంటి బిడ్డగా నన్ను ఆదరిస్తున్న చిట్కుల్ కుటుంబ సభ్యులు నా మాటను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మీ సంక్షేమం, అభివృద్ధి బాధ్యత నేను చూసుకుంటానని భరోసా ఇచ్చారు. మీ నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రతి గడపకు సంక్షేమ పథకాలు ప్రతి వాడకు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నదన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకొని 15 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆ నిధులతో మన ప్రాంతాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. జరుగుతున్న సంక్షేమం అభివృద్ధి కొనసాగాలంటే అధికార పార్టీ గెలిస్తేనే సాధ్యపడుతుందని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న మహిళలు, ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# దళిత నర్సింగ్ కలశాల యాజమాన్యం వై ప్రవీణ్ పై దుష్ప్రచారులు ఆపాలి

**దళిత విద్యార్థి యువజన ప్రజా సంఘాల జే ఏ సి...**




**తిరుపతి,నేటిధాత్రి:** తిరుపతి లోనిప్రవీణ్ పారామెడికల్ కళాశాలలో ఈటీవల ద్వితియ సంవత్సరం చదువుతున్న దిష్మాంజలి ఆత్మ హత్య చేసుకోవడం చాలా బాధాకరం వారి కుటుంబానికి దళిత విద్యార్థి యువజన ప్రజా సంఘాలు సంకీభావం తెలియజేసారు ఈ సందర్భంగా దళిత విద్యార్థి యువజన ప్రజా సంఘాల జే ఏ సి కన్వీనర్ సుధాకర్ మాదిగ మాటలాడుతూ మా పరిశీలనలో ఆ విద్యార్థిని తనయొక్క వ్యక్తిగత కారణులువలన బలవన్మరణం చేసుకోవడం జరిగిందిఅని తాను సూసైడ్ నోట్ ద్వారా తెలియపరచడం జరిగింది ఈ విషయంను పోలీస్ ఉన్నత అధికారులు పరిగణన లోకి తీసుకుని విచారణ చెప్పట్టాలని కోరారు ఈ సంఘటన పై విద్యార్థిని తల్లి దండ్రుల ఫిర్యాదుతో ఈస్టు పోలీస్ స్టేషన్లో కళాశాల యాజమాన్యం పై కేసు నమోదైందిని తెలిసింది కళాశాల యాజమాన్యం నైతిక బాధ్యత తో విద్యార్థి కుటుంబానికి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు కానీ కొన్ని రాజకీయ పక్షాలు కళాశాల యాజమాన్యం వై ప్రవీణ్ పై పలు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం బాధాకరం సత్వరం జిల్లా పోలీస్ సమగ్ర దర్యాప్తు చేసి న్యాయశీ చేయాలని కోరారు ఈ కార్యక్రంలో భారతీయ దళిత విద్యార్థి సేనా యుగంధర్ ,భారతీయ దళిత సేనా జెడి ప్రసాద్,మాల విద్యార్థి సంగం సుకుమార్,యూత్ కాంగ్రెస్ ప్రేమ్ సాగర్, ప్రభు, వాల్మీకి విద్యార్థి సంగం వినూత,అర్జున్, అశోక్, రవితేజ ,తదితరులు పాల్గొన్నారు..

# అధికార పార్టీకి ఓటెయ్యండి

**మున్సిపాలిటీ అభివృద్ధి బాటలో నడిపించుకుందాం...**
**కేసముద్రం మున్సిపాలిటీలోరోడ్ షో...**
**ఎంపీ పోరిక బలరాం నాయక్..**



**కేసముద్రం, నేటిధాత్రి:** అధికార పార్టీకి ఓటేయండి అభివృద్ధి బాటలో మున్సిపాలిటీ నడిపిద్దామని ఎంపీ పోరిక బలరాం నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీలో గెలిపించాలని కోరుతూ సోమవారం ఎంపీ పోరిక బలరాం నాయక్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసముద్రం మండలంలో నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించాలనేదే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంత ముద్దుబిడ్డ సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కృషితో కోట్లాది రూపాయలతో కాంగ్రెస్ ప్రభుత్వం 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, పాలిటెక్నిక్ కళాశాల డబల్ రోడ్లు డిగ్రీ కళాశాల ఫైర్ స్టేషన్ షాది ఖానా సబ్ స్టేషన్లు బస్టాండు పునర్నిర్మాణం అంబేద్కర్ భవనం బంజారా భవన్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ప్రజలు గుర్తించి హస్తం గుర్తుపై ఓటు వేసి మున్సిపాలిటీ అభివృద్ధిలో తోడ్పడు కావాలని ప్రజలను కోరారు. కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్ధి చేసే సత్తా మన ప్రజా ప్రభుత్వానికి ఉందని అధికారం మన దగ్గర ఉంటే ప్రత్యర్థులు ఎలా అభివృద్ధి చేస్తారు ఆలోచించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, రావుల మురళి, నీలం దుర్గేష్, 16 వార్డుల కాంగ్రెస్ అభ్యర్థులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య శ్రేణులు కార్యకర్తలు,అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.



# జక్కుల రాజుకు ప్రతిష్టాత్మక వెడ్డింగ్ బెస్ట్ ఫోటోగ్రఫీ జాతీయ అవార్డు



**మంచిర్యాల,నేటిధాత్రి:** ఫోటోగ్రఫీ రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తున్న మంచిర్యాల జిల్లాకు చెందిన ఉమా యాడ్స్ అధినేత జక్కుల రాజు జాతీయ స్థాయి అవార్డును అందుకున్నారు.
దేశంలోనే అతిపెద్ద ఫోటోగ్రఫీ బిజినెస్ నెట్వర్క్ అయిన ఫోటో ఫినా ఎక్స్పో ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్లో నిర్వహించిన ఫోటో పరివార్ ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ అవార్డ్స్ -2026 వేడుకల్లో ఆయనకు ఈ గౌరవం దక్కింది.నగరంలోని ఎల్బీనగర్ కే.బీ.ఆర్ కన్వెన్షన్ సెంటర్లో అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నిర్మాత భరద్వాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి జక్కుల రాజుకు వెడ్డింగ్ బెస్ట్ ఫోటోగ్రఫీ అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ..
ఆధునిక కాలంలో వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ఒక కళగా మారిందని,సాంకేతికతను వాడుకుంటూ సృజనాత్మకమైన చిత్రాలను అందించడంలో జక్కుల రాజు చూపుతున్న ప్రతిభ అభినందనీయమని కొనియాడారు.మంచిర్యాల వంటి ప్రాంతం నుండి వచ్చి జాతీయ స్థాయి అవార్డును గెలుచుకోవడం జిల్లాకే గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫోటో టెక్ అభిమన్యు రెడ్డి,ఎడిట్ పాయింట్ రమేష్,రాపర్తి శ్రీనివాస్ గౌడ్,కలర్ సతీష్, మఖిత్ బేగ్,వేణు,ఫోటోగ్రఫీ రంగానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.అవార్డు గ్రహీత జక్కుల రాజుకు జిల్లాలోని ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు,మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.

# మున్సిపల్ ఎన్నికలలో గౌడ్ ల ఓటు గౌడ్ లకే వేయాలి

**మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ పిలుపు**




**నర్సంపేట,నేటిధాత్రి:** ఈనెల 11వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో జరిగే మున్సిపల్ ఎన్నికలలో రాజకీయ పార్టీలకతీతంగా జనరల్ స్థానాలలో ఎన్నికల బరిలో నిలబడిన గౌడ బిడ్డలను గౌడ కులస్థులు ఓటేసి గెలిపించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కోరారు.సోమవారం రమేష్ గౌడ్ నర్సంపేట పట్టణంలో జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీచేస్తున్న గౌడ కౌన్సిలర్ల గెలుపు కోసం మోకుదెబ్బ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 116 మున్సిపాలిటీలలో మూడు కార్పొరేషన్లలో జరుగుతున్న ఎన్నికలలో ఓటు మనదే సీటు మనదే, గౌడ్ లకే ఓటు అనే నినాదంతో గౌడ కులస్తులు రాజకీయ పార్టీలకతీతంగా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గౌడ బిడ్డలను గెలిపించి, తెలంగాణ రాష్ట్రంలో గౌడ్ ల రాజకీయ ఐక్యతను, సామాజిక చైతన్యాన్ని ప్రదర్శించాలన్నారు. రాష్ట్రంలో మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలాగానే ఈ మున్సిపల్ ఎన్నికలలో కూడా గౌడ్ ల ఓటు అనే ఆయుధంతో అగ్రకులాలను ఓడించి తెలంగాణలో గౌడ్ ల రాజ్యాధికారానికి పునాదులు వేయాలని రమేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.నర్సంపేట పట్టణంలో 8 వ వార్డు అభ్యర్థి కందుకూరి రజిత -అశోక్ గౌడ్,18 వ వార్డు అభ్యర్థి దొమ్మటి రమ్య -సంతోష్ గౌడ్,20 వ వార్డు అభ్యర్థి పంజాల శ్రీ రామ్మూర్తి గౌడ్,26 వ వార్డు అభ్యర్థి గంప లిఖిత రామ రామకృష్ణ గౌడ్, 27 వ అభ్యర్థి గిరాగాని హైమావతి -సాంబయ్య గౌడ్,28వ అభ్యర్థి జూలూరు రోజారాణి గౌడ్ లకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బరాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్, వడ్లకొండ రాజు గౌడ్,జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్,నర్సంపేట మండలం అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్, గాదెగోని బాబు గౌడ్, గిరాగాని చంద్రమౌళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటు వేయడానికి 18 రకాల గుర్తింపు కార్డ్స్ పని చేస్తాయి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




**డెస్క్,నేటిధాత్రి:** మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా తప్పనిసరిజిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 11 తేదీన జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయంలో ఓటర్ స్లిప్పుతో పాటు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా వెంట తీసుకురావాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు.ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల కమిషన్ అనుమతించిన గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటిని చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు.అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డులు ఇవి:ఓటర్ గుర్తింపు కార్డుఆధార్ కార్డుజాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డుఫోటోతో కూడిన పోస్టాఫీస్ / బ్యాంక్ పాస్‌బుక్‌కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డుడ్రైవింగ్ లైసెన్స్‌పాన్ కార్డుఫోటోతో కూడిన ఎస్సీ / ఎస్టీ / బీసీ కుల ధృవీకరణ పత్రాలుభారతీయ పాస్‌పోర్టుఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్‌కంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డుఎంపీ / ఎమ్మెల్యే / ఎమ్మెల్సీ అధికారికగుర్తింపు కార్డుదివ్యాంగుల గుర్తింపు కార్డుపట్టాదార్ పాస్ పుస్తకంంషన్ కార్డుఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్‌స్వాతంత్ర్య సమరయోధుల ఐడీ కార్డుఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్‌పీఆర్ స్మార్ట్ కార్డుపై గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించి ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ కోరారు.

# అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



**పాటన్‌చెరువు,నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బురిగారి శోభ కృష్ణ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు పాల్గొని పార్టీ శ్రేణులకు ఉత్సాహం నింపారు.ఈ సందర్భంగా నాయకులు ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పేదల పక్షాన నిలిచిందని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి, రాజు, చీన్ని తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**పెద్ద రేవల్లిలో క్రికెట్ పోటీలు ప్రారంభం**
**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి.**



**బాలానగర్,నేటిధాత్రి:** మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండలంలోని పెద్ద రేవల్లి గ్రామంలో సోమవారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని శారీరక దృఢత్వాన్ని ఏర్పాటు చేస్తాయని అన్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద రేవల్లి సర్పంచ్ శ్రీధర్ గౌడ్, చిన్న రేవల్లి సర్పంచ్ వెంకటరాములు గౌడ్, లక్ష్మయ్య, శివానందరెడ్డి, శశికాంత్ రెడ్డి, నాగరాజు, రవి, క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తీర్థయాత్రికుల కొరకు ప్రత్యేక రైళ్ళు


**ఐ.ఆర్.సి.టి.సి. టూరిజం సికింద్రాబాద్‌హాఅసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్**



**మంచిర్యాల,నేటిధాత్రి:** తీర్థ యాత్రలకు వెళ్ళే వారి కోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఐ.ఆర్.సి.టి.సి. – టూరిజం సికింద్రాబాద్ అసిస్టెంట్ మేనేజర్ పి.వి.వెంకటేష్ తెలిపారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో జిల్లా పౌర సంబంధాల అధికారి యం. కృష్ణమూర్తి,రైల్వే శాఖ అధికారులతో కలిసి రైల్ టూర్ ప్యాకేజెస్ సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం మార్చి 21,ఏప్రల్ 14 తేదీ లలో 2 ప్రత్యేక ప్యాకేజీలను భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ద్వారా హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.మొదటి ప్యాకేజీలో మార్చి 21వహాతేదీనహాహాప్రారంభమై 28వ తేదీ వరకు దివ్యదక్షిణయాత్ర జ్యోతిర్లింగంతో (ఎస్ సి జెడ్ బి జి 53)(తిరువణ్ణామలై, రామేశ్వరం,మధురై, కన్యాకుమారి,త్రివేండ్రం, తిరుచ్చి,తంజావూరు) ఉంటుందని.ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14 వేల 700 రూపాయలు,3 ఎ.సి. ధర 22 వేల 300 రూపాయలు,2 ఎ.సి. ధర 28 వేల 700 రూపాయలుగా ఉంటుందని తెలిపారు.ఈ యాత్ర సికింద్రాబాద్,జనగాం, కాజీపేట,వరంగల్, మహబూబాబాద్,ఖమ్మం, మధిర,విజయవాడ,తెనాలి, ఒంగోలు,నెల్లూరు,గూడూరు, రేణిగుంట మీదుగా కొనసాగుతుందని తెలిపారు. 2వ ప్యాకేజీలో ఏప్రల్ 14వహాహాతేదీన ప్రారంభమై 24 వ తేదీ వరకు సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర (ఎస్ సి జెడ్ బి జి 55): ఉజ్జయిని (మహాకాళేశ్వర్ ఙ ఓంకారేశ్వర్) ద్వారక (నాగేశ్వర్),సోమనాథ్ (సోమ్నాథ్),పూణే (భీమశంకర్),నాసిక్ (త్రయంబకేశ్వర్), ఔరంగాబాద్ (గ్రీష్ణేశ్వర్) ఉంటుందని,ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 17 వేల 600 రూపాయలు,3 ఎ.సి. ధర 26 వేల 700 రూపాయలు,2 ఎ.సి. ధర 34 వేల 600 రూపాయలుగా ఉంటుందని తెలిపారు.ఈ యాత్ర సికింద్రాబాద్, కామారెడ్డి ;నిజామాబాద్ ధర్మాబాద్; ముద్ఖేడ్ హజూర్ సాహిబ్ నాందేడ్; పూర్ణ మీదుగా కొనసాగుతుందని తెలిపారు.రైలు,బస్సు, హోటల్,అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం), వాటర్ బాటిల్,టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ భీమా,రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగా ఉచితమని తెలిపారు.ప్రతి రైలులో 639 మంది ప్రయాణికులు ఉంటారని, ప్రతి 70 మందికి ఇద్దరుహాసమన్వయకర్తలు అందుబాటులో ఉండి అన్నిహాహాసౌకర్యాలు సమకురుస్తారని,కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్,రైలులో సి.సి. కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలిపారు.టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030727, 9281030759 లకు సంప్రదించాలని,మరిన్ని వివరాలకు www.irctctouriం.ఎ.ఓఎ వెబ్ సైట్ లోహాహాసంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందారం ఐకెఓసి 1 లో వారాహి కాంట్రాక్ట్ కంపెనీ కార్మికుల ఆందోళన

**కార్మికుల జీతాలు,బోనస్ లు ఇవ్వకుండా చేతులెత్తేసిన కంపెనీ**



**జైపూర్,నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం లోని ఐకెఓసి 1 ఓపెన్ కాస్ట్ లోని వరాహ కాంట్రాక్ట్ కంపెనీ ఆ సంస్థలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు ఒక నెల జీతం,బోనస్ ఇవ్వకుండా చేతులెత్తేసింది.ఈ సందర్భంగా వరాహ కాంట్రాక్ట్ కార్మికులు మాట్లాడుతూ వరాహ కంపెనీలో దాదాపుగా 300 మంది కార్మికులు పని చేస్తున్నారని,యాజమాన్యం అర్ధరాత్రి మిషన్ లు తరలిస్తున్నారని,తమకు జీతాలు,బోనస్ లు ఇచ్చి కంపెనీ వాహనాలను తీసుకెళ్లాలని,క్యాంప్ లో ఉన్న కార్మికులు తిండి లేక నానా ఇబ్బందులు పడుతున్నామని ,ప్రాజెక్ట్ పిఓ ను అడిగితే నేనేం చేయలేనని చేతులెత్తేస్తున్నాడని తెలిపారు.తమ జీతాలు,బోనస్ లు ఇవ్వని యెడల ఓసి లో ధర్నా కు కూర్చుంటామని వారాహి కంపెనీ కాంట్రాక్ట్ కార్మికులు హెచ్చరించారు.

# సిద్ధార్థ కళాశాలలో సిల్వర్ జూబ్లీ వేడుకలు

**ముగింపు సభలో పాల్గొన్న ముఖ్య అతిథులు**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, జేఎన్ టి యు వి సి సుదర్శన్ రావు , ఏ ఐ టి సిటియు సీఈవో బుద్ధ చంద్రశేఖర్ .**



**తిరుపతి,నేటిధాత్రి:**సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు కళాశాల చైర్మన్ అశోక్ రాజు ఆధ్వర్యంలో గత 12 రోజులుగా ఘనంగా నిర్వహించారు,అందులో భాగంగా ఆదివారం ముగింపు సభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, జేఎన్ టి యు వి సి సుదర్శన్ రావు , ఏ ఐ టి సిటియు సీఈవో బుద్ధ చంద్రశేఖర్ లు పాల్గొని విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని ప్రసంగించారు .సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ వేడుకల్లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం, హీరో తేజ సజ్జు, నటి శ్రీలీల, నటరాజ్ మాస్టర్ల డ్యాన్స్ అలరించింది. సాయంత్రం కళాశాల ఓపెన్ ఆడితోరియంలో జరిగిన వేడుకల్లో వీసీ సుదర్శనరాజు మాట్లాడుతూ సాంకేతిక విద్యకు ఏఐ గట్టి పోటీతో పాటు ప్రశ్నార్థకంగా మారబోతోదని అన్నారు. అమెరికా సంస్థ ఆంథ్రోతిక్స్ విడుదల చేసిన ఏఐ టూల్ టెక్ కంపెనీల షేర్ విలువలు పడిపోయిందని అన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఏఐ, మిషన్ లర్నింగ్, రోబోటిక్, క్వాంటమ్ కంప్యూటింగ్లపై విద్యార్థులు దృష్టిని సారించాలని సూచించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచం నెంబర్ వన్గా మన దేశం ఎదగడంలో యువ ఇంజనీర్లే కీలకమని అన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగంపై ప్రపంచమే భారత్ వైపు చూసే రోజులు త్వరలోనే ఉందని ఆయన అన్నారు. మాదవ్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్ షాప్లు, సెమినార్లు, ప్రజెంటేషన్లు ఎంతగానో మేలు చేకూరుస్తుందని అన్నారు. అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీతో పోటీ పడుతూ కొత్త కోర్సులపై దృష్టి సారించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం శాస్త్ర, సాంకేతిక విద్యకు ప్రాధాన్యతను ఇస్తూ, స్టార్టప్ కంపెనీల ఏర్పాటుకు చేయూతనిస్తోందని అన్నారు. అకడమిక్ టాపర్లకు పత్రాలను, మెమెంటోలను అందజేశారు. రాష్ట్ర స్థాయిలో క్వాంటం కంప్యూటింగ్ ప్రజెంటేషన్ లో ప్రతిభను కనపరచిన సిద్ధార్థ విద్యార్థులు 30 వేల చెక్కును, ట్రోఫీని అందజేశారు. చివరగా తమన్ సంగీతం, తేజా సజ్జు, శ్రీలీల, నటరాజ్ మాస్టర్ ట్రూప్ డ్యాన్సతో హోరెత్తించింది, కళాశాలల చైర్మన్ డాక్టర్ అశోకరాజు, వైస్ చేర్మన్ ఇందిరవేణి, డైరెక్టర్ సుబ్బరాజు, ప్రిన్సిపాళ్లు మదుసూధనరెడ్డి, జనార్ధనరాజు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతో మానసిక, పని ఒత్తిళ్లను అధిగమించవచ్చు

**టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి...**

**ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీల ప్రారంభం...**



**తిరుపతి,నేటిధాత్రి:**శ్రీవారి దర్శనార్థం లక్షలాది భక్తులకు నిత్యం విశేష సేవలు అందిస్తున్న టిటిడి ఉద్యోగులు ఎదుర్కొనే మానసిక మరియు పనిఒత్తిడులను క్రీడల ద్వారా సమర్థంగా అధిగమించవచ్చని టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలు సోమవారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలోని పరేడ్ మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు ఈవో, ఉద్యోగులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పలువురు ఉన్నతాధికారులతో కలిసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, బెలూన్లు మరియు శాంతి కపోతాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టిటిడి ఉద్యోగులు రోజువారీ జీవితంలో ఏదో ఒక క్రీడను అలవాటు చేసుకుంటే ఒత్తిళ్లను అధిగమించడంతో పాటు మరింత ఉత్సాహంతో, బాధ్యతతో విధులు నిర్వర్తించగలరని



తెలిపారు. క్రీడలు జీవితం యొక్క భాగమైతే శారీరక ఆరోగ్యంతో పాటు ఉల్లాసం, సమయపాలన, ప్రణాళికా దృక్పథం, సానుకూల ఆలోచన, మంచి ప్రవర్తన, క్రమశిక్షణ, కార్యనిర్వహణ నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు, సంక్షోభ నిర్వహణ సామర్థ్యం మరియు అందరిని కలుపుకుని ముందుకు సాగే తత్వం అలవడతాయని చెప్పారు. మన ఆలోచనలకు అనుగుణంగానే మన ప్రవర్తన ఉంటుందని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, మానసిక వికాసం దృష్ట్యా 1977 సంవత్సరం నుంచి ప్రతి ఏడాది ఉద్యోగుల క్రీడాపోటీలను నిర్వహిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఉద్యోగి రోజూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. అదనపు ఈవో వాలీబాల్ మ్యాచ్తో క్రీడాపోటీలను ప్రారంభించారు. పురుషులు, మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక ప్రతిభావంతులు, సీనియర్ అధికారులు, రిటైర్డ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ క్రీడల్లో టగ్ ఆఫ్ వార్, చెస్, వాలీబాల్, క్యారమ్స్, బాల్ బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, షటిల్, టెన్నిస్ తదితర అంశాలు ఉన్నాయి. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా పీఆర్వో కుమారి నీలిమ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ ఎ. ఆనంద రాజు, డిప్యూటీ ఈవోలు వి.ఆర్. శాంతి, సెల్వం, రాజేంద్ర కుమార్, సీపీఆర్వో డా. టి. రవి, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, ఇతర ఉన్నతాధికారులు మరియు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు..

# ఎవరి కళ్ళల్లో ఆనందం చూడడానికి నా సెల్ ఫోన్

**జల్లికట్టులో ఎందుకు ఫోటోలు కట్టడం తప్పా..**

**వైయస్సార్ వీరాభిమాని బొమ్మగుంట రవి**



**తిరుపతి,నేటిధాత్రి:**ఎవరి కళ్ళల్లో ఆనందం చూడ్డానికి నా సెల్ ఫోన్ తీసుకున్నారని, నా సెల్ ఫోను గత 22 రోజులుగా చంద్రగిరి పోలీస్ స్టేషన్లో ఉంచుకొని ఉన్నారని అది నాకు ఇవ్వని ఎడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వైఎస్ఆర్ వీరాభిమాని పొమ్మగుంట రవి అన్నారు .. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 17వ తేదీన మా నాన్న ఊరైన మల్లయ్య పల్లి లో జల్లికట్టుకు వెళ్లిన నన్ను చంద్రగిరి పోలీసులు రమ్మని పిలిచి నా సెల్ ఫోన్ తీసుకుని ఉదయం పదిగంటల నుంచి సాయంత్రం 5:50 వరకు స్టేషన్ లోనే ఉంచి ఆ తర్వాత వదిలారని , గత 40 సంవత్సరాలుగా జల్లికట్టు లో ఊర్లో అందరితో కలిసి ఉండడం నాకు ఆనందాన్నిస్తుందని తప్పకుండా కార్యక్రమంలో పాల్గొంటూ ఉంటాను. జల్లికట్టులో ఎద్దు గల వ్యక్తి వాళ్ళ అభిమానుల ఫోటోలను పటాలుగా కట్టి వదలడం జల్లికట్టు ఆచారం అందులో భాగంగా వైయస్సార్ అభిమానులు జగన్ ఫోటో ఎందుకు కట్టడం అంత పండగ సందర్భంలో జగన్ ఫోటో పెట్టి బ్యానర్లు కట్టడం తప్పని ప్రశ్నించారు. గతంలో వైఎస్ఆర్సిపి అధికారుల్లో ఉన్నప్పుడు అప్పుడు ఏ రాజకీయ పార్టీ నాయకులు ఫోటోలు పెట్టలేదా ఎక్కడైనా చంద్రబాబు ఫోటోలు గాని లోకేష్ బాబు ఫోటోలు కాదు అలాగే జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ఫోటోలు గాని కట్టుకోవడం వాళ్ళ అభిమానులు ఇష్టం అంతా మాత్రాన జగన్ ఫోటో పెడితే తప్పు అందుకే ఒక రోజంతా స్టేషన్లో ఉంచారు నా సెల్ ఫోను తీసుకున్నారు ఇంతవరకు ఇవ్వలేదని నా సెల్ ఫోను నాకు ఇప్పించగలరని మీడియా మిత్రులను వేడుకుంటున్నారని అన్నారు. ఒకవేళ ఇవ్వని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని అన్నారు. రాజీవ్ గాంధీ రజక సహకార సంఘం నాయకులు పాల్గొన్నారు

# ప్రజాసేవ చేసేందుకు అవకాశం ఇవ్వండి, అభివృద్ధి చేసి చూపిస్తా

**11వ వార్డ్ బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి గడ్డం సంపత్ గౌడ్**



**రామకృష్ణాపూర్,నేటిధాత్రి:** ప్రజా సేవ చేస్తూ, 11వ వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటానని బీజేపీ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గడ్డం సంపత్ గౌడ్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శివాజీ నగర్ ఏరియాలో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లకు తెలియజేస్తున్నారు. ఒక్క అవకాశం ఇచ్చి కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు లోని సమస్యలను పరిష్కరిస్తానని గడపగడపకు తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈనెల 11న జరిగే మున్సిపాలిటీ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని 11వ వార్డు ప్రజలను, ఓటర్లను కోరుతున్నారు. రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతులు కల్పిస్తానని హామీ ఇస్తూ, ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, ప్రజలకు ఏ ఆపద వచ్చినా నిత్యం అందుబాటులో ఉంటానని ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మోకుదెబ్బ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జూలూరి మనీష్ గౌడ్



**నర్సంపేట,నేటిధాత్రి:**నర్సంపేట పట్టాణానికి చెందిన జూలూరి మనీష్ గౌడ్ ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ అనుబంధ సంఘం యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు నీయామక పత్రం సోమవారం అందజేసినట్లు రమేష్ గౌడ్ తెలిపారు. గౌడ కులస్తుల అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం మనీష్ గత కొన్నేళ్లుగా చేస్తున్న కృషిని గుర్తించి యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందన్నారు. ఈ పదవిలో మనీష్ గౌడ్ రెండేళ్లు కొనసాగుతాడన్నారు.తనను యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన అనంతుల రమేష్ గౌడ్, తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాగుల కిరణ్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్, ఎరుకొండ కర్ణాకర్ గౌడ్ లకు మనీష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# బోరు మోటర్ రిపేరు చేయించిన సర్పంచ్



**తంగళ్ళపల్లి,నేటిధాత్రి:**తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలో బోరు మోటర్ రిపేర్ చేయడం జరిగింది. సందర్భంగా మండపల్లి గ్రామ సర్పంచ్ గాధగోని సాగర్ మాట్లాడుతూ. వచ్చే వేసవి కాలంలో తాగు నీటి సమస్య రాకుండా ఉండడానికి ఈరోజు మండే పల్లి గ్రామంలోని న్యూ ఎస్సీ కాలనీలో అంగన్వాడి సెంటర్ దగ్గర చేతి బోరు రిపేరు చేయించడం జరిగిందని సందర్భంగా తెలియజేస్తూ గ్రామంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని విలలో గ్రామపంచాయతీ పాలకవర్గం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారం చేస్తున్నాయి ఏమైనా సమస్యలు ఉంటే గ్రామంలో పాలకవర్గ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచి గాధగోని సాగర్ ఉపసర్పంచ్. యాస మధు. కారోబార్ లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గెలుపు బాటలో స్వతంత్ర అభ్యర్థి గంప లిఖిత

**ప్రజాసేవే లక్ష్యంగా ఎన్నికల బరిలో..**

**మామ రాజేశ్వర్ గౌడ్ సహకారంతో 26 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి లిఖిత రామకృష్ణ గౌడ్**




**నర్సంపేట,నేటిధాత్రి:**నర్సంపేట మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికలలో 26 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి లిఖిత రామకృష్ణ గౌడ్ గెలుపు బాటలో ముందున్నారు. నర్సంపేట పట్టణ లిక్కర్ వ్యాపారవేత్త, వరంగల్ జిల్లా గ్రంధాల సంస్థ మాజీ డైరెక్టర్, గంప రాజేశ్వర్ గౌడ్ చిన్న కోడలు గత వారం రోజులుగా సాగుతున్న స్వతంత్ర అభ్యర్థి విద్యావంతురాలు లిఖిత ఎన్నికల ప్రచారం అవార్డులో ప్రజలకు, యువతకు ఎంతో పూర్తిదాయకం కానున్నది. తన మామ రాజేశ్వర్ గౌడ్ సహకారంతో ప్రజా సేవే లక్ష్యంగా ఎన్నికల బరిలో దిగిన గంప లిఖిత ప్రచారంలో దూసుకుపోయారు. వార్డు ప్రజలతో మమేకమై ఆప్యాయంగా పలకరిస్తూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన తన ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. స్థానిక వార్డు యువత,ప్రజలతో కలిసి, గడప గడప ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి గంప లిఖిత రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ 26వ వార్డు ప్రజల సహకారంతో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగానని తెలిపారు. గతంలో మా కుటుంబం నుండి నా తోటికోడలు గంప సునీత స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొంది.. వార్డు అభివృద్ధికి పూజిస్తాయిలో పనిచేశామని అన్నారు. అదే స్ఫూర్తితో నర్సంపేట పట్టణంలో ఉన్న అన్ని వార్డులలో 26వ వార్డును ఉత్తమ వార్డుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న మున్సిపాలిటీ నిదుల నుండి సంక్షేమ ఫలాలు తెచ్చి పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని లిఖిత రామకృష్ణ గౌడ్ పేర్కొన్నారు. వరంగల్ జిల్లా గ్రంధాలయ సంస్థ











మాజీ డైరెక్టర్ కంప రాజేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను వార్డు ప్రజలకు అందిస్తామని తెలిపారు. సేవా భావంతో ఉన్న తన కుటుంబం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయగా కౌన్సిలర్ ఆకాశమిచ్చారని అదే స్ఫూర్తితో మా చిన్న కోడలు లిఖిత రామకృష్ణ గౌడ్ ఉంగరం గుర్తుకు ఓటు వేసి ప్రజలు ఆశీర్వదించాలని ఈ సందర్భంగా గంప రాజేశ్వర్ గౌడ్ కోరారు. ఎన్నికల ప్రచారంలో తాజా మాజీ కౌన్సిలర్ కంప సునీత, వార్డు ఎన్నికల ఇన్చార్జి యువకులు, మహిళా యూత్ నాయకులు మహిళలు పాల్గొన్నారు

# వారాహి బాబ్జి జన్మదిన వేడుకలు

**గజమాలతో సన్మానించిన జగన్నాథం మిత్రబృందం**




**తిరుపతి,నేటీధాత్రి:**వారాహి డెవలపర్స్ అధినేత బాబ్జి రాయల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి అందులో భాగంగా టిడిపి బీసీ నాయకులు సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం మిత్రబృందంతో వారాహిబాబ్జీని గజమాలతో సన్మానించారు. ఆదివారం స్థానిక తిరుచానూరు మార్గంలో గల వారాహి డెవలపర్స్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జగన్నాథం తన మిత్రబృందంతో పాల్గొని దృశ్యాలు వాళ్ళు కప్పి గజమానుల వేసి రాయల్ టోపీని తొడిగి పుష్పవిచ్చానందించి వారాహి చైర్మన్ బాబ్జి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబ్జి తన మిత్రుడు రియల్ ఎస్టేట్ రంగంలో వేగంగా ముందుకు వెళుతున్నా తో పాటు . వ్యాపారంలో ఆర్థిక లాభాలు చూడకుండా నమ్మకం ఉన్న కస్టమర్లకు భూస్వామి చేతనే కష్టమర్లకు స్థలాలను రిజిస్ట్రేషన్ సౌకర్యం ఏర్పాటు చేనస్తా అందులో ఎటువంటి లాభాలను ఆశించకుండా సరసమైన ధరలకే తన ప్లాట్లను అమ్ముతూ కస్టమర్లకు మరింత చేరువయ్యారు తద్వారా తన వ్యాపారం మరింత ముందుకు నడుస్తుందని అదే కాకుండా పేదలకు దాన కార్యక్రమాలలో పాల్గొని తన వంతు సహాయంగా సాయం చేనస్తా భగవంతుని ఆశీస్సులు బెడ్డుగా పద్దుతున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే తనేను నమ్ముకుని కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి వారి ద్వారా వచ్చిన కస్టమర్ల నుంచి వారికి స్వలాభాలు చేకూరే విధంగా చేశారని ఇటువంటి సౌకర్యాలు రియల్ ఎస్టేట్ రంగంలో అసలు ఎక్కడ జరిగి ఉండదని, అలాగే తూకివాకం దగ్గర హైవే ఫోర్ లైన్ సమీపంలో 50 ఎకరాల విస్తీర్ణంలో స్విమ్మింగ్ పూల్ పిల్లలకు పెద్దలకు ఆటవిడుపుగా పార్కువంటి సౌకర్యాలతో వెంచర్ వేస్తున్నారని , ఆ భగవంతుని ఆశీస్సులతో వారాహి బాబ్జి మరింత ముందుకు వెళ్తారని కోరుకుంటున్నా అని ఈ సందర్భంగా బాబ్జిని కొనియాడారు, ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు కార్యాలయ సిబ్బంది జగన్నాథ మిత్రబృందం పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సింగరేణి కార్మికులదే



**గణపురం,నేటిధాత్రి:**గణపురం మండలం, చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన ప్రజాపాలన ... ప్రగతి బాట బహిరంగసభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూఉమ్మడి వరంగల్ జిల్లాకు గొప్ప చరిత్ర ఉంది.ప్రపంచంలోనే భారతదేశానికి గొప్ప పేరు తెచ్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఈ ప్రాంతానికి చెందిన బిడ్డ.. తొలి, మలి తెలంగాణ ఉద్యమంలో కాకతీయ, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు ముందుండి పోరాడారు.తెలంగాణ ఉద్యమంలో కర్త, క్రియగా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు వ్యవహరించారు. తెలంగాణ ను సాధించడంలో ముందుభాగంలో నిలబడ్డ ప్రొఫెసర్ జయశంకర్ ఈ ప్రాంతపు బిడ్డ.నల్ల బంగారాన్ని వెలికితీస్తున్న సింగరేణి కార్మికులు ఈ దేశానికే ఆదర్శంగా నిలిచారు. తెలంగాణ ఉద్యమంలో వేలాది మంది సింగరేణి కార్మికులు పిడికిలి బిగించి పాల్గొన్నారు.. ఎన్టీఆర్ మొదట భూపాలపల్లిని మండల కేంద్రంగా మార్చి బొగ్గు వెలికితీతకు పునాదిరాయి వేశారు. భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారని తప్పుడు విష ప్రచారం చేస్తున్నారు.రాష్ట్రంలో ఏ జిల్లాను తొలగించడం కాని, కొత్త జిల్లాను ఏర్పాటు చేయడం కాని ప్రభుత్వ పరిశీలనలో లేవు..జిల్లా పునర్విభజన పైన అందరి అభిప్రాయాలు తీసుకుని, అసెంబ్లీలో చర్చ చేసిన తర్వాత దీని పైన ఆలోచన చేస్తాం.కుట్రలు, కుతంత్రాలతో విష ప్రచారాలు చేస్తున్నవారిని గమనించాలి..భూపాలపల్లి జిల్లా ఎక్కడికి పోదు.తాత్కాలిక రాజకీయ ప్రయోజనం కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారు.సింగరేణి కార్మికులకు సంబంధించిన మెడికల్ అన్ ఫిట్ బోర్డును రద్దు చేస్తాం.. సింగరేణి వారసత్వ ఉద్యోగాలపైన కొందరు విష ప్రచారం చేస్తున్నారు.. మెడికల్ బోర్డు పైన విష ప్రచారం చేసే వారిని మోకాళ్లపైన కూర్చొబెట్టాలి. సింగరేణి కార్మికులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. సింగరేణి కార్మికులు నిండు మనసుతో పనిచేయడం వల్లనే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉంది.ఈ ప్రభుత్వం సింగరేణి కార్మికులది. వారికి నష్టం కల్గించే పనిచేయం.217 డిస్మిస్ కార్మికుల సమస్యను తప్పకుండా పరిష్కరిస్తాం.వైఎస్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించారు.డబల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని గత పాలకులు మాయ మాటలు చెప్పాడు.గత పాలకులు వెయ్యి ఎకరాల్లో ఎర్ర వల్లిలో , ఫామ్ హౌస్ 100 ఎకరాల్లో జన్వాడలో కేటీఆర్ , హరీష్ రావు, కవిత, సంతోష్ రావులు ఫామ్ హౌస్ లు కట్టుకున్నారు.ఒక్క కేసీఆర్ క్లాస్ మెంట్ జాహంగీర్ కు మాత్రమే ఇప్పటి వరకు ఏమీ రాలేదు. టీవీలు, పేపర్లు, వేల కోట్ల రూపాయల వ్యాపారాలు కేసీర్ కుటుంబానికి వచ్చాయి. కాని పేదలకు డబల్ బెడ్రూం ఇళ్లు రాలేదు.. ఏడాది కి 2 లక్షల ఇళ్లు కడితే పదేళ్లలో 20 లక్షల ఇళ్లు కట్టే అవకాశం కేసీఆర్ కు ఉండేది.. కాని పేదల







ఆత్మగౌరవాన్ని పట్టించుకోలేదు.. పేదలపైన ఆయనకు ప్రేమ లేదు..భూపాలపల్లిలో రైతు పోరాట బాట, కార్మికుల పోరు బాట నేను గతంలో నిర్వహించాను.. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తున్నాం.. 22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం.. వచ్చే బడ్జెట్ లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం..పేదల ఆత్మగౌరవం పెరిగేలా , ఆడబిడ్డలు ఆశీర్వదించేలా ఇందిరమ్మ ఇళ్లు రెండో విడత మంజూరు చేస్తాం.. సరస్వతి పుష్కరాలు అద్భుతంగా నిర్వహించుకున్నాం..1000 ఏళ్లు గుర్తుండేలా మేడారం ఆలయం నిర్మించాం.. సమ్మక్క సారలమ్మ జాతరను అద్భుతంగా నిర్వహించాం..జంపన్న వాగు నుంచి రామప్ప చెరువుకు నీళ్లు ఇచ్చే ప్రయత్నం చేస్తాం..కొండా సురేఖ, సీతక్క మేడారం జాతరను అద్భుతంగా నిర్వహించారు.2027 లో రాబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా బాసర నుంచి భద్రాచలం వరకు పర్యాటక ప్రాంతంగా 3, 4 వేల కోట్లు ఖర్చు పెట్టి అభివృద్ధి చేస్తాం.గోదావరి పరివాహక ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం..ప్రజాప్రభుత్వానికి మీ ఆశీర్వాదం ఉండాలి ...అప్పుడే మీ సమస్యలు పరిష్కారం అవుతాయి.పదేళ్ల సీఎంగా ఉండి భూపాలపల్లి కి బై పాస్ రోడ్డు తీసుకురాలేదు..మాయ మాటలు చెప్పే వాళ్లకు ఓట్లు వేస్తే మోసపోతారు జాగ్రత్త..తెలంగాణ లో మున్సిపాలిటీలు, కార్పోరేషన్ల కు 17,442 కోట్లు మంజూరు చేశాం..వరంగల్ ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీలకు 6116 కోట్లు మంజూరు చేశాం..భూపాలపల్లి మున్సిపాలిటీకి 92 కోట్ల నిధులు మంజూరు చేశాం.. మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న గత పాలకులు తీరు తిక్కలోడు తిరునాళ్లకు పోయినట్లుంది ..గత పాలకులు ఇంటిల్లిపాదికి పదవులు ఇచ్చుకున్నారు.. కాని పేదలకు ఏమీ చేయలేదు.ఎవరికి కావా వాళ్ల తమ సామాజిక వర్గం పేరుతో నన్ను పిలుస్తున్నారు.. ఎవరు ఎలాపిలిచినా సంతోషిస్తా.. వేలకోట్ల ఆస్తులను పేదలకు దానం చేసినగాంధీ కుటుంబంపైన ఈడీ , సీబీఐ ని ఉపయోగిస్తున్నప్పుడు కాళేశ్వరం పైన సీబీఐ విచారణకు పంపిస్తే ఎవరు అడ్డుకుంటున్నారో..ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్ ను కాపాడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ తో ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులు, జడ్జిలు, సినీతారలను వదలలేదు..భార్యాభర్తల ఫోన్లు విన్న పాపాత్ముడు ఎవరైనా ఉంటారా...వ్యాపారాలు బ్లాక్ మెయిల్ చేశారు.వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేసి వారి మాటలు విని ఆస్తులురాయించుకున్నారు.ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బ్లాక్ మెయిల్ చేసి వందల కోట్లు దోచుకున్నారు.భూపాలపల్లి మున్సిపాలిటీలో ప్రజల ఆశీర్వాదం ఉండాలి.. ఇందిరమ్మ చీరలిస్తే అక్కలు దసర పండుగ రోజు పాలపిట్టల్లా కనిపిస్తున్నారు.. ఇందిరమ్మ చీర ను సారె రూపంలో మీ తమ్ముడు పెట్టాడు.ప్రతి యేడాది ఇందిరమ్మ చీరను సారె గా ఇవ్వబోతున్నాం.. ఆడబిడ్డల ఆశీర్వాదం ప్రజా ప్రభుత్వానికి ఎల్లప్పుడు ఉండాలి.అనంతరం మహిళా సంఘాలకు 205 కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజి అందచేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పార్లమెంటు సభ్యులు డా కడియం కావ్య, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, 20 సూత్రాల అమలు చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, సింగరేణి కార్మిక సంగం చైర్మన్, గ్రంధాలయ సంస్థ చైర్మన్లు రాజబాబు, రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరి ప్రసాద్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

## డా.సంతోష్ ప్రచారానికి బ్రహ్మరథం



**పరకాల,నేటిధాత్రి:**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పరకాల బీజేపీ మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం పరకాల పట్టణంలోని 21వ వార్డులో నిర్వహించిన కార్నర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ హాజరయ్యారు. డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ పరకాల అభివృద్ధి కోసం కృషి చేసే వారికి కాకుండా డబ్బున్న వారికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు టికెట్లు ఇచ్చాయని విమర్శించారు. ఎన్నికల్లో ఖర్చు చేసిన డబ్బును తిరిగి సంపాదించేందుకే వారు ప్రయత్నిస్తారని,అలాంటి వారికి ఓటు వేయవద్దని ఓటర్లను కోరారు. బీజేపీ అభ్యర్థులు అవినీతి లేకుండా అభివృద్ధినే లక్ష్యంగా పనిచేస్తారని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే బీజేపీ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. 21వ వార్డులో బీజేపీ అభ్యర్థి బండారి గిరి ప్రసాద్ యువ నాయకుడిగా ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాల కోసం నిలబడ్డాడని అన్నారు. పరకాల పట్టణ వ్యాపారాలు అభివృద్ధి చెందాలంటే ఇలాంటి యువ నాయకులను గెలిపించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ చేసిన ప్రచారానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై బ్రహ్మరథం పట్టారు. బీజేపీ పార్టీ కోసం అంకితభావంతో పని చేస్తున్న నాయకుల కృషిని పార్టీ నేతలు అభినందించారు. ఈ ప్రచారంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కావాలంటే బిఆర్ఎస్ కే ఓటేయాలి

## మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి

## అలియాబాద్ మున్సిపల్ లో ఎన్నికల ప్రచారం



**మేడ్చల్,నేటిధాత్రి:**అభివృద్ధి కావాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అలియాబాద్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తరఫున సోమవారం మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డితో కలిసి ప్రచారం చేశారు. ఇంటి ఇంటి కి వెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఓటు వేసి గెలిపించలని ఓటర్ లను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థులు బండి లక్ష్మీ రాంరెడ్డి, తూము యమున శ్యామ్, తంటం నర్సింహా, సగ్గు శ్రీనివాస్ యాదవ్, కుమార్ యాదవ్, ముద్దం మధుసూదన్ రెడ్డి, బోయిన రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూపాలపల్లి మున్సిపాలిటీపై ఎగిరేది గులాబీ జెండానే

## మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**భూపాలపల్లి,నేటిధాత్రి:**మున్సిపాలిటీ సాధారణ ఎన్నికలలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పార్టీ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ మీటింగ్ కు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ హాజరైనారు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు ఉద్యమం చేసి సాధించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుది అలాగే పరిపాలన సౌలభ్యం కోసం నూతన జిల్లాలను నూతన మండలాలు నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయడం జరిగింది అందులోని భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాను ఆనాడు మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఏర్పాటు చేశారు కొందరు నాయకులు అసత్య ఆరోపణలు చేస్తూ జిల్లాలను తగ్గిస్తామని అంటున్నారు జయశంకర్ భూపాలపల్లి జిల్లాను తీసేస్తామని అసత్య ఆరోపణలు చేస్తున్నారు అలాంటి వారికి బుద్ధి చెప్పాలంటే భూపాలపల్లి మున్సిపాలిటీ ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి భూపాలపల్లి మున్సిపాలిటీ పై బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలి స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రెండు సంవత్సరాలలో చేసిన అభివృద్ధిని చూపెట్టాలి గతంలో బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి మున్సిపాలిటీలో సెంట్రల్ లైటింగ్ సిస్టం సిసి రోడ్ల నిర్మాణం స్మశాన వాటికల నిర్మాణం సైడ్ డ్రైనేజీలు కోర్టు భవనం మిషన్ భగీరథ నీరును పట్టణ ప్రజలకు అందివ్వడం జరిగింది వారు అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఏ ఒక్క హామీని అమలు చేయలేదు రైతులకు రుణమాఫీ చేయలేదు అలాగే మహిళలకు 2500 ప్రతినెల ఇస్తా అని హామీ ఇచ్చారు ఆ హామీని కూడా అమలు చేయలేదు కల్యాణ లక్ష్మి ధార మహిళలకు తులం బంగారం ఇస్తా అని పగడ్బాలు పలికారు కానీ ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదు. వానకాల సీజన్ స్టార్ట్ అయింది అంటే రైతులకు ఎరువులు యూరియా అందక రైతులు చెప్పులను ఎరువుల దుకాణాల ముందు లైన్ లో పెడుతున్నారు అంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పరిపాలనకు నిదర్శనం రైతులు చెప్పులు లైన్లో పెట్టడమే. దీనికి నిదర్శనం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఏనాడూరియా కోసం ఎరువుల కోసం ఇబ్బంది పడలేదు అలాంటి పరిపాలన అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుంది అని వారు అన్నారు రైతులు కష్టాలు పడుతున్నారని ఆలోచించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం రైతుబంధు రైతు బీమా రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు రైతులు పండించిన ధాన్యాన్ని ఐకెపి కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరిగింది అలాగే రైతులకు ఏకారాన పదివేల రూపాయలు రైతుబంధు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని వారు అన్నారు సింగరేణి కార్మికులకు వారసత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు ఇప్పటివరకు ఇవ్వలేదు కార్మికులకు పేరు మార్పిడి సమస్యతో అనేక బాధలు పడుతున్నారు అయినా వారి సమస్యలను పట్టించుకోవడం లేదు సింగరేణిలో ఉన్న నిధులను పార్టీ అవసరాల కోసం వాడుకుంటున్న సీఎం మన కాంగ్రెస్ పార్టీ సీఎం కావున వారికి తగిన గుణపాఠం ప్రజలు ఓటు ద్వారా చెప్పాలి అని వారు అన్నారు భూపాలపల్లిలో నిరంతరం బొగ్గు లారీలు ఇసుక లారీలతో అనేకమంది వాహనదారులు యాక్సిడెంట్లు ప్రాణాలు దానితో మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి నాకు చెప్పడంతో వెంటనే ఆ రోజులలో భూపాల పెల్లికి బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం సాంక్షన్ జీవో తీసుకురావడం జరిగింది కానీ దానిని ఇప్పుడు గెలిచిన ఎమ్మెల్యే ఇప్పటివరకు భూములు సేకరించి పనులు చేపట్టడం లేదు వారు మున్సిపాలిటీ అభివృద్ధి ఎలా చేస్తారు అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎమ్మెల్సీ బండ ప్రకాష్ వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి గండ్ర గౌతంరెడ్డి టీజీపీకే నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వారాహి బాబ్జి జన్మదిన వేడుకలు

## గజబాలతో సన్మానించిన జగన్నాథం మిత్రబృందం





**తిరుపతి,నేటిధాత్రి:**వారాహి డెవలపర్స్ అధినేత బాబ్జి రాయల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి అందులో భాగంగా టిడిపి బీసీ నాయకులు సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం మిత్రబృందంతో వారాహిబాబ్జీని గజమాలతో సన్మానించారు. ఆదివారం స్థానిక తిరుచానల్ రోడ్డు మార్గంలో గల వారాహి డెవలపర్స్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జగన్నాథం తన మిత్రబృందంతో పాల్గొని దృశ్యాలు వాళ్ళు కప్పి గజమానుల వేసి అందించి వారాహి చైర్మన్ బాబ్జి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబ్జి తన మిత్రుడు రియల్ ఎస్టేట్ రంగంలో వేగంగా ముందుకు వెళుతున్నా తో పాటు . వ్యాపారంలో ఆర్థిక లాభాలు చూడకుండా నమ్మకం ఉన్న కస్టమర్లకు భూస్వామి చేతనే కష్టమర్లకు స్థలాలను రిజిస్ట్రేషన్ సౌకర్యం ఏర్పాటు చేస్తూ అందులో ఎటువంటి లాభాలను ఆశించకుండా సరసమైన ధరలకే తన ప్లాట్లను అమ్ముతూ కస్టమర్లకు మరింత చేరువయ్యారు తద్వారా తన వ్యాపారం మరింత ముందుకు నడుస్తుందని అదే కాకుండా పేదలకు దాన కార్యక్రమాలలో పాల్గొని తన వంతు సహాయంగా సాయం చేస్తూ భగవంతుని ఆశీస్సులు బెడ్డుగా పద్దుతున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే తనేను నమ్ముకుని కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి వారి ద్వారా వచ్చిన కస్టమర్ల నుంచి వారికి స్వలాభాలు చేకూరే విధంగా చేశారని ఇటువంటి సౌకర్యాలు రియల్ ఎస్టేట్ రంగంలో అసలు ఎక్కడ జరిగి ఉండదని ఈ సందర్భంగా బాబ్జిని కొనియాడారు . ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు కార్యాలయ సిబ్బంది జగన్నాథ మిత్రబృందం పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత అవగాహనా యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో





**ఇబ్రహీంపట్నం,నేటిదాత్రి:**మండలంలోని, వర్షకొండ గ్రామం లో యూనియన్ బ్యాంకు మరియు విడ్స్ స్వచంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలో అవగాహనా సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.బ్యాంకు అందిస్తున్న వివిధ సేవల ద్వారా సామాన్య పౌరుడు ఎలా ఆర్థికంగా అక్షరస్యాతను సాదించగలడో అందరికి అవగాహన కల్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోనకంటి వెంకట్,ఉప సర్పంచ్ జయ.నర్సయ్య, గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రవీణ్, మరియు, బ్యాంకు మిత్ర, అంగన్వాడీ టీచర్స్,ఆశ వర్కర్స్, వార్డ్ మెంబెర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఓటర్లు కానివారు వెంటనే ప్రాంతాన్ని విడిచి వెళ్లాలి

## ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు

## భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**భూపాలపల్లి,నేటిధాత్రి:** ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు సైలెన్స్ డేగా పరిగణిస్తామని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ఈ సమయంలో స్థానికేతరులు, ఓటర్లు కానివారు వెంటనే ప్రాంతాన్ని విడిచి వెళ్లాలని, కాలనీలు వార్డుల్లో సంచరించరాదని సూచించారు. ఓటర్లను డబ్బు, మద్యం, బహుమతులతో ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు.

# క్రీడలతో మానసిక, పని ఒత్తిళ్లను అధిగమించవచ్చు

## టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి...

## ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీల ప్రారంభం...





**తిరుపతి,నేటిధాత్రి:**శ్రీవారి దర్శనార్థం లక్షలాది భక్తులకు నిత్యం విశేష సేవలు అందిస్తున్న టిటిడి ఉద్యోగులు ఎదుర్కొనే మానసిక మరియు పనిఒత్తిడులను క్రీడల ద్వారా సమర్థంగా అధిగమించవచ్చని టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలు సోమవారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలోని పరేడ్ మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు ఈవో, ఉద్యోగులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పలువురు ఉన్నతాధికారులతో కలిసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, బెలూన్లు మరియు శాంతి కపోతాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టిటిడి ఉద్యోగులు రోజువారీ జీవితంలో ఏదో ఒక క్రీడను అలవాటు చేసుకుంటే ఒత్తిళ్లను అధిగమించడంతో పాటు మరింత ఉత్సాహంతో, బాధ్యతతో విధులు నిర్వర్తించగలరని తెలిపారు. క్రీడలు జీవితం యొక్క భాగమైతే శారీరక ఆరోగ్యంతో పాటు ఉల్లాసం, సమయపాలన, ప్రణాళికా దృక్పథం, సానుకూల ఆలోచన, మంచి ప్రవర్తన, క్రమశిక్షణ, కార్యనిర్వహణ నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు, సంక్షోభ నిర్వహణ సామర్థ్యం మరియు అందరిని కలుపుకుని ముందుకు సాగే తత్వం అలవడతాయని చెప్పారు. మన ఆలోచనలకు అనుగుణంగానే మన ప్రవర్తన ఉంటుందని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, మానసిక వికాసం దృష్ట్యా 1977 సంవత్సరం నుంచి ప్రతి ఏడాది ఉద్యోగుల క్రీడాపోటీలను నిర్వహిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఉద్యోగి రోజూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. అదనపు ఈవో వాలీబాల్ మ్యాచ్‌తో క్రీడాపోటీలను ప్రారంభించారు. పురుషులు, మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక ప్రతిభావంతులు, సీనియర్ అధికారులు, రిటైర్డ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ క్రీడల్లో టగ్ ఆఫ్ వార్, చెస్, వాలీబాల్, క్యారమ్స్, బాల్ బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, షటిల్, టెన్నిస్ తదితర అంశాలు ఉన్నాయి. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా పీఆర్వో కుమారి నీలిమ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ ఎ. ఆనంద రాజు, డిప్యూటీ ఈవోలు వి.ఆర్. శాంతి, సెల్వం, రాజేంద్ర కుమార్, సీపీఆర్వో డా. టి. రవి, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, ఇతర ఉన్నతాధికారులు మరియు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థిని ,విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు పంపిణీ చేసిన అనుపురం పరశురామ్ గౌడ్



**కరీంనగర్,నేటిధాత్రి:**కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చదువుతున్న విద్యార్థులు అందరికీ దాదాపు ఎనభై ఆరు మందికి పైగా విద్యార్థులందరికీ వచ్చే నెలలో జరగబోయే పదవ తరగతి పరీక్షల దృష్ట్యా యువజన కాంగ్రెస్ రామడుగు మండల అధ్యక్షులు అనుపురం పరశురామ్ గౌడ్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో శ్రీకొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం డైరెక్టర్, పదవ వార్డు సభ్యులు మామిడి దిలీప్ కుమార్, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా రామడుగు మండల కోఆర్డినేటర్ బాసరవేని అజయ్, రామడుగు పద్నాలుగవ వార్డు సభ్యులు సిరికొండ సాయితేజ, రామడుగు యువకులు ఎడవెల్లి శ్రీనివాస్, వెంకటేష్, రాంప్రసాద్, భరత్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అనుపురం పరశురాం గౌడ్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలి మెట్టు. రాబోవు పదవ తరగతి పరీక్షలు విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకొని పరీక్షలు మంచిగా వ్రాసి మంచి ర్యాంక్ లు సాధించి మీతల్లితండ్రులకు, పాఠశాలకి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని, విద్యార్థులు మంచి భవిష్యత్తును సాధించాలని కోరారు. మోడల్ స్కూల్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సంబంధించి ఏటువంటి ఇబ్బందులు ఉన్న అన్నివిధాల నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని మాట ఇచ్చారు.

# విటమిన్ బి12 లోపిస్తే ఏయే ఆహారాలను తినాలి..?




మన శరీరానికి కావల్సిన అనేక విటమిన్లలో విటమిన్ బి12 కూడా ఒకటి. దీన్నే సయానో కోబాలమైన్ లేదా కోబాలమైన్ అని పిలుస్తారు. మన శరీరంలో అనేక జీవక్రియలను సరిగ్గా నిర్వహించడంలో విటమిన్ బి12 ముఖ్య పాత్ర పోషిస్తుంది. నాడీ మండల వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. డీఎన్ఏ సంశ్లేషణకు సహాయం చేస్తుంది. విటమిన్ బి12 లోపం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. ఇవి కొందరిలో పలు లక్షణాలను కలగజేస్తాయి. విటమిన్ బి12 లోపం వల్ల కొందరిలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ కొందరిలో స్వల్ప లేదా తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయి. ఇవి ఒక్కొక్కరిలో వేర్వేరుగా ఉంటాయి. విటమిన్ బి12 లోపం వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

### ఎందుకు వస్తుంది..?

విటమిన్ బి12 మనకు అధికంగా మాంసం లేదా జంతు సంబంధ ఉత్పత్తుల్లో లభిస్తుంది. అందువల్ల మాంసాహారాల్లో ఈ సమస్య కనిపించడం అరుదు. శాకాహారుల్లో, కనీసం కోడిగుడ్లు తినని వారు లేదా పాలు తాగని వారు, పెరుగు, నెయ్యి వంటివి కూడా తినని వారిలో ఈ విటమిన్ లోపం ఏర్పడుతుంది. కొందరు మాంసాహారం తింటున్నా ఇతర పోషకాహారాలను తినకపోవడం వల్ల కూడా విటమిన్ బి12 లోపం ఏర్పడే అవకాశాలు ఉంటాయి. ఆటో ఇమ్యూన్ వ్యాధి ఉంటే అలాంటి వారి శరీరం విటమిన్ బి12 ను సరిగ్గా శోషించుకోలేదు. దీంతో కూడా ఈ విటమిన్ లోపం ఏర్పడుంది. జీర్ణాశయ, పేగుల సమస్యలు ఉన్నా, శస్త్ర చికిత్సలు జరిగిన వారిలో, డయాబెటిస్ లేదా గ్యాస్ ట్రబుల్ మందులను వాడేవారిలో విటమిన్ బి12 లోపం వస్తుంది. విటమిన్ బి12 లోపం ఉంటే తీవ్రమైన నీరసం, అలసట ఉంటాయి. చేతులు, పాదాల్లో స్పర్శ లేనట్లు ఉంటుంది లేదా సూదుల్తో గుచ్చినట్లు ఉంటుంది.

### ఎవరికి ఎంత కావాలి..?

విటమిన్ బి12 లోపం ఉన్నవారిలో కొందరికి చర్మం పాలిపోయి లేదా పసుపు రంగులో కనిపిస్తుంది. నాలుక వాపులకు గురై ఎరుపు రంగులో దర్శనమిస్తుంది. ఆకలి అనిపించదు. ఏ ఆహారం తినాలనిపించదు. బరువు తగ్గుతారు. ఏ విషయంపై కూడా ధ్యాస పెట్టలేకపోతుంటారు. శ్వాస తీసుకోవడంలో సమస్యగా అనిపిస్తుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత లోపిస్తాయి. కొందరు డిప్రెషన్ బారిన పడతారు. చిరాగ్గా అనిపిస్తుంది. ఇక రోజుకు ఎవరికి ఎంత మోతాదులో విటమిన్ బి12 అవసరం అవుతుందనే విషయానికి వస్తే 19 ఏళ్లకు పైబడిన వారికి రోజుకు 2.4 మైక్రోగ్రాముల మేర విటమిన్ బి12 అవసరం. గర్భిణీలకు రోజుకు 2.6 మైక్రోగ్రాముల మేర ఈ విటమిన్ కావాలి. పాలిచ్చే తల్లులు రోజుకు 2.8 మైక్రోగ్రాముల విటమిన్ బి12ను తీసుకోవాల్సి ఉంటుంది. విటమిన్ బి12 లోపం ఉన్నవారికి వైద్యులు మందులను ఇస్తుంటారు. విటమిన్ బి12 ట్యాబ్లెట్లను డాక్టర్ సలహా మేరకు వేసుకుంటే ఈ లోపం తగ్గుతుంది. సాధారణంగా 500 మైక్రోగ్రాముల విటమిన్ బి12 ట్యాబ్లెట్‌ను మింగితే అందులో శరీరం కేవలం 10 మైక్రోగ్రాముల విటమిన్ బి12 ను మాత్రమే శోషించుకుంటుంది.

### ఈ ఆహారాల్లో..

విటమిన్ బి12 మనకు ఎక్కువగా జంతు సంబంధ ఉత్పత్తుల్లో లభిస్తుంది. మటన్ లివర్, కిడ్నీలు, చేపలు, రొయ్యలు, పాలు, చీజ్, పెరుగు, కోడిగుడ్లు, చికెన్ వంటి ఆహారాలను తరచూ తింటుంటే విటమిన్ బి12ను పొందవచ్చు. పలు శాకాహారాల్లోనూ మనకు విటమిన్ బి12 స్వల్ప మోతాదులో లభిస్తుంది. ఫోర్టిఫైడ్ సిరియల్స్, సోయా పాలు, బాదం పాలు, న్యూట్రిషనల్ ఈస్ట్, పుట్టగొడుగులు వంటి శాకాహారాలను తినడం వల్ల కూడా విటమిన్ బి12 లభిస్తుంది. కానీ వీటిల్లో స్వల్ప మోతాదులో మాత్రమే ఈ విటమిన్ ఉంటుంది. ఇలా విటమిన్ బి12 ఉన్న ఆహారాలను రోజూ తింటే ఆరోగ్యంగా ఉండవచ్చు.

# రోజూ వీటిని తినండి..!

## కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు



ప్రస్తుత తరుణంలో అధిక కొలెస్ట్రాల్ సమస్య చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. శరీరంలో కొలెస్ట్రాల్ నిల్వలు పేరుకుపోవడం కారణంగా గుండె జబ్బులు కూడా వస్తున్నాయి. చిన్న వయస్సులో ఉన్నవారు కూడా గుండె పోటు బారిన పడి చనిపోతున్నారు. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉన్నాయని తెలియడం లేదు. దీంతో ముప్పు ఏర్పడుతోంది. కనుక ప్రతి ఒక్కరు వయస్సుతో సంబంధం లేకుండా కనీసం ఏడాదికి ఒకసారి అయినా సరే లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు చేయించుకుని కొలెస్ట్రాల్ స్థాయిలను చెక్ చేసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. దీని వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉందీ లేనిదీ సులభంగా గుర్తించవచ్చని, కొలెస్ట్రాల్ అధికంగా ఉంటే అందుకు అనుగుణంగా చికిత్స తీసుకోవచ్చని, దీంతో గుండె పోటు రాకుండా అడ్డుకోవచ్చని చెబుతున్నారు. అయితే కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు రోజూ వ్యాయామం చేయడంతోపాటు ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకోవాలి. దీంతో కొలెస్ట్రాల్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. ఇక అందుకు ఏమేం ఆహారాలను తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఓట్స్..

కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ఓట్స్ అద్భుతంగా పనిచేస్తాయి. వీటిల్లో బీటా గ్లూకాన్ ఉంటుంది. ఇది జెల్ లాంటి పదార్థం. కనుక ఓట్స్‌ను తిన్నప్పుడు ఇది మన శరీరంలో కొలెస్ట్రాల్‌కు అతుక్కుపోతుంది. అనంతరం వ్యర్థం రూపంలో బయటకు వస్తుంది. కనుక ఓట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. ఓట్స్‌ను కొందరు రోజూ ఉదయం పాలతో కలిపి తింటారు. లేదా ఓట్‌మీల్, ఉప్మా లాగా ఓట్స్‌ను తయారు చేసి తినవచ్చు. ఓట్స్ లాగే బార్లీ గింజలు కూడా మేలు చేస్తాయి. వీటిల్లోనూ బీటా గ్లూకాన్ ఉంటుంది. ఇది కూడా కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. బార్లీ గింజలను ఉడకబెట్టి తినవచ్చు. లేదా నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజూ తాగవచ్చు. దీంతో కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. అలాగే బాదంపప్పు, వాల్ నట్స్, అవిసె గింజలను తినడం వల్ల కూడా ఉపయోగం ఉంటుంది. వీటిల్లో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఫైబర్, ప్లాంట్ స్టెరాల్స్ కూడా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక రోజూ వీటిని గుప్పెడు మోతాదులో నానబెట్టి తింటుంటే మేలు జరుగుతుంది.

### చేపలు..

చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల రక్త నాళాలు, గుండె కండరాల వాపులు తగ్గిపోతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. తరచూ చేపలను ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. శనగలు, పప్పు దినుసులు, కిడ్నీ బీన్స్ వంటి వాటిల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. వీటిని తింటే కొలెస్ట్రాల్‌ను శరీరం శోషించుకోకుండా చూస్తాయి. దీని వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఈ పప్పు దినుసులను రోజూ కూరల్లో వేసి తినవచ్చు. లేదా నేరుగా ఉడకబెట్టి తినవచ్చు.

### పండ్లు..

అవకాడోలలో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. యాపిల్ పండ్లు, బెర్రీలు, సిట్రస్ జాతికి చెందిన పండ్లను తింటున్నా కూడా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. బెండకాయలు, వంకాయలు వంటి కూరగాయలు కూడా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయం చేస్తాయి. కనుక వీటిని కూడా తరచూ తినాలి. ఇలా పలు రకాల ఆహారాలను తరచూ తినడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు.

# ఇది.. పిచ్చి మొక్క అనుకుంటే పొరపాటు పడినట్లే..!



మన చుట్టూ పరిసరాల్లో అనేక రకాల మొక్కలు పెరుగుతుంటాయి. వాటిల్లో ఔషధ గుణాలు ఉండే మొక్కలు చాలానే ఉన్నాయి. కానీ వాటి గురించి చాలా మందికి తెలియదు. వాటిని చూస్తే చాలా మంది పిచ్చి మొక్కలని అనుకుంటారు. అయితే అవి అందించే ప్రయోజనాల గురించి చాలా మందికి అవగాహన లేదు. ఇప్పుడు చెప్పబోయే మొక్క కూడా అలాంటిదే. అదే వాము మొక్క. చూసేందుకు ఇది పిచ్చి మొక్కలా ఉంటుంది. కానీ ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. అద్భుతమైన లాభాలను అందిస్తుంది. వాము మొక్క ఆకులు వాము వాసననే కలిగి ఉంటాయి. వీటిని నీటిలో మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. దీంతో అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. వాము మొక్క పలు వ్యాధులను నయం చేస్తుందని వారు అంటున్నారు.

జీర్ణ, శ్వాసకోశ సమస్యలకు..

వాము మొక్క ఆకులు జీర్ణ సమస్యలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ ఆకుల్లో ఉండే పలు సమ్మేళనాలు మన జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌లను యాక్టివేట్ చేస్తాయి. దీంతో జీర్ణశక్తి మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. వాము ఆకుల నీళ్లను తాగడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోవడంతోపాటు కడుపు నొప్పి తగ్గుతుంది. తీవ్రమైన గ్యాస్ సమస్య ఉన్నవారికి ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. శ్వాసకోశ సమస్యలను తగ్గించడంలోనూ ఈ ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయి. దగ్గు, జలుబు, ఇతర శ్వాస సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాస నాళాలు క్లియర్‌గా మారి గాలి సరిగ్గా లభిస్తుంది. ముక్కు దిబ్బడ నుంచి ఉపశమనం పొందవచ్చు. ఆస్తమా, బ్రాంకైటిస్ ఉన్నవారికి సైతం మేలు జరుగుతుంది.

### రోగ నిరోధక శక్తికి..

వాము ఆకుల్లో థైమోల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ సెప్టిక్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల వాము ఆకులను పేస్ట్‌లా చేసి చర్మంపై రాస్తుంటే చర్మ ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. గజ్జి, తామర వంటి చర్మ వ్యాధుల నుంచి బయట పడవచ్చు. వాము ఆకుల్లో ఉండే మినరల్స్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ గా వచ్చే వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. చిన్నారులకు సైతం ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. వారిలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ వ్యాధుల బారిన పడకుండా ఉంటారు. ఆరోగ్యం మెరుగు పడుతుంది.

వాము ఆకులను నోట్లో వేసుకుని నమిలితే ఎంతో మేలు జరుగుతుంది. ఈ ఆకుల్లో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాలు నోట్లో ఉండే బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. వాము ఆకుల నీళ్లను తాగుతుంటే బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఈ ఆకుల నీళ్లను సేవిస్తే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది. వాము ఆకులను నీటిలో వేసి మరిగించి తాగవచ్చు. లేదా ఈ ఆకుల జ్యూస్‌ను కాస్త తీసి దాన్ని కొద్దిగా తేనెతో కలిపి తీసుకోవచ్చు. చర్మంపై పూతగా ఉపయోగించవచ్చు. లేదా మీరు రోజూ చేసుకునే కూరల్లో, ఇతర వంటల్లోనూ వేయవచ్చు. ఇలా ఈ ఆకులతో అనేక లాభాలను పొందవచ్చు.

# వర్షాకాలం.. ఈ కూరగాయలు తినే ముందు 100 సార్లు ఆలోచించండి..!



కూరగాయలు ప్రయోజనకరంగా ఉంటాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే వాటిలో అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. కూరగాయలను క్రమం తప్పకుండా తీసుకుంటే, అనేక వ్యాధుల నుండి ఉపశమనం పొందుతారు. అయితే, వర్షాకాలంలో ఈ కూరగాయలు తినడం ఆరోగ్యానికి మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే, ఏ కూరగాయల గురించి వారు హెచ్చరిస్తున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..

### కాలీఫ్లవర్

వర్షాకాలంలో కాలీఫ్లవర్ తినడం మంచిది కాదు, ఎందుకంటే తేమ కారణంగా బ్యాక్టీరియా, పురుగులు పెరిగే అవకాశం ఉంది. కాలీఫ్లవర్‌లో తేమ ఎక్కువగా ఉండటం వలన, అది త్వరగా పాడైపోయే అవకాశం ఉంది. కడుపు ఇన్ఫెక్షన్లకు కూడా కారణం కావచ్చు.

### వంకాయ

వంకాయలలో కూడా టేప్‌వార్మ్ కనిపించే అవకాశం ఉంది. కోసేటప్పుడు పురుగులు కనిపిస్తే, మొత్తం వంకాయను పారవేయాలి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కొన్ని పురుగులు వంట తర్వాత కూడా జీవించగలవు, వీటిని తింటే ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది. దాని లార్వా మెదడులోకి ప్రవేశిస్తే, అది ప్రాణాంతక పరిణామాలను కలిగిస్తుంది.

### బీరకాయ

బీరకాయ వర్షాకాలంలో సమృద్ధిగా లభిస్తుంది. ఇది ఫైబర్ పరంగా గొప్ప కూరగాయ. కానీ వర్షాకాలంలో ఇది కీటకాలతో ఉంటుంది. దానిలో ఉండే పురుగులు చాలా చిన్నవిగా ఉంటాయి. ఈ పురుగులను తింటే, అవి శరీరంలోకి ప్రవేశించి మెదడుకు చేరుతాయి. ఇవి ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి.

### క్యాబేజీ

క్యాబేజీ పొరల మధ్య టేప్‌వార్మ్‌లు దాక్కునే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఈ పురుగులు చాలా వేగంగా పెరుగుతాయి. వాటిని శుభ్రం చేసి సరిగ్గా ఉడికించకపోతే, వాటి గుడ్లు జీర్ణవ్యవస్థలోకి ప్రవేశించి శరీరం లోపలికి, మెదడులోకి కూడా చేరుతాయి. మీరు తినాలని అనుకుంటే క్యాబేజీని ఉపయోగించే ముందు నీటిలో మరిగించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు.

### క్యాప్సికమ్

క్యాప్సికమ్ లోపలి భాగంలో టేప్‌వార్మ్‌లు ఉండవచ్చు. సరిగ్గా కడగకపోతే, టేప్‌వార్మ్ గుడ్లు శరీరంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్‌కు కారణమవుతాయి.

# ఈ పువ్వు షుగర్ పేషెంట్లకు దివ్యౌషధం!



అరటిపండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మనందరికీ తెలుసు. కానీ అరటి పువ్వు మన ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో మీకు తెలుసా? అవును. అరటి పువ్వు శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇందులో ఫైబర్, ప్రోటీన్, కాల్షియం, పొటాషియం, భాస్వరం, ఇనుము వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అంతే కాదు, ఇది అనేక తీవ్రమైన వ్యాధుల నుండి దూరంగా ఉండటానికి సహాయపడుతుంది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో దీనిని వివిధ వంటకాల రూపంలో తీసుకుంటారు. ఆయుర్వేదంలో దీనిని ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. ఇన్ని ఉపయోగాలున్న ఈ పువ్వు ఎలాంటి ఆరోగ్య సమస్యలకు మంచిది? దీన్ని ఎందుకు తినాలో తెలుసుకోండి.

### డయాబెటిస్

టైప్ 2 డయాబెటిస్ రోగులకు అరటి పువ్వు ఒక దివ్య ఔషధం. ఇది చక్కెర స్థాయిలను తగ్గించి షుగర్ నియంత్రణకు సహాయపడుతుంది. డయాబెటిస్ ఉన్నవారు ఈ పువ్వును క్రమం తప్పకుండా తినాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

### ఒత్తిడి, నిరాశ దూరం

అరటిపండ్లలో మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు, యాంటీ–డిప్రెసెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి టెన్షన్ తగ్గించి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అంతే కాదు అవి భయాందోళనలు, నిరాశ ఎదుర్కోవడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. నెగెటివ్ ఆలోచనల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచుతాయి.

### జీర్ణవ్యవస్థ సక్రియం

అరటి పువ్వు ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది కడుపు సంబంధిత వ్యాధులను దూరంగా ఉంచేందుకు దోహదం చేస్తుంది. కడుపు నొప్పి, వాంతులు లేదా విరేచనాలు వంటి కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతుంటే.. అరటి పువ్వును క్రమం తప్పకుండా తినడం చాలా మంచిది.

### రక్తహీనత

ఇనుము అధికంగా ఉండే అరటి పువ్వు రక్తహీనతను నివారించడానికి ప్రభావవంతమైన ఔషధంగా పనిచేస్తుంది. అంతే కాదు, రక్తహీనతకు సంబంధించిన ఇన్ఫెక్షన్ల నుండి దూరంగా ఉండటానికి కూడా ఇది సహాయపడుతుంది. రక్తహీనతతో బాధపడేవారు అరటి పువ్వును క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకుంటే మేలు.

(NOTE: ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు నేటిధాత్రి బాధ్యత వహించదు.)

# మన పూర్వీకులు అరటి ఆకుల్లో ఎందుకు తినేవారో తెలుసా?



మన పూర్వీకుల్లో దాదాపు అందరూ అరటి ఆకుల్లోనే తినేవారు. దక్షిణ భారతదేశంలో కొన్ని ప్రాంతాల్లో నేటికీ చాలా మంది అరటి ఆకులపైనే తినడానికి ఇష్టపడతారు. సాధారణంగా అయితే పండుగలు , శుభకార్యాలు, వివాహాలు, ఇతర ప్రత్యేక సందర్భాలలో అరటి ఆకుల్లో భోజనం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇది మన పూర్వీకుల నుండి వచ్చిన ఆచారం మాత్రమే కాదు, పర్యావరణానికి మేలు చేసే మంచి మార్గం కూడా. కానీ చాలా మందికి దీని ప్రయోజనాల గురించి తెలియదు. ఆయుర్వేదం ప్రకారం, అరటి ఆకులపై తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇంతకీ, అరటి ఆకుల్లో తింటే కలిగే లాభాలేంటి? ఎందుకు మంచిదో ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.

### రోగనిరోధక శక్తి పెరుగుదల

అరటి ఆకులలో పాలీఫెనాల్స్ అనే యాంటీఆక్సిడెంట్లు, ఇతర సహజ పోషకాలు ఉంటాయి. ఇవి హానికరమైన బ్యాక్టీరియాను నిరోధిస్తాయి. వేడి ఆహారాన్ని అరటి ఆకులపై వడ్డించినపుడు.. ఆకులోని ఈ పోషకాలు తేలికగా ఆహారంతో కలిసిపోయి ప్రత్యేక రుచిని ఇవ్వడంతో పాటు శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుస్తాయి.

### ఆహార రుచిని పెంచుతుంది

మెత్తని అరటి ఆకుపై రుచికరమైన వేడి ఆహారాన్ని వడ్డించినప్పుడు ఒక ప్రత్యేకమైన సహజ వాసన వెలువడుతుంది. ఈ వాసన భోజనాన్ని మరింత రుచికరంగా చేస్తుంది.

### పర్యావరణ పరిరక్షణ

అరటి ఆకులు పూర్తిగా సహజమైనవి. నూరుశాతం భూమిలో కరిగిపోతాయి. వీటిని పారవేసిన తర్వాత సహజంగా కుళ్ళిపోయి నేలకు ఎరువుగా మారుతాయి. ప్లాస్టిక్ లేదా ఇతర పదార్థాల మాదిరిగా ఇవి పర్యావరణానికి ఏ విధంగానూ హాని కలిగించవు.

### వేడి ఆహారం

అరటి ఆకుల్లో వేడి వంటకాలను వడ్డించినపుడు చీలిపోవు. వాటిపై ఉన్న సహజ మైనపు పొర ఆహారం అంటుకోకుండా నిరోధిస్తుంది. అదనంగా, వేడి కారణంగా ఎటువంటి హానికరమైన రసాయనాలు ఉత్పత్తి కావు.

### జీర్ణక్రియకు మంచిది

అరటి ఆకుల్లో తినడం వల్ల జీర్ణక్రియ బాగా జరుగుతుంది. ఆయుర్వేదం ప్రకారం, ఈ ఆచారం శరీరంలో సానుకూల శక్తిని, ఆరోగ్యాన్ని పెంచుతుంది.

అరటి ఆకుల్లో విటమిన్లు బి, సి, ఖనిజాలు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. వీటిలో ప్రతిరోజూ భోజనం తినడం వల్ల మధుమేహం, అధిక బరువు, అజీర్ణం, ఆస్తమా వంటి సమస్యలు తొలగిపోతాయి. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారికి ఈ పద్ధతి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

NOTE: ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు నేటిధాత్రి బాధ్యత వహించదు.)



# కేతకి ఆలయ ఈవో పై ఎండోమెంట్ కమిషనర్ కు ఫిర్యాదు.




- కేతకి ఆలయానికి రెగ్యులర్ ఈవోను నియమించాలి.
- కేతకిలో ఉన్నత అధికారుల అనుమతి లేకుండానే ఉద్యోగాల నియామకము.
- కేతకిలో అక్రమాలు జరుగుతున్న పట్టించుకోని ఉన్నతాధికారులు.
- మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్.

జహీరాబాద్ నేటి ధాత్రి:
దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వాహణ అధికారి శివ రుద్రప్పపై సర్పంచుల ఫోరం ఝరాసంగం మండల మాజీ అధ్యక్షుడు బొగ్గుల జగదీశ్వర్ హైదరాబాదులోని దేవాదాయ,ధర్మాదాయ శాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. కేతకి ఆలయానికి ఇన్చార్జి ఈవో గా కొనసాగుతున్న ఆయన ఉన్నతాధికారుల ఉత్తర్వులు సైతం లెక్కచేయకుండా పనిచేయడంతో ఆలయ ఆదాయానికి గండి పడుతుందన్నారు. ఉన్నత అధికారులు నుండి ఎలాంటి ఆదేశాలు లేకున్నా తాత్కాలిక నియామకాలు చేపట్టి కొందరికి ఉద్యోగ అవకాశం కల్పించారని ఆయన వివరించారు. కేతకి ఆలయ ఈవో భక్తుల నుండి అధిక మొత్తంలో డొనేషన్లు వసూలు చేసిన వారికి ఎలాంటి రసీదులు ఇవ్వడం లేదని ఆయన తెలిపారు. కేతకి ఆలయ గోశాల పేరిట అధిక మొత్తంలో అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఆలయంలో ప్రవేటు ఉద్యోగులు, ప్రైవేట్ పూజారులు, ప్రజా ప్రతినిధుల లపై , భక్తులపై దురుసుగా ప్రవర్తిస్తూ, దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. గత రెండు రోజుల క్రితం ఆలయ ఈవో ముందే కేతకి ఆలయ చైర్మన్ పట్ల ప్రవేట్ పూజారి దురుసుగా మాట్లాడిన ఆలయ ఈవో ఏమి అనకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. రంగారెడ్డి జిల్లాలోని ఆలయానికి ఈవో గా ఉన్న ఆయనను దాదాపు 20 ఆలయాలకు ఇన్చార్జి ఈవోగా కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత కేతకి ఆలయ ఈవో మూలంగా కేతకి ఆలయ అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. స్థానికేతురుడైన శాశ్వత ఈఓ ను నియమించి కేతకి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బొగ్గుల జగదీశ్వర్ పేర్కొన్నారు.

# నర్సంపేట అభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల ఎన్నికల బరిలో..

## ఆశీర్వదించండి..అభివృద్ధి చేసి చూపిస్తా..





- 29 వ వార్డులో నాగెల్లి పద్మ వెంకటనారాయణ గౌడ్
- గెలుపు బాటలో బిఆర్ఎస్ అభ్యర్థి.

పార్టీ నాయకులకు ఓటు వేస్తే నర్సంపేట పట్టణం భూ కబ్జాదాల చేతుల్లోకి వెల్లి ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంటుందని తెలిపారు.



నర్సంపేట,నేటిధాత్రి:
29వ వార్డుతో పాటు నర్సంపేట పట్టణ అభివృద్ధి లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలుచున్నట్లు నాగెల్లి పద్మ వెంకటనారాయణ గౌడ్ తెలిపారు. రేపు జరిగే నర్సంపేట మున్సిపాలిటీలో 30 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. కాగా 29 వ వార్డు కౌన్సిలర్ గా బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా నాగెల్లి పద్మ వెంకటనారాయణ గౌడ్ పోటీలో ఉన్నారు. గత వారం రోజులుగా జరుగుతున్న ఇంటింటా ప్రచారం కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం, యువజన విభాగం,వార్డు మహిళలు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొని మద్దతు పలికారు. నిత్యం ప్రజల వెంట ఉంటూ వారి కష్టసుఖాలు పాల్పంచుకుంటూ అన్ని వర్గాల ప్రజల్లో ఒకరుగా ప్రచారం నిర్వహిస్తున్న క్రమంలో అడుగడుగునా ప్రజల ఆశీర్వాదాలు ఎదురయ్యాయి. దీంతో వారు గెలుపు బాటలో ముందున్నారు.కౌన్సిలర్ అభ్యర్థి పద్మ భర్త గతంలో నర్సంపేట పట్టణ మున్సిపాలిటీ చైర్మన్ గా పాలన చేసిన అనుభవం ఉండటం ప్రజల్లో మరింత దగ్గరయ్యారు. పద్మ నారాయణ గౌడ్ ను ఇటీవల నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిగా ప్రకటన చేయడంతో ఆ వార్డు అభివృద్ధి పట్ల మరింత నమ్మకం కలిగిందని పలువురు వార్డు ప్రజలు తెలిపారు.

నర్సంపేట అభివృద్ధే లక్ష్యం..

29వ వార్డు తో పాటు నర్సంపేట పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని 29 వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ తెలిపారు. నర్సంపేట పట్టణాన్ని నేటి వరకు చేసిన అభివృద్ధి నిధులు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చినవే అని పేర్కొన్నారు. కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు 420 హామీలు ఆరు గ్యారెంటీలతో హామీలు ఇచ్చి నెరవేర్చలేదని తెలిపారు. నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఏడు కోట్లతో పాకాల ఆడిటోరియం ఏసీ ఫంక్షన్ హాల్, త్రాగు నీటి కోసం మిషన్ భగీరథ, ఇంటింటికి పైప్ లైన్ ద్వారా గ్యాస్ కనెక్షన్, సెంట్రల్ లైటింగ్స్, జిల్లా ఆసుపత్రి తోపాటు అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే వివరించారు. నేడు నర్సంపేట పట్టణంలో సిసి రోడ్ల అభివృద్ధి నిధులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చినవే అని తెలిపారు. వార్డు ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి.. ప్రజలకు అండగా ఉండి అభివృద్ధి చేస్తానని 29వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి నాగెల్లి పద్మ వెంకటనారాయణ గౌడ్ కోరారు.

# కేతకి సంగమేశ్వర స్వామి జాతరకు ముస్తాబు

- హర హర మహాదేవ... శంభో శంకర
- శివయ్యని బ్రహ్మదేవుడే మొగలి పువ్వులతో పూజించిన క్షేత్రం



జహీరాబాద్, నేటిధాత్రి:
మహాశివరాత్రి ఉత్సవాలకు జిల్లాలోని శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. అష్ట తీర్థాల సంగమం, తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన శైవ క్షేత్రాలలో ప్రసిద్ధిగాంచిన ఝరాసంగం శ్రీ పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి దేవాలయంలో నవాహ్నిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. రహదారులలో రంగురంగుల దీపాలను, తోరణాలను ఏర్పాటు చేశారు. తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక నుండి వచ్చే భక్తుల కోసం తాత్కాలిక రోడ్ల మరమ్మతు చేశారు. కలెక్టర్ శరత్ పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే పలు దఫాల అధికారులతో సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేశారు. భక్తుల కోసం మంచినీటి సౌకర్యం, చలువ పందిళ్లు, ప్రత్యేక స్నానపు గదులు, మొబైల్ టాయిలెట్స్, ప్రత్యేక సీసీ కెమెరాలతో పాటు భద్రత, ఆలయ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాట్లు చేశారు. కాగా స్వామివారి గర్భాలయాన్ని బంగారు పూతతో మకర తోరణం చేయించారు.

### సంగమేశ్వర స్వామి స్థల పురాణం:

ఝరాసంగ క్షేత్రంలో శివ లింగాన్ని సాక్షాత్తు బ్రహ్మదేవుడు ప్రతిష్టించినట్లు ఇక్కడి స్థల పురాణాల ద్వారా తెలుస్తోంది. కృత యుగంలో సూర్య వంశానికి చెందిన కుపేంద్ర అనే రాజు చర్మ వ్యాధితో బాధ పడుతూ ఉండేవాడు. తన వ్యాధి నివారణకు రాజు చేసిన ప్రయత్నం విఫలమయ్యింది. ఒకానొకప్పుడు రాజు ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఇక్కడున్న కేతకీ వనంలో ఉన్న నీటి గుండంలో స్నానం చేసినప్పుడు అతనికి పూర్తిగా స్వస్థత చేకూరిందట. అదేరోజు రాత్రి రాజుకి సంగమేశ్వర స్వామి కలలో కనిపించి తానక్కడ ఉన్నానని, దానిని వెలికి తీసి ఆలయాన్ని నిర్మించమని ఆదేశించాడట. పరమేశ్వరుని ఆదేశం మేరకు రాజు స్వామికి ఆలయాన్ని కట్టించాడట. అక్కడున్న నీటి కుండాన్ని పుష్కరిణిగా మార్చి దానికి అష్ట తీర్థమని, అమృత కుండంగా పేరు పెట్టినట్లు ఇక్కడి ఆదారాల ద్వారా అవగతమవుతోంది. గర్భాలయంలోకి చేరుకున్న భక్తులు శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి వారి దివ్య మంగళ లింగ రూపాన్ని దర్శించిన భక్తులు అపూర్వమైన ఆధ్యాత్మికానందానికి లోనవుతారు.

మంజీర నదీతీరంలో వెలసిన ఈ స్వామిని సంగమేశ్వర స్వామి అని పిలుస్తారు. కేతకీ సంగమేశ్వర స్వామిగా పూజలందుకుంటున్న ఈ స్వామిని మొదట బ్రహ్మదేవుడు కేతకీ పుష్పాలతో కేతకి అంటే మొగలి పువ్వులతో పూజించాడట. అందుకనే ఈ స్వామిని కేతకీ సంగమేశ్వర స్వామి అని కొలుస్తున్నారు భక్తులు అని శిలాశాసనాల ద్వారా తెలుస్తోంది.

11/02/2026 బుధవారం నాడు కేతకీ నహ్వానిక బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ స్వామివారి కార్యక్రమాలు ఇలా ఉన్నాయి

14/02/2026 శనివారం నాడు శేష వాహన సేవ నిర్వహించనున్నారు.

తేదీ 15/02/2026 ఆదివారం నాడు మహాశివరాత్రి సందర్భంగా రాత్రి 12 గంటల నుండి స్వామివారికి లింగోద్భవ సమయమున స్వామివారికి మహన్యాస రుద్రాభిషేకము.

16/02/2026 సోమవారం నాడు మహా రుద్రాభిషేకం, నంది వాహన సేవ,

17/02/2026 మంగళవారం నాడు ఉదయం తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం, సాయంత్రం;5;30 నిమిషాలకు శివపార్వతుల కళ్యాణోత్సవం, రాత్రి 10 గంటలకు రథోత్సవం. తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

### మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి: ఆలయ ఈవో శివ రుద్రప్ప

కేతకి ఆలయ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో శివ రుద్రప్ప పేర్కొన్నారు. గతంలో కంటే అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉంటుందని అందుకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. రేపటి మహాశివరాత్రి జాగరణ కోసం ఇప్పటికే పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు.



# భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించాలి

- పోలీస్ కమిషనరేట్ సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత
- ఐదు రోజుల అంతర్రాష్ట్ర యువజన సమ్మేళనం విజయవంతంగా ముగింపు

**హనుమకొండ, నేటిధాత్రి:**
మేరా యువ భారత్ -- వరంగల్, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు రోజుల అంతర్రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమం ఈ నెల 5 నుంచి 9 వరకు హనుమకొండ బాలసముద్రంలోని యూత్ హాస్టల్‌లో విజయవంతంగా జరిగింది.

ఈ రోజు నిర్వహించిన ముగింపు సమావేశానికి వరంగల్ పోలీస్ కమీషనరేట్ సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ అంతర్రాష్ట్ర సమ్మేళనంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన 37 మంది యువతీ–యువకులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను అవగాహన చేసుకోవడం, చారిత్రక ప్రదేశాల సందర్శన ద్వారా వాటి ప్రాముఖ్యతను తెలుసుకోవడం, ఇతర రాష్ట్రాల యువత తమ సంస్కృతి–సంప్రదాయాలను స్థానిక యువతకు పరిచయం చేయడం, జాతీయ సమైక్యతను పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి.

సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత మాట్లాడుతూ యువత సోదర భావాన్ని పెంపొందించుకుని, బిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించాలని, యువత శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని, సాంఘిక రుగ్మతలపై ప్రజలను చైతన్యం చేయవలసిన అవసరం ఉందని, ముఖ్యంగా మాదకద్రవ్యాలు, మొబైల్ అడిక్షన్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రెన్యూర్ షిప్ ఆధ్వర్యంలో నడపబడుతున్న జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ ఖాజా మనియోద్దీన్ మాట్లాడుతూ యువత నైపుణ్యాలను అలవర్చుకుంటేనే భవిష్యత్ లో ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు.

అనంతరం కర్ణాటక రాష్ట్రం నుండి పాల్గొన్న యువతకు సర్టిఫికెట్లు మరియు మెమొంటోలను ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ -- వరంగల్ ఉప సంచాలకులు శ్రీ చింతల అన్వేష్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపెల్లి మధు, సూపరింటెండెంట్ దేవి లాల్, ఖమ్మం సూపరింటెండెంట్ భాను, జన శిక్షణ సంస్థాన్ ప్రతినిధి డా. తిరుపతి, మై భారత్ వాలంటీర్లు వెల్దండ సురేష్, నవీన్ యాదవ్, వస్థల్య, హార్షిని కర్ణాటక రాష్ట్ర యువజన ప్రతినిధులు, స్థానిక యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మళ్లీ అధికారం మాదే



- పాలన చేతకాక...హామీలను అటకెక్కించారు
- హామీల అమలుకు నిలదీస్తూనే ఉంటాం
- భూపాలపల్లి ప్రచారంలో బీఆర్ఎస్ నేత కేటీఆర్

జయశంకర్ భూపాలపల్లి, నేటిధాత్రి:
రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.రెండేళ్ల తర్వాత ఎగిరేది గులాబీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను తిట్టినోళ్లు ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని హెచ్చరించారు. మా కార్యకర్తల జోలికొస్తే ఊరుకోమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారానికి చివరి రోజు భూపాలపల్లిలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. హామీలు అమలు చేయాలని బరాబర్ అడుగుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకూ వెంటపడుతూనే ఉంటామని తెలిపారు. అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల్లో గెలిస్తే కల్యాణలక్ష్మీ డబ్బులతో పాటు తులం బంగారం ఇస్తానని అబద్దాలు చెప్పిండని అన్నారు. కానీ ఇప్పుడు మొఖం బాగోలేక అద్దం పగులగొట్టినట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఉన్నప్పుడు డిసెంబర్‌లోనే రైతుబంధు పడేదని గుర్తుచేశారు. ఇప్పుడు ఫిబ్రవరి వచ్చినా రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. భూపాలపల్లి జిల్లాను రద్దు చేయనని రేవంత్ రెడ్డి అంటున్నాడని కేటీఆర్ తెలిపారు. నువ్వు పెట్టినవా తీసేయడానికి.. రెండేళ్లలో ఈ పొట్టోడు ఏం పీకిండని ప్రశ్నించారు. జిల్లాను రద్దు చేస్తే నీ వీపు చింతపండు చేస్తారని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాను తెచ్చింది అభివృద్ధి చేసింది కేసీఆర్ అని తెలిపారు. సింగరేణి కాంట్రాక్టులను రేవంత్ రెడ్డి తన బామ్మర్దికి కట్టబెట్టిండని పేర్కొన్నారు. బొగ్గు కుంభకోణం బయటపెట్టామని ఫేక్ నోటీసులు ఇచ్చారని తెలిపారు. ఓటుకు నోటు కేసులో ఆధారాలు ఉండకూడదని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో నిప్పు పెట్టి తగులబెట్టారని మండిపడ్డారు. తెలంగాణను ఆగం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలని గల్లా పట్టుకుని అడగండని ఓటర్లకు పిలుపునిచ్చారు. తులం బంగారం ఎప్పుడిస్తావని అడగాలన్నారు. రేవంత్ రెడ్డికి ఓటుతోనే కర్రుకాల్చి వాత పెట్టాలన్నారు. బూతుల ముఖ్యమంత్రికి పోలింగ్ బూత్‌లోనే బుద్ధి చెప్పాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అన్ని వార్డుల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఇదిలావుంటే అసలు కాంగ్రెస్ వాళ్లు మసకబడితే నకిలీ తెలుగుదేశపోడు ముఖ్యమంత్రి అయ్యిండని రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జయశంకర్ భూపాలపల్లిలో కేటీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో అసలైన కార్యకర్తలు, నాయకులకు విలువ లేదన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ వాళ్ల మీద పెత్తనం చేసుకో అంతే కానీ కేసీఆర్‌ను ఒక్క మాటంటే బిడ్డా ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమన్నారు.



# తిరుమల లడ్డూ కౌంటర్లలో ఆన్‌లైన్ పేమెంట్

## క్యూఆర్ కోడ్‌తో విక్రయానికి యోచన

తిరుమల, నేటిధాత్రి:
శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులు సులభంగా లడ్డూలు పొందేలా టీటీడీ ఆలోచనలు చేస్తోంది. లడ్డూ విక్రయ కేంద్రంలోని ప్రతి కౌంటర్ వద్ద యూపీఐ పేమెంట్‌కు అవకాశం కల్పించనుంది. దీంతో చిల్లర కోసం వెతుక్కునే పనిలేకుండా పోనుంది. అలాగే ఆన్‌లౌన్ పేమెంట్‌తో నగదు లెక్కింపు సమసయా తీరనుందని అంటున్నారు. ఏటా లడ్డూల విక్రయాలు భారీగా పెరుగుతున్నాయి. కౌంటర్ వద్ద భక్తులు నగదు చెల్లించి లడ్డూలు పొందుతున్నారు. శ్రీవారి ఆలయం వెనుకభాగంలోని లడ్డూ విక్రయ కేంద్రంలో గతేడాది కియోస్క్ యంత్రాలను టీటీడీ అందుబాటులోకి తెచ్చింది. ఇటీవల యూపీఐ పేమెంట్లు చేసే వారి సంఖ్య పెరిగిన క్రమంలో ఈ నూతన యంత్రాలను అందుబాటులో ఉంచింది. కావాల్సిన లడ్డూల సంఖ్య ఎంపిక చేసి యూపీఐ ద్వారా పేమెంట్ చేస్తే వచ్చే రశీదు ఆధారంగా కౌంటర్‌లో లడ్డూలు పొందవచ్చు. అయితే, ఈ యంత్రాల వద్ద ఇటీవల రద్దీ అధికం కావడం, యంత్రాల్లో సాంకేతిక ఇబ్బందులు, మళ్లీ లడ్డూల కోసం కౌంటర్ క్యూలైన్లలో నిలబడడం తదితర కారణాల నేపథ్యంలో కౌంటర్ల వద్దే పేమెంట్ క్యూఆర్ కోడ్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులు యోచిస్తున్నారు. తద్వారా అదనంగా కియోస్క్ యంత్రాల ముందు నిలబడే అవసరం ఉండదని, నేరుగా కౌంటర్‌లోనే లడ్డూలు పొందవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఈ సర్వీసును ఇచ్చేందుకు ఓ బ్యాంక్ కూడా ముందుకు వచ్చినట్లు సమాచారం. తొలుత ప్రయోగాత్మకంగా కొన్ని కౌంటర్లలో ఈ విధానాన్ని అమలుచేసి వచ్చే ఫలితాలను బట్టి అన్ని కౌంటర్ల వద్ద ఏర్పాటు చేయాలని టీటీడీ అధికారులు ఆలోచిస్తున్నారు.

# రాజకీయంగా దెబ్బతీసే కుట్ర

పాట్నా, నేటిధాత్రి:
అనుష్కా యాదవ్ అనే మహిళతో తాను రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లు, ఇప్పుడు ఆమెతో తాను కుమార్తెను కన్నట్లు వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజం లేదని ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్పెద్ద కుమారుడు, ఆర్జేడీ బహిష్కృత నాయకుడు తేజ్ ప్రతాప్ యాదవ్ తెలిపారు. ఆర్జేడీ నేతలు తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అనుష్కా యాదవ్ అనే మహిళతో తనకు సంబంధాలు ఉన్నట్లు వస్తున్న వార్తలపై తేజ్ ప్రతాప్ అభ్యంతరం తెలిపారు. ఆధారరహితంగా వదంతులు వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కుట్ర వెనక మహువా నియోజకవర్గ ఆర్జేడీ ఎమ్మెల్యే ముఖేశ్ రోషన్ ఉన్నాడన్నారు. తన సోదరుడు తేజస్వీ యాదవ్‌కు సన్నిహితులైన పలువురు ఆర్జేడీ నేతలు తన రాజకీయ జీవితాన్ని దెబ్బతీయడానికి కుట్ర పన్నుతున్నారని చెప్పారు. అందులో భాగంగానే ఓ మహిళతో తనకు అక్రమ సంబంధం ఉన్నట్లు తప్పుడు వార్తలు సృష్టించి పార్టీ నుంచి బహిష్కరించేలా చేశారని తేజ్ ప్రతాప్ ఆరోపించారు. ఇప్పుడు ఆ మహిళకు కుమార్తె పుట్టినట్లు వస్తున్న వార్తలు తనను తీవ్ర వేదనకు గురి చేస్తున్నాయన్నారు. ఈ విషయంపై కోర్టుకు వెళ్తానని తెలిపారు. తేజ్ ప్రతాప్ 2018లో బీహార్ మాజీ ముఖ్యమంత్రి దరోగా రాయ్ మనవరాలు ఐశ్వర్యను వివాహం చేసుకున్నారు.

అయితే వీరి మధ్య విభేదాలు రావడంతో కొన్నేళ్లుగా విడిగా ఉంటున్నారు. ఇటీవల జరిగిన బీహార్ ఎన్నికల సమయంలో తేజ్ ప్రతాప్ ఫేస్‌బుక్‌లో ఆయన ఒక మహిళతో ఉన్న ఫొటో ప్రత్యక్షమైంది. ఆమె పేరు అనుష్క యాదవ్ అని, గత 12 ఏళ్లుగా తాము రిలేషన్‌లో ఉన్నట్లు ఆ పోస్టులో ఉండడంతో అది అప్పట్లో వైరల్‌గా మారింది. దీనిపై తేజ్‌ప్రతాప్ స్పందిస్తూ.. ఎవరో తన సోషల్ మీడియా ఖాతాను హ్యాక్ చేశారని అన్నారు. ఆ పోస్టులోని ఫొటో సైతం ఎడిట్ చేసినదేనని చెప్పారు. ఈ క్రమంలో ఇప్పుడు వారికి కుమార్తె పుట్టినట్లు వార్తలు రావడం గమనార్హం.

# భారీ ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ గుట్టు రట్టు

## రూ. 5,000 కోట్ల దందాను పసిగట్టిన జీఎస్టీ ఇంటిలిజెన్స్

హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్‌లో భారీ ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ గుట్టు రట్టు అయ్యింది. ఫినటెక్ ముసుగులో రూ. 5,000 కోట్ల దందాను డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ పట్టుకుంది. ఆన్‌లైన్ గేమింగ్ పేరుతో డొల్ల కంపెనీలతో కోట్లాది రూపాయల మళ్లింపు చేస్తున్నట్లు డీజీజీఐ గుర్తించింది. 5 వేల కోట్ల రూపాయలు టాక్స్ ఎగ్గొట్టి దుబాయ్‌కి మళ్లించినట్లు తేలింది. టెక్నాలజీని వాడిన హైదరాబాద్ వాసులు బ్యాంకులకే టోకరా వేశారు. ఓటీపీ లేకుండానే 5 వేల కోట్లు నిధుల బదలాయింపు జరిపారు. దుబాయ్ కేంద్రంగా 'మాస్టర్ మైండ్' కొనసాగింది.. హైదరాబాద్‌లో తీగ లాగితే కదిలిన డొంక కదిలింది. నిబంధనలకు విరుద్ధంగా రియల్ మనీ గేమింగ్.. జీఎస్టీ ఎగ్గొట్టేందుకు ఎస్క్రో ఖాతాల వినియోగించినట్లు డీజీజీఐ తెలిపింది. ఓషియానిక్ వెబ్ సొల్యూషన్స్, వెబ్‌విన్ సొల్యూషన్స్ అనే నకిలీ కంపెనీల ద్వారా నిధుల మళ్లించారు. వెబ్‌సైట్ల ద్వారా అక్రమ దందా సాగింది. బ్యాంకింగ్ వ్యవహారాలను దుర్వినియోగం చేసి, ఆడిట్‌కు దొరక్కుండా జాగ్రత్తపడ్డారు కేటుగాళ్లు. 'విగోఫిన్' డైరెక్టర్లు ప్రభు కుమార్, రాజశేఖర్ రెడ్డిలపై అధికారుల నిఘా పెట్టారు. ప్రధాన నిందితుడు దుబాయ్ నుంచి ఈ నెట్‌వర్క్‌ను నడిపిస్తున్నట్లు గుర్తించారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999